
ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మహబూబ్‌నగర్
గురువారం 17, ఆగస్టు 2017, పేజీలు 20



ఒక్క టీకా..
ఆరోగ్యానికి లేదు ఢోకా..



- నేటి నుంచి మీజిల్స్, రుబెల్లా టీకాలేసే కార్యక్రమం
- 4,14,721 మంది చిన్నారులకు వేయడమే లక్ష్యం
- మూడు దశలుగా 19 రోజుల పాటు వేసేలా ప్రణాళిక
- విధి నిర్వహణలో 3,835 మంది వైద్య సిబ్బంది

2

ఓడీఎఫ్‌లో
పాలమూరు ఓకే..

- వెనుకంజలో బాదేపల్లి, పేట మున్సిపాలిటీలు
- పాలమూరులో 8221 మరుగుదొడ్ల నిర్మాణాలు
- నారాయణపేటలో 1394, జడ్చర్లలో 1027
- ముగిసిన 100 శాతం నిర్మాణాల లక్ష్యం గడువు
- పేట, బాదేపల్లి వెనుకబడటంతో అకౌంట్లు ఫ్రీజ్


నమూనా బాత్‌ రూమ్

నిర్మాణంలో ఉన్న సెప్టిక్ ట్యాంక్

సెప్టిక్ ట్యాంక్ దగ్గర లబ్ధిదారు

10,11

బహిరంగ మల విసర్జన రహిత మున్సిపాలిటీలుగా చేయాలన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల లక్ష్యం వేగవంతమౌతోంది. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలతో నెల రోజులుగా మరుగుదొడ్ల నిర్మాణాలు వేగవంతం అయ్యాయి. ఈ మేరకు జిల్లాలోని మహబూబ్‌నగర్‌లో వంద శాతం లక్ష్యాన్ని చేరుకోగా, బాదేపల్లి, నారాయణపేట మున్సిపాలిటీల్లో ఈ కార్యక్రమం కొంత వెనుకబడింది. దీంతో వచ్చే నెల రోజుల్లో పూర్తి చేసే చర్యలను అధికారులు చేపట్టారు. అందులో భాగంగానే లక్ష్యంచేరని ఆయా మున్సిపాలిటీల అకౌంట్లను ఫ్రీజ్ చేశారు. ఈ కార్యక్రమం విజయవంతం అయితే స్వచ్ఛతను పాటించి, ప్రజలను రోగాల బారి నుంచి కాపాడినట్లవుతుందని పలువురు ఆశిస్తున్నారు.

\- మహబూబ్‌నగర్

గురుకులమే భవిత


గురుకులంలో మధ్యాహ్నభోజనం చేస్తున్న విద్యార్థినులు

3

జనరల్ ఆసుపత్రిలో
కలెక్టర్ హల్‌చల్

- ఆపరేషన్ థియేటర్‌లో డబ్బులు వసూలు చేయడంపై ఆగ్రహం
- సీటిస్కాన్ , మందుల కోసం బయటకు పంపడంపై మండిపాటు
- ఉద్యోగం నుంచి నలుగురు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది తొలగింపు

3


క్యాజువాలిటీలో సీటిస్కాన్ కోసం బయటకు ఎందుకు రాశారని ప్రశ్నిస్తున్న కలెక్టర్



పేటలో వరుణ యజ్ఞం నిర్వహిస్తున్న పురోహితులు

వర్షం కోసం వరుణ యజ్ఞం

నారాయణపేట టౌన్ : వరుణుడి కరుణ కోసం పట్టణంలోని మహాంకాళీ వీధిలో గల నారాయణ శివాలయంలో బుధవారం సిద్రామ్ సాదక్ పరివార్ నేతృత్వంలో లక్షా పాతిక వేల వరుణ మంత్రంతో జపం చేసి పూర్ణాహుతి చేశారు. అంతకుముందు నిఖిలేశ్వరస్వామి చిత్ర పటానికి పూజలు నిర్వహించి శివుడికి జల, ఫల, భస్మాభిషేకం, పంచా మృత అభిషేకం, మహా మంగళహారతి, తీర్థప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో సిద్రామ్ సాదక్ పరివార్ సభ్యులు పాల్గొన్నారు.

దామరగిద్ద రాంనగర్ ఆలయంలో సప్తభజన

దామరగిద్ద : వర్షం కురిసి గ్రామానికి మంచి చేకూరాలని కోరుతూ బుధవారం మండల కేంద్రంలోని రాంనగర్ ఆలయంలో సప్తభజన కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సప్తభజన కార్యక్రమాన్ని ఐద్రోజుల పాటు కొనసాగిస్తామని, 3గంటలకోసారి భజన మండలి సభ్యులను మార్చి భజనలు కొనసాగిస్తామన్నారు. ఐద్రోజుల పాటు స్వామికి ప్రత్యేక అలంకరణల మధ్య పూజలు నిర్వహి స్తామన్నారు. మొదటి రోజు ఆలయంలో సీతారామలక్ష్మణులకు ప్రత్యేకంగా పూజలు చేసి అలంకరించి భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అబీట్ మాణిక్‌రావు, ఉపసర్పంచ్ లక్ష్మణ్, వార్డు సభ్యులు హన్మంతు, కిష్టప్ప, అశోక్, తిరుపతి, కనకప్ప పాల్గొన్నారు.

ఒక్క టీకా.. ఆరోగ్యానికి లేదు ఢోకా..

- నేటి నుంచి జిల్లా వ్యాప్తంగా మీజిల్స్, రుబెల్లా టీకాలేసే కార్యక్రమం
- 4,14,721 మందికి వేయడమే లక్ష్యం
- మూడు దశలుగా 19 రోజుల పాటు వేసేలా ప్రణాళిక
- విధి నిర్వహణలో 3,835 మంది సిబ్బంది

మహబూబ్‌నగర్ (వైద్య విభాగం) : ఒకే ఒక్క టీకా.. పిల్లల ఆరోగ్యానికి ఢోకా లేకుండా చేస్తుంది. గతంలో మీజిల్స్(తట్టు) వ్యాధికి మాత్రమే టీకాలేసే వారు. కానీ ఈ ఏడాది నుంచి రుబెల్లా అనే వ్యాధికి కూడా టీకా వేయాలని ప్రపంచ ఆరోగ్య సంస్థ నిర్ణయించింది. అందులో భాగంగానే దేశవ్యాప్తంగా ఉన్న 9 నెలల నుంచి 15 సంవత్సరాల పిల్లల్లో మీజిల్స్, రుబెల్లా నివారణ కోసం టీకాలను ప్రవేశపెట్టింది. ఈ కార్యక్రమం నేటి నుంచి వచ్చేనెల 23 వరకు మొత్తం మూడు దశల్లో 19 రోజుల పాటు కొనసాగనుంది. ఈ వ్యవధిలో జిల్లాలోని 4,14,721 మంది పిల్లలకు మీజిల్స్, రుబెల్లా టీకాలు వేయాలని వైద్య, ఆరోగ్య శాఖ లక్ష్యంగా పెట్టుకుంది. మూడు దశలుగా విభజించి ఏ ఒక్కరు మిస్ కాకుండా టీకాలు వేయాలని పక్కా ప్రణాళికలు రూపొందించింది. ఈ కార్యక్రమ నిర్వహణ కోసం జిల్లా వ్యాప్తంగా వైద్య, ఆరోగ్య శాఖ, ఐసీడీఎస్ శాఖల సమన్వయంతో మొత్తం 3,835 మంది సిబ్బంది పని చేయనున్నారు.

● రాష్ట్రంలో నేటి నుంచి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నారు. ఏడాదిలో నిర్వహించే సాధారణ టీకాలతో పాటు ఈ ఏడాది నుంచి రుబెల్లాను కొత్తగా చేర్చారు.

● ప్రస్తుతం జిలాలో ఉన్న జనాభాలో సర్వే చేసి 9 నెలల నుంచి 15ఏళ్లలోపు పిల్లలు ఎంతమంది ఉన్నారో లెక్క తేల్చారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న 28 ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు, 6 యూపీహెచ్ సీలు, ఇతర ఆరోగ్య కేంద్రాల పరిధిలో ఈ ఈడు పిల్లలు మొత్తం 4,14,721 మంది ఉన్నట్లు గుర్తించారు. వీరందరికి టీకాలు వేయాలనే లక్ష్యంగా వైద్య, ఆరోగ్య శాఖ నిర్ణయించింది. ఇందులో ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలు, మదర్సాలు కలిపి 1,867 ఉన్నాయి. ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల పరిధిలో దాదాపు 2,55,000 మంది, అంగన్ వాడీ కేంద్రాల్లో సుమారు 90వేలు, మిగతా బడిబయటి పిల్లలు, ఏయిడెడ్, మదర్సాల్లో ఉండే వాళ్లు మరికొంత మంది ఉన్నారు. వారందరికీ ఖచ్చితంగా టీకాలు వేయించాలని వైద్య, ఆరోగ్య శాఖ నిర్ణయించింది.

● ఈ కార్యక్రమాన్ని మూడు దశలుగా విభజించి అందరికీ టీకాలు వేసేలా వైద్య, ఆరోగ్య శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. మొదటి దశలో పాఠశాలల పిల్లలు, రెండో దశలో అంగన్ వాడీ కేంద్రాలు, హైరిస్క్ ఏరియాలు, బడి బయటి పిల్లలు, మూడో దశలో టీకాలు వేసుకోకుండా తప్పిపోయిన వాళ్లకు వేయించాలని ప్రణాళికలు రూపొందించి కిందిస్థాయి సిబ్బందికి ఉన్నతాధికారులు ఆదేశాలు జారీ చేశారు. ఏఎన్ ఎంలు, ఆశా వర్కర్లు, అంగన్ వాడీ కార్యకర్తలకు టీకాలు వేయడంపై శిక్షణ కూడా ఇచ్చారు.

● మీజిల్స్, రుబెల్లా టీకాల కార్యక్రమం విజయవంతం చేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా.హరిశ్చంద్రరెడ్డి అందరు సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఈ మేరకు జిల్లాలో మొత్తం 3,835 మంది వైద్య సిబ్బందికి నిర్వహణ బాధ్యతలు అప్పగించారు. ఇందులో ఏఎన్ ఎంలు 341 మంది, ఆశా వర్కర్లు 1,510 మంది, అంగన్ వాడీ కార్యకర్తలు 1,889 మంది ఉన్నారు. వీరితో పాటు 88 మంది సూపర్‌వైజర్లు, జిల్లాలోని 5 మండలాలకు కలిపి ప్రోగ్రాం ఆఫీసర్‌గా ఒకరికి బాధ్యతలు అప్పగించారు.

వందశాతం టీకాలు వేయించాలి..



జిల్లాలో నిర్ణయించిన దాని ప్రకారం వందశాతం మంది పిల్లలకు మీజిల్స్, రుబెల్లా టీకాలు ఖచ్చితంగా వేయించాలి. గతంలో వ్యాక్సిన్ తీసుకున్న వారికి, తీసుకోలేని వారికి, గతంలో తీసుకున్నారో లేదో అనే దానికి సంబంధం లేకుండా, వ్యాధి సోకినా, సోకకపోయినా ఈ టీకా వేయించాలి. ఆరోగ్య కార్యకర్తలు ఇంటింటికి తిరుగుతూ టీకాలు వేయరు. వివిధ చోట్ల ఏర్పాటు చేసిన కేంద్రాల వద్ద మాత్రమే ఈ టీకాలు వేయించుకోవాలి. అక్కడ టీకా వేసుకున్న పిల్లలకు ఏదైనా సైడ్‌ఎఫెక్ట్ వంటివి తలెత్తితే మాత్రం అక్కడుండే తమ సిబ్బందికి సమాచారం ఇవ్వాలి. ఇందుకు సంబంధించిన టీకాలను అన్ని పీహెచ్ సీలకు పంపించాం. వాటిని ఫ్రిజ్‌లోనే భద్రపరచేలా ఏర్పాట్లు చేశాం. మీజిల్స్, రుబెల్లా నివారణ కోసం ప్రతి ఒక్కరు బాధ్యతగా పనిచేయాలి.

● డాక్టర్ రజని, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి

ప్రతి ఒక్కరికి టీకాలు వేయించాలి

- జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.హరిశ్చంద్రారెడ్డి
- మీజిల్స్, రుబెల్లాపై అవగాహన ర్యాలీ ప్రారంభించిన కలెక్టర్

మహబూబ్‌నగర్ (వైద్యవిభాగం): జిల్లాలో ప్రతి 9 నెలల నుంచి 15 సంవత్సరాలున్న పిల్లలకు ఖచ్చితంగా మీజిల్స్, రుబెల్లా టీకాలు వేయించాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డా.హరిశ్చంద్రారెడ్డి అన్నారు. బుధవారం మీజిల్స్, రుబెల్లాపై జిల్లా కేంద్రంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు. అనంతరం మున్సిపల్ టౌన్ హాల్‌లో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పిల్లల్లో వచ్చే ప్రాణాంతకమైన మీజిల్స్, రుబెల్లా లాంటి వ్యాధులను తరిమికొట్టాలంటే టీకాలు వేయించాలన్నారు. ఇందుకు ప్రజలే స్వచ్ఛందంగా వచ్చి వేయించేలా అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. సైడ్ ఎఫెక్ట్ వస్తాయని చాలా మంది అపోహ పడుతున్నారని, అలాంటి సందేహాలు పడాల్సిన అవసరం లేదన్నారు. ఈ టీకా చాలా సురక్షితమైనదని, భవిష్యత్ లో పిల్లలకు వచ్చే ప్రాణాంతక వ్యాధులను నివారించడానికి ఎంతో ఉపయోగకరమన్నారు. ప్రతి ఒక్కరు టీకా వేయించుకోవాలన్నారు. దేశవ్యాప్తంగా ఈ టీకాల కార్యక్రమం ప్రారంభమవుతుందని ఆయన అన్నారు. అంతకుముందు జడ్పీ మైదానం నుంచి అవగాహన ర్యాలీని కలెక్టర్ రొనాల్డ్‌రోస్ జెండా ఊపి ప్రారంభించారు. విద్యార్థులు, అంగన్ వాడీ, ఆశా కార్యకర్తలతో నిర్వహించిన ఈ ర్యాలీ పట్టణంలోని పలు ప్రధాన చౌరస్తాల మీదుగా మున్సిపల్ టౌన్ హాల్ వరకు చేపట్టారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డా.రజనీ, డా.శశికాంత్, డా.శ్రీధర్‌రెడ్డి, మాస్ మీడియా అధికారి వేణుగోపాల్‌రెడ్డి, న్యాయవాది బెక్కం జనార్దన్, డీపీఎల్ ఇన్ చార్జి డా.రఫీక్, హెల్త్ ఎడ్యుకేటర్లు నాగరాజు, రాజగోపాలచారి తదితరులు పాల్గొన్నారు.



అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

బైక్ ఢీకొన్న సంఘటనలో వ్యక్తి మృతి

నారాయణపేట టౌన్ : మండలంలోని కింది తండాకు చెందిన లక్ష్మణ్‌నాయక్(21) బుధవారం చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్సై మధుసూదన్ గౌడ్ తెలిపారు. ఎస్సై కథనం మేరకు సంఘటన వివరాలిలా ఉన్నాయి.. పేరపళ్లకు చెందిన లక్ష్మణ్‌నాయక్, వినోద్, రాంనాయక్‌లు కింది తండా నుంచి నారాయణపేటకు వస్తుండగా ద్విచక్రవాహనం అదుపుతప్పి పడడంతో ఈ ముగ్గురికి తీవ్ర గాయాలయ్యాయి. వీరిని పేట ఏరియా ఆస్పత్రికి తరలించి చికిత్స నిర్వహించారు. లక్ష్మణ్ నాయక్‌ను మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్ గాంధీ ఆస్పత్రికి, వినోద్‌ను ఉస్మానియా ఆస్పత్రికి తరలించారు. లక్ష్మణ్‌నాయక్ బుధవారం చికిత్స పొందుతూ అక్కడే మృతిచెందాడు. ఆయన అన్న చౌహాన్ అనిల్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

లీడర్ వాయిస్

కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి

- మాదిగ ఉద్యోగుల సంఘం నాయకుడు విజయ్‌కుమార్

మిడ్జిల్ : జిల్లాలోని వివిధ శాఖల్లో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని మాదిగ ఉద్యోగుల సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జి.విజయ్‌కుమార్ డిమాండ్ చేస్తున్నారు. ఈ విషయమై ఆయన మాటల్లోనే.. రెగ్యులర్ ఉద్యోగులతో సమానంగా కాంట్రాక్టు ఉద్యోగులు విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వం కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయడంలో ఏమాత్రం శ్రద్ధ చూపడం లేదు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాడిన వెంటనే కాంట్రాక్టు ఉద్యోగులను రెగ్యులరైజ్ చేస్తామని చెప్పిన పాలకులు ఆ విషయాన్నే విస్మరించారు. ఇదివరకు ఏమాత్రం చర్యలు చేపట్టడం లేదు. వచ్చే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి ఆమోదానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టాలి. వర్గీకరణతోనే మాదిగ ప్రజలకు సరైన న్యాయం చేకూరుతుంది. జిల్లాలో వైద్యసేవలు అందిస్తున్న కాంట్రాక్టు ఉద్యోగులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలి.



విజయ్‌కుమార్

పాలమూరు ప్రతిభావంతుల జిల్లా

- ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం ప్రొఫెసర్ మానస చెన్నప్ప
- ఎదిరె చెన్నకేశవులు శత జయంతి ఉత్సవాలు ప్రారంభం




మాట్లాడుతున్న ప్రొఫెసర్ చెన్నప్ప

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : పాలమూరు జిల్లా ప్రతిభావంతులకు నిలయమని ఉస్మానియా యూనివర్సిటీ తెలుగు విభాగం ప్రొఫెసర్ మానస చెన్నప్ప అన్నారు. మంగళవారం రాత్రి జిల్లా కేంద్రంలోని లిటిల్‌స్కాలర్స్ పాఠశాలలో నిర్వహించిన ఎదిరె చెన్నకేశవులు శత జయంతి ఉత్సవాల్లో ఆయన పాల్గొని మాట్లాడారు. చెన్నకేశవులు కవిగా, రచయితగా, కళాకారుడిగా స్వాతంత్ర్య ఉద్యమంలో దేశం పోరాడారని కొనియాడారు. బహుముఖ ప్రజ్ఞాశాలిగా రాణించారన్నారు. ఆయన సేవలు ఎన్నటికీ మరువలేనివన్నారు. కథ, కవిత్వం, కథానిక లాంటి భిన్నమైన సాహిత్య ప్రక్రియలలో తనదైన ముద్ర వేశారని గుర్తు చేశారు. జలజం సత్యనారాయణ మాట్లాడుతూ ఎదిరె చెన్నకేశవులు సేవలు మరువలేనివన్నారు. కార్యక్రమంలో ప్రముఖ న్యాయవాది మనోహర్‌రెడ్డి, పాలమూరు సాహితీ అధ్యక్షుడు భీంపల్లి శ్రీకాంత్, కోట్ల వెంకటేశ్వర్‌రెడ్డి, తహసీల్దార్ ప్రభాకర్‌రావు, చెన్నకేశవులు మనుమడు మేక రవీంద్ర, గుముడాల చక్రవర్తిగౌడ్, కమలేకర్ శ్యాంప్రసాద్‌రావు తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసాపత్రాలు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం : జిల్లా విద్యా శాఖ, తెలంగాణ సర్వశిక్షా అభియాన్ లో పనిచేస్తూ విశిష్ట సేవలందిస్తున్న పలువురు ఉద్యోగులకు 71వ భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని బుధవారం డీఈఓ సోమిరెడ్డి ప్రశంసాపత్రాలు అందజేశారు. ప్రశంసాపత్రాలు అందుకున్న వారిలో సెక్టోరియల్ అధికారి అస్త్రాఖాద్రి, సీనియర్ అసిస్టెంట్ శ్యాంసుందర్, దివాకర్‌రెడ్డి తదితరులున్నారు. కార్యక్రమంలో ఏడీ శంకర్, ఉద్యోగి రామకృష్ణారావు పాల్గొన్నారు.





ప్రశంసాపత్రాలు అందుకుంటున్న అస్త్రాఖాద్రి, శ్యాంసుందర్

జనరల్ ఆస్పత్రిలో కలెక్టర్ హల్‌చల్

- నలుగురు అవుట్‌సోర్సింగ్ సిబ్బంది తొలగింపు
- రెగ్యులర్ ఉద్యోగిని సస్పెండ్ చేస్తూ నిర్ణయం



నర్సును మందలిస్తున్న కలెక్టర్

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చేది నిరుపేదలు.. అలాంటివారితో డబ్బులు అడగడానికి సిగ్గుగా లేదు.. లోపలేసి తంతే సిగ్గొస్తుంది. యూజ్‌లెస్ ఫెలోస్ అంటూ కలెక్టర్ రొనాల్డ్‌రోస్ మొదటిసారి ఆగ్రహం వ్యక్తం చేశారు. జనరల్ ఆస్పత్రిలో బుధవారం ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ క్రమంలో రోగులు, వారి బంధువులు పలు ఇబ్బందులు, సమస్యలపై కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. దొడ్డలోనిపల్లికి చెందిన మైబమ్మ కడుపునొప్పితో వారం క్రితం చేరింది. ఆపరేషన్ చేయకుండా ఈరోజు రేపు అంటూ వైద్యులు నిర్లక్ష్యం చేస్తున్నారు. అంతేకాకుండా ఆమె తీవ్ర దగ్గుతో బాధపడుతుండగా వైద్యులు రాసిన మందులు ఆసుపత్రిలో ఉన్నా నర్సు బయట మందు తెచ్చుకోవాలని చీటి రాసిచ్చారు. ఆ మందు తీసుకొని వెళుతున్న క్రమంలో కలెక్టర్ కంట పడింది. వెంటనే ఆ టానిక్(గ్రిల్లింగ్‌టస్-డీ) చేతపట్టుకొని వార్డుకు వచ్చి మందులు ఇక్కడే ఉండగా బయటకు ఎందుకు రాసిచ్చారని సిస్టర్‌పై ఆగ్రహం వక్తం చేశారు. ఈమేరకు ఆ నర్సును విధుల్లోంచి తొలగించారు. ఇదే క్రమంలో ఓ బాధితుడు ఆపరేషన్ థియేటర్‌లో డబ్బులు తీసుకుంటున్నారని ఫిర్యాదు చేయడంతో థియేటర్‌కు వెళ్లి డ్యూటీలో ఉన్న వార్డ్‌బాయ్‌లను పిలిపించి తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేస్తూ డ్యూటీలో ఉన్న ముగ్గురు అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను విధుల్లోంచి తొలగించారు. మరో రెగ్యులర్ ఉద్యోగిని సస్పెండ్ చేశారు. మరో బాధితుడు సిటీస్కాన్ ఇక్కడ లేదని ఎస్వీఎస్‌కు వెళ్లాలని సిబ్బంది చెప్పడంతో అలాచేసిందెవరో కనుక్కోవాలనివైద్యులను ఆదేశించారు. సోషల్ వెల్ఫేర్ డిగ్రీ కళాశాల విద్యార్థినికి కంటి సమస్య రావడంతో చుక్కల మందు ఆసుపత్రిలో ఉన్నా బయటకు రాశారని వార్డెన్ కలెక్టర్ దృష్టికి తెచ్చారు. వెంటనే ఫార్మసీకి వెళ్లి బాధ్యులైన వారికి నోటీసులు జారీ చేయాలని ఆదేశించారు. వీటన్నింటిపై తనకు నివేదిక ఇవ్వాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.

● **సీనియర్ రెసిడెంట్ డాక్టర్లకు నోటీసులు:** మెడికల్ కళాశాలకు కొత్తగా 43మంది సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు వచ్చారు. అందులో 20మంది కళాశాలకు చెందినవారు కాగా, మరో 23మంది జనరల్ ఆస్పత్రికి వచ్చిన వారున్నారు. వీరితో సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూపరింటెండెంట్‌కు సూచించారు. సమావేశం మధ్యాహ్నం 2కు ఉండగా ఒక్కరు కూడా హాజరుకాకపోవడంతో కలెక్టర్ ఆగ్రహానికిలోనై మొదటిరోజే సమావేశానికి గైర్హాజరైతే విధులు ఏవిధంగా నిర్వర్తిస్తారని అసహనం వ్యక్తం చేశారు. ఈమేరకు అందరికీ నోటీసులు జారీ చేసి డీఎంఈకి పంపించాలని సూపరింటెండెంట్‌ను ఆదేశించారు.

గురుకులమే భవిత

- విద్యార్థుల్లో పెరిగిన ఆత్మస్థైర్యం
- కార్పొరేట్‌కు దీటుగా సదుపాయాలు
- నాణ్యమైన విద్యపై నమ్మకం
- సంతృప్తిగా విద్యార్థులు, తల్లిదండ్రులు

(మహబూబ్‌నగర్, ఆంధ్రజ్యోతి ప్రతినిధి): నాణ్యమైన విద్యను విద్యార్థుల ముంగిటకు తీసుకువచ్చే క్రమంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గురుకుల విద్యాలయాలు భరోసా కల్పిస్తున్నాయి. గురుకులాలు సాగుతున్న తీరుని పరిశీలిస్తే పిల్లల తల్లిదండ్రులకు విశ్వాసం పెరుగుతోంది. గురుకులాల ఏర్పాటులో ప్రభుత్వ సంకల్పాన్ని నమ్మిన తల్లిదండ్రులు తమ పిల్లల్ని ప్రైవేట్ పాఠశాలలకు పంపడం మాన్పించి మరీ గురుకులాల్లో చేర్పిస్తుండడం వాటిపై ప్రజలకున్న నమ్మకానికి నిదర్శనం. గురుకులాల్లో అందుతున్న విద్య, సదుపాయాలపై పిల్లలు సంతృప్తిని వ్యక్తం చేస్తుండడం వారిలో పెరిగిన ఆత్మవిశ్వాసాన్ని తెలియజేస్తోంది.

నాణ్యమైన విద్యే లక్ష్యంగా విద్యాబోధన

నాణ్యమైన విద్యే లక్ష్యంగా గురుకులాల్లో విద్యాబోధన సాగుతున్న విషయం మహబూబ్‌నగర్ జిల్లాలో మైనార్టీ గురుకుల విద్యాలయాలను ఆంధ్రజ్యోతి పరిశీలించినప్పుడు స్పష్టమైంది. కార్పొరేట్ విద్యాలయాలకు దీటుగా విద్యాబోధనకు అవకాశాలు కల్పించారు. ఉదయం 5.30 గంటల నుంచి రాత్రి 9వరకు ప్రణాళికాబద్ధమైన టైంటేబుల్ ప్రకారం విద్యార్థులకు విద్యాబోధన సాగుతోంది. క్లాసుల నిర్వహణతో పాటు, ఉదయం సాయంత్రం కలిపి 3.30 గంటలు ఆటలు, ఇతర విద్యార్థులకు ఆసక్తి కలిగిన డ్యాన్స్, డ్రాయింగ్స్ తదితరాల్లో శిక్షణ ఇస్తున్నారు. ఉదయం రెండు క్లాసులు, సాయంత్రం రెండు క్లాసులు స్టడీ అవర్స్ కోసం ఇద్దరు టీచర్లను కేటాయిస్తున్నారు.

కార్పొరేట్‌కు దీటుగా సదుపాయాలు

ప్రస్తుతం అద్దెభవనాల్లో కొనసాగుతున్నప్పటికీ ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పిస్తూ సదుపాయాలు ఏర్పాటు చేశారు. ప్రభుత్వం సూచించిన రీతిలో బలవర్ధకమైన పోషకాహారం అందేలా మెనూ రూపొందించి కచ్చితంగా అమలు చేస్తున్నారు. సన్నబియ్యంలోనే కొంత తేడా వస్తుస్తోందని, అది మినహా మిగతా ఆహారమంతా బాగానే ఉన్నదని పిల్లలు చెప్పడం మారిన మెనూను తెలియజేస్తోంది. హాస్టల్స్‌లో పడకలు, ఫ్యాన్లు ఏర్పాటు చేశారు. విద్యాలయాల్లోనూ ప్రాథమిక చికిత్స నిర్వహించేందుకు ఏఎన్ఎంను అందుబాటులో ఉంచుతున్నారు.

ఆకర్షితులవుతున్న విద్యార్థులు

నాణ్యమైన విద్య అందుతుందనే నమ్మకంతో పెద్ద సంఖ్యలో విద్యార్థులు ప్రైవేట్ పాఠశాలలను వదిలి గురుకులాల్లో చేరారు. మైనార్టీ గురుకులాలను ఆంధ్రజ్యోతి సందర్శించినప్పుడు పలువురు విద్యార్థినులు ఈ విషయాన్ని తెలియజేశారు.

తల్లిదండ్రులు సైతం తమ పిల్లలకు ప్రైవేట్ కంటే గొప్పగా ఇక్కడ విద్య అందిస్తున్నారని, వీటిలో మరిన్ని సదుపాయాలు, కల్పించి వీటిని బలోపేతం చేయాలని కోరుతుండడం గురుకులాలపై వారికున్న నమ్మకాన్ని తెలియజేస్తోంది.

చదువు బాగా చెబుతున్నారు



నేను ఆరోతరగతి వరకు మా ఊళ్లోని ప్రభుత్వ పాఠశాలలో చదువుకున్నాను. ఈ సంవత్సరం గురుకులంలో సీటొస్తే ఇక్కడ చేరాను. ఇక్కడ క్లాసులు రెగ్యులర్‌గా తీసుకోవడంతో పాటు, స్టడీ అవర్లు నడుస్తున్నాయి. టీచర్లంతా బాగా అర్థమయ్యేలా పాఠాలు చెబుతున్నారు. చదువు బాగా చెబుతుండడంతో మాకు ఇక్కడ సంతృప్తిగా ఉన్నది.

- అఖిల, ఏడో తరగతి, ముదిరెడ్డిపల్లి

హాస్టల్‌లో మంచి భోజనం



నేను గతేడాది మా ఊళ్లోని మోడల్ స్కూల్‌లో చదివాను. అక్కడి కంటే ఇక్కడ చదువు బాగా చెబుతున్నారు. హాస్టల్ సదుపాయం బాగున్నది. ఉదయం, మధ్యాహ్నం, సాయంత్రం చక్కటి భోజనం వడ్డిస్తున్నారు. బియ్యం మొక్కటే కొంచెం ఇబ్బందిగా ఉన్నది. కూరలు, గుడ్లు, స్నాక్స్ బాగుంటున్నాయి.

- ఏ.సబిత, ఏడోతరగతి, గుండుమాల్

ప్రైవేట్ స్కూల్ కంటే బాగా చెబుతున్నారు



నేను గతేడాది షాద్‌నగర్‌లోని ఒక టాలెంట్ స్కూల్‌లో చదివాను. అక్కడ సంవత్సరానికి 16వేల రూపాయల ఫీజు కట్టాం. ఇక్కడ ఫీజులేమీ లేవు. అక్కడి కంటే ఇక్కడే చదువు బాగా చెబుతున్నారు. ఇక్కడ నాకెంతో బాగున్నది.

-సనాబేగం, ఆరో తరగతి, షాద్‌నగర్

ఆటలు కూడా నేర్పిస్తున్నారు



చదువుతో పాటు ఆటలు కూడా నేర్పిస్తున్నారు. చదువే కాకుండా మాకు ఎవరికీ ఏది ఇష్టమైతే దాన్ని నేర్పిస్తున్నారు. మా టీచర్లే అవి కూడా నేర్పుతున్నారు. స్టడీ అవర్లు బాగా నడుస్తున్నాయి.

-పి.అంజలీ కుమారి, ఏడోతరగతి, బలిజపల్లి

డ్యాన్స్ కూడా నేర్పిస్తున్నారు



ఇక్కడ స్టడీతో పాటు మాకు డ్యాన్స్ కూడా నేర్పిస్తున్నారు. నేను నారాయణపేటలో గతేడాది వరకు ప్రైవేట్ స్కూల్లో చదువుకున్నా. అక్కడి కంటే ఇక్కడ చదువు బాగా చెప్పడమే కాకుండా, డ్యాన్స్ కూడా మంచిగా నేర్పుతున్నారు.

- కే. ఉమామహేశ్వరి, ఏడోతరగతి, నారాయణపేట

ఇంగ్లీషు బాగా చెబుతున్నారు



నాకు ఇంగ్లీషంటే చాలా ఇష్టం. పెద్దయ్యాక ఇంగ్లీషు టీచర్ కావాలని ఉన్నది. ఇక్కడ నేను ఎంతవరకు నేర్చుకుంటే అంతవరకు ఇంగ్లీషు నేర్పుతున్నారు.చాలా హ్యాపీగా ఉన్నది.

- రిజ్వానాబేగం, ఎనిమిదో తరగతి, మొగిలిగిద్ద

ప్రైవేట్ స్కూల్లో మానుకొని వచ్చా



నేను అయిదో తరగతి వరకు నవాబుపేటలోని ప్రైవేట్ స్కూల్లో రూ.11వేలు ఫీజు చెల్లించి చదివాను. ఇక్కడ అక్కడి కంటే మంచిగా చెబుతున్నారు. ఇక్కడే చదువుకుంటాను.ఉదయం, సాయంత్రం స్టడీఅవర్స్ పెడుతున్నారు.

: కె. సింధు, ఆరో తరగతి, కారూరు

మా సోదరిని చేర్పించాం



నేను కూడా గురుకులంలోనే పదో తరగతివరకు చదువుకున్నా. కొత్త గురుకులాల్లో మరింతగా ఎడ్యుకేషన్ బాగుండడంతో ఈ సంవత్సరం మా చెల్లెలిని ఇక్కడ చేర్పించాం. గురుకులాల్లో ఫ్యాకల్టీ, మెనూ, వసతులు బాగున్నాయి.

- జకీరాబేగం, పెద్దవరువల్, గండీడ్

అంగన్‌వాడీ పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ జారీ

మహబూబ్‌నగర్ టౌన్ : ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్న అంగన్‌వాడి టీచర్లు, ఆయాల ఖాళీ పోస్టులకు ఎట్టకేలకు నోటిఫికేషన్ జారీ అయింది. జిల్లాలోని ఆరు అంగన్‌వాడి ప్రాజెక్టుల్లో 359 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో 86అంగన్‌వాడి పోస్టులు కాగా, 47 మినీ అంగన్‌వాడి టీచర్లు, 226 ఆయా పోస్టులు ఉన్నాయి. ఈ పోస్టులకు పదవ తరగతి ఉత్తీర్ణత అర్హతగా నిర్ణయించారు. పదవ తరగతిలో వచ్చిన మార్కులను బట్టి 80శాతం వితంతువులకు, 5శాతం వికలాంగులకు, అనాధలకు 10 శాతం మార్కులు అదనంగా ఇస్తారు. ఈ పోస్టులకు దరఖాస్తు చేసుకునేందుకు చివరి తేది దరఖాస్తు ఫారాలు వెబ్‌సైట్‌లో డౌన్‌లోడ్ చేసుకోవాలని డీడబ్ల్యూఓ అధికారి గోవిందరాజులు పేర్కొన్నారు.

● **కమిటీ చైర్మన్ గా కలెక్టర్**

అంగన్‌వాడి పోస్టుల భర్తీ ప్రక్రియకు సంబంధించిన కమిటీ చైర్మన్ గా కలెక్టర్ ఉంటారు. కన్వీనర్‌గా డీడబ్ల్యూఓ అధికారి, సభ్యులుగా ఆర్డీఓ, జిల్లా వైద్యాధికారి ఉంటారు. వచ్చిన దరఖాస్తులు ప్రాజెక్టు వారిగా క్రోడీకరించి మెరిట్ లిస్టు తయారు చేసి కమిటీకి నివేదిక సమర్పిస్తామని, కమిటీ ఆమోదించిన తర్వాత జాబితా విడుదల చేస్తామని అధికారి గోవిందరాజులు వివరించారు.

● **పైరవీలు ఉండవు**

పోస్టుల ఎంపికలో ఎలాంటి పైరవీలకు ఆస్కారం లేదని, మెరిట్ ప్రకారమే జాబితా తయారు చేయడం జరుగుతుందని గోవిందరాజులు పేర్కొన్నారు. అర్హులైన అభ్యర్థులు ఈ నెల 24వ తేదీ వరకు అంగన్‌వాడి టీచర్ పోస్టుకు, ఆయా పోస్టులకు దరఖాస్తు చేసుకోవాలనికోరారు. 2010లో చివరిసారిగా అంగన్‌వాడి పోస్టులను భర్తీ చేశారని, ఆ తర్వాత భర్తీ చేయలేదని డీడబ్ల్యూఓ పీడీ గోవిందరాజులు పేర్కొన్నారు. అర్హులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

హన్వాడ మండల కార్యదర్శుల నెంబర్లు

గుడ్డి మల్కాపూర్	9581598168
వేపూర్	9505015454
కొత్తపేట్	9441030527
సల్లోనిపల్లి	7842949108
మునిమోక్షం	9505528829
బుద్దారం	9582394810
టంకర	9581598168
పొనగట్టుపల్లి	8106750019

హన్వాడ మండల అధికారుల నంబర్లు

తహసీల్దార్	9000101448
ఎంపీడీఓ	8008901009
ఎస్సై	9490619630
విద్యుత్ శాఖ ఏఈ	9440813462
వ్యవసాయ శాఖ ఏఓ	7288894301
ఏఈ పీఆర్	9440296836
ఎంఈఓ	9441251313
ఆయుర్వేదిక్ డాక్టర్	9440770070
ఏపీఎం	8790990669
ఏపీఓ	7095504061
ఇరిగేషన్ ఏఈ	9494268002
వాటర్‌గ్రిడ్ ఏఈ	7995660183
ఆర్ఎంబీ ఏఈ	9440819271
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660181

గండీడ్ మండల అధికారుల నెంబర్లు

ఎంపీడీఓ	9949995465
తహసీల్దార్	9100901419
ఎంఈఓ	9490501256
ఎస్ఐ	9440627266
వ్యవసాయ అధికారి	7288894664
ఏపీఎం	9177303893
ఏపీఓ	7095505237
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	8886332085
ఎఫ్ఎస్ఓ	9490019169

మ. నగర్ మండల అధికారుల నెంబర్లు

తహసీల్దార్	9100901417
ఎంపీడీఓ	8008901021
ఎస్సై	9440795708
వ్యవసాయ ఏడీ	7288894300
ఎంఈఓ	9490411969
విద్యుత్ ఏఈ	9440813890
ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ	7995660171
ఆర్అండ్ బీ ఏఈ	9440819260
ఐబీ ఏఈ	9701375933
ఏపీఎం	8790990653

ఏడుగురు పేకాట రాయుళ్లకు రిమాండ్

హన్వాడ : మండలంలోని వేపూర్ గ్రామానికి చెందిన ఏడు మంది పేకాల రాయుళ్లపై కేసు నమోదు చేసి కోర్టుకు తరలించినట్లు ఎస్సై రాజేశ్వర్‌గౌడ్ తెలిపారు. మంగళవారం పేకాట ఆడుతున్న వారిని పట్టుకొని వారి నుంచి రూ.3550 స్వాదీనం చేసుకున్నామన్నారు. బుధవారం కోర్టుకు తీసుకెళ్లగా బెయిల్‌పై వారు విడుదలైయినట్లు చెప్పారు. గ్రామానికి చెందిన నర్సింహారెడ్డి, శివకుమార్, వీరన్న, నర్సింహారెడ్డి, కృష్ణయ్య, రమేష్, సంగప్ప పట్టుబడిన వారిలో ఉన్నారని పోలీసులు తెలిపారు.



పర్యావరణ ప్రేమికులు

- మొక్కలంటే ప్రాణం.. వాటి రక్షణే వారి ధ్యేయం
- హరిత రక్షణలో నంచర్ల పాఠశాల విద్యార్థులు, సిబ్బంది

గండీడ్ : పాఠశాల అంటేనే అజ్ఞానాన్ని తొలగించి విజ్ఞానాన్ని అందించే ఓ దేవాలయం. అలాంటి బడిని పరిశుభ్రంగా ఉంచుకోవడంతో పాటు ప్రాంగణమంతా విస్తారంగా మొక్కలు నాటారు అక్కడి విద్యార్థులు, ఉపాధ్యాయులు.. వాటి రక్షణే ధ్యేయంగా ముందుకు సాగుతున్నారు. గతేడాది నుంచే హరితహారంలో భాగంగా సుమారు 200లు వివిధ రకాల మొక్కలు నాటారు. అప్పటినుంచి వాటిని బాధ్యతతో ట్రీగార్డుల్లాగా ముళ్ల కంచెలను, గోనె సంచులతో రక్షణ కవచాలు ఏర్పాటు చేశారు. ఇప్పుడు ఆ ప్రాంగణమంతా చెట్లతో ఆహ్లాదకరంగా మారిపోయింది. ప్రతినిత్యం విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉదయం పాఠశాలకు రాగానే వాటి పోషణ చూసుకుంటున్నారు. మరో ఏడాదిలో పాఠశాల ప్రాంగణంలో చల్లటి నీడతో చక్కటి వాతావరణాన్ని అందిస్తామని వారు ఆనందంగా చెప్తున్నారు. ప్రతి పాఠశాల ప్రాంగణంలో కూడా మొక్కలను నాటినట్లయితే అవి భవిష్యత్ రంగానికి ఎంతో మేలు చేకూరుస్తాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

మొక్కల పెంపకమంటే ప్రాణం..



పాఠశాల ఆవరణలో మొక్కలను పెంచుకోవడం అంటే మాలో ప్రతి ఒక్కరికి ఎంతో ప్రేమ. దీంతో ప్రతినిత్యం వాటిని అల్లారుముద్దుగా చూసుకొని వాటికి నీరు పోయడం, కలుపు తీయడం చేస్తుంటాం. దీంతో అవి ఇప్పుడు ఏపుగా పెరుగుతున్నాయి.

● భారతి, 5వ తరగతి విద్యార్థిని

ఉపాధ్యాయుల ప్రోత్సాహంతో..



పాఠశాలలో ప్రతి పనికి మా గురువుల ప్రోత్సాహం చాలా ఉంది. చక్కటి విద్యను అందించడంతో పాటు మాకు మౌలిక వసతులను కల్పించేందుకు కృషి చేస్తారు. మొక్కల పెంపకంలోనూ వారి ప్రోత్సాహం ఉంది. వాటి రక్షణను బాధ్యతగా భావిస్తాం.

● శ్రీవాణి, 4వ తరగతి విద్యార్థిని

సెలవుల్లోనూ కాపలా కాస్తా..



పాఠశాలలో వంట చేయడమే కాకుండా పరిసరాలను శుభ్రం చేస్తూ మొక్కల పోషణను చూసుకుంటా. సెలవు రోజుల్లోనూ ఇక్కడే మొక్కలకు రక్షణగా ఉంటా. ఇక్కడ నీరు లేకున్నా దూరం నుంచి తెచ్చి పోస్తున్నా. మొక్కలను చూస్తే ముచ్చటేస్తోంది.

● మున్నెమ్మ, వంట ఏజెన్సీ నిర్వాహకురాలు

పాఠశాల అభివృద్ధికి ప్రత్యేక కృషి..



పాఠశాల, విద్యార్థుల అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తున్నాం. ఉపాధ్యాయుల సహకారంతో మా విద్యార్థులు ఎన్నో అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్పంచుకుంటున్నారు. హరితహారం ఇందుకు చక్కటి ఉదాహరణ. మొక్కలను బాధ్యతగా పెంచడమే మా లక్ష్యం.

● స్వరూపరాణి, హెచ్ఎం, నంచర్ల

రుబెల్లా టీకాలపై అవగాహన ర్యాలీ

హన్వాడ : రుబెల్లా, తట్టు టీకాలపై మండలంలోని హన్వాడ, వేపూర్ గ్రామాల్లో వైద్య సిబ్బంది బుధవారం అవగాహన ర్యాలీ నిర్వహించారు. 9 నెలల నుంచి 19 ఏళ్ల పిల్లలందరికీ ఈ టీకాలు వేయించాలని నినాదాలు చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ శ్రీవాణి మాట్లాడుతూ తట్టు లాంటి వ్యాధులు సోకకుండా ముందస్తుగా ప్రభుత్వం ఈ టీకాలను వేయిస్తుందని, ఎవ్వరూ భయపడాల్సిన అవసరం లేదని వివరించారు. అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల పిల్లలకు టీకాలు వేస్తారని, 17 నుంచి కొనసాగే ఈ కార్యక్రమంలో అందరు భాగస్వాములై విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది శేఖర్, హన్మంతురెడ్డి, నజ్మా, ఏఎన్ఎంలు, అంగన్‌వాడీ, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



ర్యాలీ నిర్వహిస్తున్న వైద్య సిబ్బంది, విద్యార్థులు

తపాలా ఉద్యోగుల సమ్మెబాట

హన్వాడ : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం తపాలా ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. హన్వాడ తపాలా కార్యాలయం ముందు ఈ సందర్భంగా నిరసన తెలిపారు. యూనియన్ నాయకుడు రవికాంత్ మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తపాలా ఉద్యోగులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆరోపించారు. 18 నెలల నుంచి ఉద్యోగులను పట్టించుకోవడం లేదని విమర్శించారు. కాంట్రాక్ట్ పద్ధతిలో పని చేస్తున్న ఉద్యోగులను పర్మనెంట్ చేయాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించే వరకు ఆందోళన చేస్తామని హెచ్చరించారు. సమ్మెలో సిబ్బంది అజీజ్, కుద్దూస్, చంద్రయ్య, శంకర్, ఉమాపతి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న తపాలా ఉద్యోగులు

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి

● ఎంఈఓ వెంకటయ్య



గండీడ్ : గండీడ్ మండలంలో విద్యాభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తూ ఎప్పకటిప్పుడు పర్యవేక్షణ చేపట్టి సమయపాలన పాటించని ఉపాధ్యాయులపై చర్యలు తీసుకుంటున్నామని ఎంఈఓ ఎస్.వెంకటయ్య అంటున్నారు. స్థానికంగా ఆయన 'ఆంధ్రజ్యోతి'కి ఇచ్చిన ఇంటర్వ్యూలో పలు విషయాలు వెల్లడించారు..

పాఠశాలల్లో మౌలిక వసతులు లేవనే ఆరోపణలపై మీరేమంటారు..?

ప్రతి ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించడానికి ప్రత్యేక చర్యలు తీసుకున్నాం. ఇక్కడైనా కనీస వసతులు లేకుంటే దానికి సంబంధించి ఉన్నత స్థాయి అధికారులకు నివేదికలు అందించాం.

చాలా చోట్ల వంట గదులు లేవు కదా.. ఏమైనా చర్యలు తీసుకుంటున్నారా..?

మండలంలో ప్రస్తుతం 26 పాఠశాలల్లో వంట గదులు లేవు. నిర్మించేందుకు చర్యలు తీసుకొని ఈజీఎస్ పథకంలో త్వరలో పనులు ప్రారంభిస్తాం.

ఉపాధ్యాయుల సమయపాలనను పట్టించుకోవడం లేదనే ఆరోపణలున్నాయి..?

ప్రతి ఉపాధ్యాయుడు సమయపాలన పాటించాల్సిందే. ఎవరైనా పాటించకుంటే ఆ విషయం మా దృష్టికి వస్తే తగిన చర్యలు తీసుకొని నోటీసులు జారీ చేస్తున్నాం. అనంతరం ఉన్నత అధికారులకు కూడా నివేదికలు అందిస్తున్నాం.



జయమ్మను సన్మానిస్తున్న గ్రామస్థులు

రాష్ట్ర అవార్డు గ్రహీత జయమ్మకు ఘన సన్మానం

గండీడ్ : విధి నిర్వహణలో ఎంతో మంది పేద మహిళలకు సేవలందించిన స్టాఫ్‌నర్స్ జయమ్మ ఉత్తమ అవార్డు అందుకోవడంపై ఆమెను మహ్మదాబాద్ పీహెచ్‌సీలో పూలమాలలతో సన్మానించారు. కార్యక్రమంలో ఎంపీటీసీ రాధికావేణుగౌడ్, వైద్యాధికారి జ్యోత్స్నరాణి, వార్డు మెంబర్ అఫర్స్, మంగలి నర్సింహులు, అశోక్, ఏఎన్ఎంలు కవిత, శోభ, సత్యమ్మ, రాములు, లక్ష్మయ్య పాల్గొన్నారు.

మిషన్ కాకతీయతో రైతులకు ఎంతో మేలు

గండీడ్ : మిషన్ కాకతీయ పనులతో రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని పరిగి ఎమ్మెల్యే టి.రాంమోహన్ రెడ్డి అన్నారు. మండలంలోని ముకర్లబాద్ పంచాయతీ పరిధిలో గల లింగయ్యపల్లి కుంట పనులను బుధవారం ఆయన ప్రారంభించి మాట్లాడారు. చెరువుల్లో తీసిన ఒండ్రుమట్టిని పంట పొలాలకు వేసుకున్నట్లైతే రైతులకు పంటల దిగుబడి అధికంగా వచ్చేందుకు ఆస్కారం ఉంటుందన్నారు. మండలంలో మంజూరైన చెరువుల పనులన్నింటిని త్వరితగతిన పనులు పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శాంతిరంగ్య, వైస్ ఎంపీపీ బి.రాధారెడ్డి, ఎంపీటీసీలు శ్రీనివాస్, రుక్మిణి, సర్పంచులు బి.గోపాల్, వెంకట్‌రెడ్డి, యాదయ్య, నాయకులు కమతం నిరంజన్ రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, జితేందర్‌రెడ్డి, అశోక్‌రెడ్డి, ఇరిగేషన్ ఏఈ శివరాం పాల్గొన్నారు.

22న మండల సమావేశం

మహబూబ్‌నగర్ టౌన్: ఈ నెల 22న మహబూబ్‌నగర్ మండల సమావేశాన్ని ఎంపీపీ సావిత్రి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ మొగులప్ప బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్ ముఖ్య అతిథిగా పాల్గొంటారని, సభ్యులు సకాలంలో సమావేశానికి హాజరుకావాలని ఆయన కోరారు.

రోడ్డంతా గుంతలే..!

- నిత్యం అవస్థలు పడుతున్నా స్థానికులు
- తాగునీటి నల్లా వద్ద మడుగులా మురుగునీరు
- డ్రైనేజీలు లేక రోడ్డుపై నిలుస్తున్న మురుగు
- సమస్యలపై దృష్టి సారించాలని శివశక్తినగర్‌వాసుల వేడుకోలు

శివశక్తినగర్ (భగీరథకాలనీ): పట్టణంలోని శివశక్తినగర్ ప్రధానరోడ్డు అతకుల బొంతలా గుంతలు గుంతలుగా మారింది. నిత్యం స్థానికులు అవస్థలు పడుతూ ప్రయాణం సాగిస్తున్నారు. కాలనీ కామన్ నుంచి మైత్రీనగర్, భగీరథకాలనీకి వెళ్లేందుకు లింక్‌రోడ్డు కావడంతో ప్రజలు రాకపోకలు సాగిసాగిస్తుండడంతో రద్దీగా ఉంటోంది. ప్రస్తుతం ఉన్న సీసీ అస్తవ్యస్తంగా మారింది. చిన్నపాటి చినుకులు పడినా గుంతల్లో నీరు నిల్వడంతో ద్విచక్ర వాహనదారులు, పాదాచారులు ఇబ్బందులు పడుతున్నారు. రోడ్డుకు ఇరుపక్కల కూడా డ్రైనేజీలు లేవు. రాత్రివేళల్లో దోమలవల్ల నిద్ర పట్టడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పారిశుధ్యం లోపిస్తే చిన్నారులు, వృద్ధులు రోగాల బారిన పడే ప్రమాదం ఉందని స్థానికులు వాపోతున్నారు. తాగునీటి నల్లాల వద్ద కూడా మురుగునీరు నిలుస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.మూడు కాలనీలకు మార్గం ఒకటే కావడంతో రోడ్డును వెడల్పు చేయాలని కాలనీవాసులు కోరుతున్నారు. ఇప్పటికైనా మున్సిపల్ అధికారులు మా కాలనీలోని సమస్యలపై దృష్టి సారించాలని వేడుకుంటున్నారు.



గుంతలు గుంతలుగా మారిన సీసీ రోడ్డు


డ్రైనేజీ లేకపోవడంతో నిలిచిన మురుగునీరు

రోడ్డు మంజూరు అయిందన్నారు



మా కాలనీ నుంచి మైత్రీనగర్ వరకు సీసీ రోడ్డు మంజూరు అయిందన్నారు.ఇంత వరకు రోడ్డు వేస్తలేరు. రోడ్డంతా గుంతలు పడినవి. ఇటు వాహనదారులు, అటూ పాదచారులు తీవ్ర ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైన అధికారులు స్పందించాలి.

– వెంకట్రాములు కాలనీ వాసి

డ్రైనేజీ నిర్మించాలి



మెయిన్ రోడ్డుకు ఇరు పక్కల డ్రైనేజీ లేదు. మురుగు నీరు రోడ్డు మీదనే నిలుస్తోంది. వెంటనే డ్రైన్ నిర్మిస్తే రోడ్డు పాడుకాదు. అధికారులు ఎందుకు దృష్టి సారించడం లేదో అర్థం కావడం లేదు. ఇప్పటికైనా అధికారులు స్పందించి వెంటనే మురుగు కాల్వలను నిర్మించాలి.

– కె. రాములు, కాలనీ వాసి


నల్లా దగ్గర నిలిచిన మురుగు

గుంతలతో ఇబ్బందులు పడుతున్నాం



కాలనీలో కార్పెంట్ షాపులో పని చేస్తాను. గుంతల రోడ్లపై రాను పోను బైక్ తొందరగా పాడవుతుంది. రోడ్డు బాగు చేస్తే అందరికి బాగుంటుంది. ప్రజాప్రతినిధులు అన్ని కాలనీల్లో రోడ్లు బాగు చేయిస్తున్నారు. ఇక్కడి సమస్యపై దృష్టి పెట్టాలి.

– శివ, కాలనీ వాసి

మట్టి రోడ్డులానే ఉన్నది



పేరుకు సిమెంట్ రోడ్డు. గుంతల వల్ల అంత మట్టి రోడ్డులానే మారింది. నేను మేస్త్రి పనికి పోయి రాత్రి వేళ సైకిల్ పై రావాలంటే తిప్పలు తప్పడం లేదు. ఎక్కడ పడుతామో తెలియదు. వర్షం వస్తే ఇంకా ఇబ్బందిగా ఉంటుంది. అధికారులు దృష్టి పెట్టాలి.

– రమేష్, కాలనీ వాసి

జేవీవీ ఆధ్వర్యంలో నేడు సదస్సు

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో దాశరథి కృష్ణమాచార్యుల సామాజిక దృక్పతంపై గురువారం టౌన్ హాల్‌లో సదస్సు నిర్వహించనున్నట్లు జేవీవీ జిల్లా గౌరవ అధ్యక్షుడు డాక్టర్ మధుసూ దన్ రెడ్డి, ప్రముఖ విద్యావేత్త జలజం సత్యనారాయణ తెలిపారు. బుధవారం జిల్లాకేంద్రంలోని సుశృత ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గురువారం ఉదయం 10గంటలకు సదస్సు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అదే విధంగా మధ్యాహ్నం 2.30నిమిషాలకు కవి సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే శ్రీనివాస్‌గౌడ్, కేంద్ర సాహిత్య అకాడమి ఉభయ తెలుగు రాష్ట్రాల కన్వీనర్ డాక్టర్ ఎన్.గోపి, సాహిత్య అకాడమి చైర్మన్ డాక్టర్ నందినిసిద్ధారెడ్డి, హైదరాబాద్ బుక్‌ఫెయిర్ అధ్యక్షుడు డాక్టర్ జూలూరి గౌరీ శంకర్ హాజరవుతున్నట్లు తెలిపారు. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని కవులు కవి సమ్మేళనంలో పాల్గొనాలని కోరారు.

యుజర్వేద పారాయణ మహాయజ్ఞం

భగీరథకాలనీ: పట్టణంలోని ఆర్యసమాజ మందిరంలో శ్రావణ వేద సప్తాహమును పురస్కరించుకుని ఈనెల 22వరకు యుజుర్వేద పారాయణము, భజనలు, ఉపదేశములు నిర్వహించనున్నట్లు ఆర్య సమాజ్ అధ్యక్షుడు డా. భరద్వాజ్ నారాయణరావు ఒక ప్రకటనలో తెలిపారు. ఆర్యబంధువులందరూ అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

బాధ్యతగా పనిచేయాలి

- జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంకిషన్
- విధుల్లో చేరిన కొత్త సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు

మహబూబ్‌నగర్(వైద్యవిభాగం): పేదల ఆస్పత్రిలో రోగులకు వైద్య సేవలందించే క్రమంలో బాధ్యతగా పనిచేయాలని జనరల్ ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాంకిషన్ అన్నారు. ఆస్పత్రికి బుధవారం కొత్తగా 28మంది సీనియర్ రెసిడెంట్ డాక్టర్లు వచ్చారు. జాయినింగ్ ఆర్డర్ కాపీలపై సంతకాలు చేసిన అనంతరం వారితో ఆయన మాట్లాడారు. వైద్య వృత్తి సేవాభావంతో కూడుకున్నదని, ప్రభుత్వ ఆస్పత్రి కావడంతో చాలా మంది పేదవాళ్లే ఇక్కడికి వస్తారని తెలిపారు. అయితే వైద్యున్ని దేవుడిలా భావించే రోగులను ఆప్యాయంగా పలకరించి వారికి వైద్యసేవలందించాలన్నారు. కసురు కోవడం, చిరాకుగా మాట్లాడడం వంటివి చేయకుండా వారి నమ్మకాన్ని నిలబెట్టాల్సిన బాధ్యత వైద్యుడిపై ఉందన్నారు.బాధ్యతగా పనిచేసి ఆస్పత్రికి మంచి పేరుతేవాలని కోరారు. కార్యక్రమంలో గైనిక్ విభాగం హెచ్‌వోడీ డాక్టర్ రాధ,ఆర్ఎంవో డాక్టర్ శ్రీనివాసరాజు తదితరులున్నారు.


జాయినింగ్ లేటర్‌లపై సంతకాలు చేస్తున్న సూపరింటెండెంట్

సినిమా సమాచారం

మహబూబ్‌నగర్

తిరుమల	ఫిదా
బాలాజీ	గౌతమ్ నంద
వెంకటాద్రి	దువ్వాడ జగన్నాథమ్
వెంకటేశ్వర గోల్డ్	నిన్నుకోరి..
శ్రీనివాస	వాసూకి
మహేశ్వరి	అర్ధరాత్రి హత్యలు
శ్రీకృష్ణ	ముబారక్

కూరగాయల ధరలు



టమాట	50	క్యాప్సికమ్	50
వంకాయ	30	దొండకాయ	24
చిక్కుడు	40	దోస	20
పచ్చిమిర్చి	60	బిర్నీస్	46
బెండ	30	బీట్‌రూట్	40
బీరకాయ	30	సొరకాయ	16
కాకరకాయ	40	చామగడ్డ	40
చౌళకాయ	30	ఆలుగడ్డ	16
క్యాబేజి	20	కీరదోస	30
క్యారెట్	70	ఉల్లిగడ్డ	14

ఆకుకూరలు

పాలకూర(రూ.5)కు	06 కట్టలు
పుంటికూర(రూ.5)కు	06
గంగవాయి(రూ.5)కు	06
తోటకూర(రూ.5)కు	06
మెంతికూర(రూ.5)కు	06
కోతిమీర(రూ.5)కు	03
పుదీన(రూ.5)కు	04

రైతు బజార్ కూరగాయల ధరలు (నేటి ఉదయం 8గంటల వరకు మాత్రమే)

విద్యుత్ అధికారుల నెంబర్లు

ఏఈ టౌన్-1	- 9440813457
ఏఈ టౌన్-2	- 8331044194
ఏఈ టౌన్-3	- 9440813459
ఆపరేషన్ డీఈ మహబూబ్‌నగర్	- 9440813418
ఏడీఈ పట్టణం	- 9440813431
ఎస్ఈ కంట్రోల్‌రూమ్	- 9440768928
డీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813416
ఏడీఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813425
ఏఈ ట్రాన్స్‌ఫార్మర్స్	- 9440813450
డీఈటీ	- 9440813415
ఎస్ఈ మహబూబ్‌నగర్	- 9440813414

హలో.. ఆంధ్రజ్యోతి
Hello Andhrajyothy

మీ కాలనీల్లో సమస్యలు ఉన్నాయా.. పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా.. మాకు ఉప్పందించండి..

క్రైమ్, మున్సిపాలిటీ -	99859 21377
విద్యావిభాగం, క్రీడలు -	94411 41359
విద్యుత్, వ్యవసాయం -	94407 19916
వైద్యవిభాగం -	98888 16016
కలెక్టరేట్ -	92478 51278
జడ్పీసెంటర్, ఆర్టీసీ-	94417 40122
భగీరథకాలనీ -	94942 70180
పాలమూరు యూనివర్సిటీ -	81067 53804

19న కవి సమ్మేళనం

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: ఈనెల 19న తెలంగాణ జాగృతి సాంస్కృతిక విభాగం ఆధ్వర్యంలో కవి సమ్మేళనాన్ని నిర్వహించనున్నట్లు జాగృతి అధ్యక్షుడు వై.వెంకట్రాంమూర్తి తెలిపారు. కవులు, కళాకారులు అధిక సంఖ్యలో హాజరు కావాలని ఆయన కోరారు.

'మెరిట్ జాబితా వెబ్‌సైట్‌లో ఉంచాం'

మహబూబ్‌నగర్ కలెక్టరేట్: ప్రభుత్వ గిరిజన ఆశ్రమ పాఠశాల నవాబ్‌పేట మండలం కొత్తపల్లిలో (2017 - 18) కాంట్రాక్ట్ పద్ధతిన ఉపాధ్యాయులుగా పని చేసేందుకు దరఖాస్తు చేసుకున్న అభ్యర్థుల మెరిట్‌జాబితాను వెబ్‌సైట్, జిల్లా కార్యాలయం నోటిస్‌బోర్డులో ఉంచామని జిల్లా గిరిజనాభివృద్ధి అధికారి సంధ్యారాణి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. జాబితాలో తప్పులున్నట్లుయితే 19లోగా కార్యాలయంలో రాతపూర్వకంగా ఫిర్యాదు చేయాలన్నారు.

ఆందోళనకు గురి చేయొద్దు

- క్రాఫ్‌లోన్ లు ఇవ్వడం లేదంటూ ఫిర్యాదులు వస్తున్నాయి
- ఎస్సీ, ఎస్టీ స్కీములు 28 శాతమే గ్రౌండింగ్
- 23న బ్యాంకర్స్ సమావేశం
- కలెక్టర్ రొనాల్డ్‌రోస్



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్: జిల్లా వ్యాప్తంగా రైతులకు క్రాఫ్ లోన్ లు, ఇన్ పుట్ సబ్సిడీ ఇవ్వడం లేదంటూ ప్రతి సోమవారం ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తున్నారని కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్ తెలిపారు. రైతులను ఆందోళనకు గురి చేయొద్దని , ఈ విషయంపై ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తానని కలెక్టర్ బ్యాంకర్లను హెచ్చరించారు. బుధవారం రెవెన్యూ సమావేశపు మందిరంలో ఏర్పాటు చేసిన బ్యాంకర్స్ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ బ్యాంకు రుణాలు ఇవ్వడంలో రైతులను ఎందుకు తిప్పించుకుంటున్నారని అడిగారు. ఇబ్బంది ఉంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఎట్టిపరిస్థితిలో కూడా క్రాఫ్‌లోన్ , ఇన్ పుట్ సబ్సిడి ఇవ్వడంలో జాప్యం చేయవద్దని తెలిపారు.

● క్రాప్ ఇన్సూరెన్స్ వచ్చిన బ్యాంకర్స్ ఇవ్వడం లేదంటున్నారు. విచారించాలని వ్యవసాయ అధి కారి సుచరితను ఆదేశించారు.

● 2013 - 14, 2015 - 16 సంవత్సరంలో ఎస్సీ, ఎస్టీ స్కీమ్‌ల గ్రౌండింగ్‌పై సమీక్షించారు. ఈ స్కీమ్ పొలిటికల్ అయిపోయిందన్నారు. కేవలం 28శాతమే గ్రౌండింగ్ అయ్యాయని, 70 శాతం గ్రౌండింగ్ కాలేదన్నారు. ఎంపీడీఓలు, బ్యాంకర్స్ కూర్చొనే అభ్యర్థుల ఎంపిక జరుగుతున్నప్పటికీ తప్పిదం ఎలా జరుగుతుందని ప్రశ్నించారు. 2011 - 12 సంవత్సరంలోని ఇన్ పుట్ సబ్సిడికి సంబంధించి యూసీలు ఇవ్వాలని అందుకు తగు చర్యలు తీసుకో వాలని వ్యవసాయ అధికారిని ఆదేశించారు.

● 23న బ్యాంకర్స్ సమావేశం

ఈ నెల 23న అన్ని బ్యాంకుల మేనేజర్లతో సాయంకాలం 6గంటలకు సమావేశం ఏర్పాటుచే యాలని ఎల్‌డీఎం ప్రభాకర్‌ను క లెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశం లోగా ప్రభుత్వ స్కీము అమలు, వాటి ఇబ్బందులపై నోట్ తయారు చేసుకోవాలని సంబంధిత అధికారులను, బ్యాంకర్స్‌ను ఆదేశించారు. కార్యక్రమంలో వ్యవసాయ అధికారి సుచరిత, ఆత్మపీడీ వృక్యానాయక్, సాంఘిక సంక్షేమశాఖ డీడీ విజ య్‌కుమార్, డీఆర్‌డీఓ జగదీశ్వర్ రెడ్డి, బ్యాంకు మేనేజర్లు పాల్గొన్నారు.

పండుగను ప్రశాంతంగా జరుపుకోవాలి

- శాంతి కమిటీ సమావేశంలో డీఎస్పీ భాస్కర్



సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ భాస్కర్, హాజరైన నాయకులు

మహబూబ్‌నగర్ క్రైం: పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని డీఎస్పీ భాస్కర్ అన్నారు. బుధవారం జిల్లాపోలీస్ కార్యాలయంలో రానున్న పర్వదినాలను దృష్టిలో ఉంచుకొని ఇరువర్గాల మతపెద్దలు, రాజకీయ నాయకులతో శాంతి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. పలువురు సలహాలు, సూచనలు అందించారు. ఈసందర్భంగా డీఎస్పీ భాస్కర్ మాట్లాడుతూ స్నేహ జీవనం తరువాత తరానికి ఆదర్శం కావాలని సూచించారు. కుల మతాలకు అతీతంగా కుటుంబ వాతావరణం నెలకొన్నప్పుడే విద్యవిజ్ఞానం అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. శాంతిభద్రతల పర్యవేక్షణ కోసం పోలీసులిచ్చే నిబంధనలను,ఆంక్షలను ప్రతిఒక్కరూ గౌరవించాలని సూచించారు. సీఐలు గిరి బాబు, వై. రామకృష్ణ, రాజు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

19న నేషనల్ అన్వేశిత్ ఎక్స్‌ఫర్‌మెంట్ స్కిల్ టెస్ట్

మహబూబ్‌నగర్ విద్యావిభాగం: విజ్ఞానశాస్త్రంపై అవగాహన పెంచేందుకు ఐఐటీ కాన్పూర్ ప్రొఫెసర్ హెచ్ సీ వర్మ ఆధ్వర్యంలో ఈనెల 19న నేషనల్ అన్వేశిత్ ఎక్స్ ఫర్‌మెంటల్ స్కిల్ టెస్ట్ - 2017 జిల్లా స్థాయిలో నిర్వహించనున్నట్లు సైన్స్‌ఫోరం ప్రధాన కార్యదర్శి టీఎన్ శ్రీధర్ తెలిపారు. విజ్ఞాన భారతి, పిల్లలమర్రి జిల్లా సైన్స్ ఫోరం సంయుక్త ఆధ్వర్యంలో టీఎస్ ఎస్‌ఏ మీటింగ్‌హాల్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రభుత్వ, లోకల్‌బాడి, ప్రైవేటు ఉన్నత పాఠశాల, జూనియర్ కళాశాల విద్యార్థులు ఈ నెల 17 సాయంత్రంలోగా దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. వివరాలకు 9490140477ను సంప్రదించాలని కోరారు.

'జీడీఎస్ రిపోర్టును అమలు చేయాలి'

పాలమూరు/ రాజేంద్రనగర్: సమస్యలు పరిష్కరించాలని బుధవారం తపాల ఉద్యోగులు సమ్మె బాట పట్టారు. పట్టణంలోని మెట్టుగడ్డ తపాల కార్యాలయం ముందు యూనియన్ నాయకులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తపాల ఉద్యోగులతో వెట్టిచాకిరి చేయించుకుంటున్నారని ఆ రోపించారు. జీడీఎస్ కమిటీ రిపోర్టును త్వరగా అమలు చేయాలన్నారు. సమ్మెలో బీపీఎంలు ఆర్.బాలస్వామి, మొగులయ్య,అబ్దుల్ ఆఫీజ్, యం.డి.మహమూద్, నరెందర్, మక్బుల్,రవీందర్‌రెడ్డి,పలువురు పాల్గొన్నారు.

సూపరింటెండెంట్ ఇంద్రసేనారెడ్డి మృతి

క్లాక్‌టవర్: డీవైఎస్‌డీఓలో సూపరింటెండెంట్‌గా పని చేస్తున్న ఇంద్రసేనారెడ్డి (56) గుండెపోటుతో బుధవారం మృతిచెందాడు. ఆయన కార్యాలయంకు వచ్చిన అనంతరం గుండెపోటు రావడం వల్ల హుటాహుటిన ఎస్వీఎస్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో తుదిశ్వాస విడిచారు. ఆయనకు భార్య విజయ, ఇద్దరు కుమారులున్నారు. విషయాన్ని తెలుసుకున్న కలెక్టర్ డి. రొనాల్డ్‌రోస్ శ్రీనివాసకాలనీలో మృతుడి ఇంటికి వెళ్లి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. కలెక్టర్ వెంట ఇన్ చార్జి డీఆర్‌ఓ వెంకటేశ్వర్లు తదితరులున్నారు.

ఏజెన్సీ ధ్రువపత్రాలు అందించాలి

● గిరిజన సంఘం రాష్ట్ర కార్యదర్శి ధర్మానాయక్


తహసీల్దార్‌కు ధ్రువపత్రం అందజేస్తున్న గిరిజన సంఘం నాయకులు

అమ్రాబాద్: ఏజెన్సీ ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలని గత నెల 19న సుప్రీం కోర్టు తీర్పు ఇచ్చిందని, ఏజెన్సీ మండలమైన అమ్రాబాద్‌లో వెంటనే అమలు చేసి ధ్రువపత్రాలు ఇవ్వాలని గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మానాయక్ అన్నారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో హైకోర్టు ఇచ్చిన తీర్పు కాపిని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హైకోర్టు ఉత్తర్వుల ఆధారంగా ఏజెన్సీ ధ్రువపత్రాలు అందించి ఈ ప్రాంతంలో నివసిస్తున్న గిరిజన తెగలకు అన్ని విధాలుగా న్యాయం చేయాలని కోరారు. అనంతరం తహసీల్దార్ మాట్లాడుతూ హైకోర్టు అనుమతిచ్చిన ఆధారంగా ఉన్నతాధికారులతో చర్చించి అర్హులైన వారికి ధ్రువపత్రాలు అందజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం నాయకులు శంకర్‌నాయక్ తదితరులు ఉన్నారు.

పత్తిపంటలో రైతులు సస్యరక్షణ చర్యలు పాటించాలి

● కేవీకే ప్రిన్సిపాల్, సైంటిస్టు డాక్టర్ ఎం. జగన్మోహన్‌రెడ్డి


పత్తి పంటలో తెగుళ్లను పరిశీలిస్తున్న కేవీకే శాస్త్రవేత్తలు, రైతులు

నాగర్‌కర్నూల్ వ్యవసాయం: సాధారణ వర్షాపాతం కురవడం వలన బెట్ట పరిస్థితిలో పత్తి పంటకు తెగుళ్ల ఎక్కువగా వచ్చే అవకాశం ఉందని, శాఖీయ దశ నుంచి గూడ, పూత దశలో పత్తి పంట ఉందన్నారు. ఈ దశలో రసం పీల్చే పురుగులైన పేనుబంక, తెల్లదోమ, తామర పురుగు ఆశించి పంటను తీవ్రంగా నష్టపరుస్తాయని కృషి విజ్ఞాన కేంద్రం ప్రిన్సిపాల్ సైంటిస్టు డాక్టర్ ఎం.జగన్మోహన్‌రెడ్డి అన్నారు. బుధవారం పొలెంలో పంటను పరిశీలించి రైతుల తప్పక సస్యరక్షణ చర్యలు చేపట్టాలని ఆయన తెలిపారు. బెట్ట పరిస్థితులు కల్పించినట్లయితే రసం పీల్చే పురుగుల ఉధృతి ఎక్కువవుతుందన్నారు. వాటి నివారణకు పిప్రోనిల్ 2మి.లీ లేదా డైఫె న్‌తుర్లాన్ 1.25 గ్రాములు లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలన్నారు. 45 రోజుల నుంచి గులాబీ రంగు పురుగు వచ్చే అవకాశం ఉన్నందున మొదటగా పూతకు వచ్చిన పత్తి చేనులో ఒక ఎకరాకు 8 చొప్పున లింగాకర్షక బుట్టలు ఏర్పాటు చేయాలన్నారు. వీటి ఉధృతి ఎక్కువగా ఉండి తెల్లరెక్క పురుగుల బుట్టలో పడినట్లయితే 5శాతం వేపగింజ కషాయం లేదా 5మిల్లీలీటర్ల నీటికి వేపనూనె, షాందోవిట్ జిగురు మందును కలిపి పిచికారి చేయాలని సూచించారు.

రైలు ఢీ కొని వృద్ధుడికి తీవ్ర గాయాలు


గాయపడిన రాంచంద్రారెడ్డి

మదనాపురం: వనపర్తి జిల్లా మదనాపురం మండలంలోని కొన్నూర్ గ్రామ సమీపంలో వృద్ధుడు పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొనడంతో కోమాలోకి వెళ్లాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొన్నూర్ గ్రామానికి చెందిన రాంచంద్రారెడ్డి (72)కి చెవులు సరి గా వినపడవు. బుధవారం తెల్లవారు జామున బహిర్భూమి నిమిత్తం పట్టాలు దాటుతుండగా రైలు ఢీ కొట్టడంతో ఎగిరి ముళ్ల పొదల్లో పడ్డాడు. గమనించిన స్థానికులు చికిత్స నిమిత్తం వనపర్తి జిల్లా కేంద్రానికి తరలించారు. సాయంత్రం పరిస్థితి విషయమించడంతో మహబూబ్‌నగర్ జిల్లా ఆస్పత్రికి తరలించారు.

ఉమ్మడి జిల్లాకు కృష్ణా నీటివాటాను తేల్చాలి

● నార్లాపూర్ నుంచి డిండీకి పంపే అర టీఎంసీ నీటిని ఆపాలి

● సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్


మాట్లాడుతున్న సీపీఎం వనపర్తి జిల్లా కార్యదర్శి

వనపర్తి టౌన్: ఉమ్మడి పాలమూరు జిల్లాకు కృష్ణానీటి వాటాను ప్రభుత్వం వెంటనే తేల్చాలని నార్లాపూర్ నుంచి డిండీకి పంపే అర టీఎంసీ నీటిని ఆపాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఎండీ. జబ్బార్ డిమాండ్ చేశారు. బుధవారం సీపీఎం జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బ్రిజేష్‌కుమార్ తీర్పును ప్రభుత్వం వెంటనే అమలు చేయాలని కోరారు. పాలమూరు, రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని రెండుగా విభజించి ఫేస్ 1 గా జూరాల నుంచి వచ్చిన ఉత్తర్వులను అమలు చేసి ఫేస్-2 శ్రీశైలం నుంచి చేపట్టిన పథకాన్ని కల్వకుర్తి లిఫ్టు ఇరిగేషన్‌లో భాగం చేయాలన్నారు. కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని కోరారు. నిర్వాసితులకు భూమికి భూమి, ఇళ్లిచ్చి ఇంటికొక ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జూరాలలో నీటి కేటాయింపు ప్రకారం 18 టీఎంసీలు నిలువ ఉండే విధంగా ప్రాజెక్టు ఎత్తు పెంచాలన్నా రు. జూరాల కుడికాల్వ గేట్లను ఎత్తుపెంచి 9 రోజుల్లో జిల్లాలో ఉన్న 8374 చిన్న చెరువులు, 574 పెద్ద చెరువులను నింపాలని కోరారు. కర్ణాటకలో అక్రమగా నిర్మిస్తున్న గిరిజా ప్రాజెక్టు ఆపేందుకు కర్ణాటక ప్రభుత్వంతో తెలంగాణ ప్రభుత్వం మాట్లాడి ఆపాలన్నారు. ఆర్‌డీఎస్ కింద 15.9 టీఎంసీల నీటితో 87 వేల వేల ఎకరాలకు నిరు ఇవ్వాలన్నారు. కానీ జూరాలలో 7 టీఎంసీలు ఆర్‌డీఎస్ 5 టీఎంసీ లు మాత్రమే నిల్వ ఉంచుతున్నారని పూర్తి స్థాయిలో నీటిని కేటాయించి అందివ్వాలని కోరారు. సమావేశంలో సీపీఎం జిల్లా నాయకులు పుట్ట ఆంజనేయులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

కమలేష్ చంద్ర కమిటీ నివేదికను అమలు చేయాలి

● ఏఐజీడీఎస్‌యూ డివిజన్ వర్కింగ్ ప్రెసిండెంట్ లక్ష్మీకాంత్


డిఆర్వోకు వినతిపత్రం ఇస్తున్న జీడీఎస్ ఉద్యోగులు

నాగర్‌కర్నూల్ టౌన్: గ్రామీణ్ డాక్ సేవక్(జీడీఎస్) ఉద్యోగుల పరిస్థితులు, వేతనాల పెంపు కోసం నియమించబడిన కమలేష్ చంద్ర కమిటీ నివేదికను వెంటనే అమలు చేయాలని ఆల్‌ఇండియా గ్రామీణ డాక్ సేవక్ యూనియన్ (ఏఐజీడీఎస్‌యు) వనపర్తి డివిజన్ వర్కింగ్ ప్రెసిడెంట్ జి.లక్ష్మీకాంత్ డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని తపాలా కార్యాలయంలో గ్రామీణ తపాల ఉద్యోగుల నిరవధిక సమ్మెను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కమలేష్ చంద్ర కమిటీ నివేదిక కేంద్ర ప్రభుత్వానికి అందజేసి 9 నెలలు గడుస్తున్నా నేటికి అమలు చేయకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామీణ తపాలా ఉద్యోగులకు 8 గంటల పనిని కల్పించి సివిల్ సర్వెంట్ల హోదా ఇవ్వాలని ఢిల్లీ, మద్రాసు కోర్టుల ఇచ్చిన తీర్పులను అమలు పరుచాలని, పెన్షన్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. అనంతరం తపాలా కార్యాలయం నుండి ర్యాలీగా వెళ్ళి డీఆర్‌ఓకు వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏఐజీడీఎస్‌యు డివిజన్ కార్యదర్శి శంకరయ్య, నాయకులు రవి, పరమేశ్వర్, రాము, పురుశోత్తంరెడ్డి, బాలాజీ, వెంకటయ్య, రాజెందర్‌రెడ్డి, చిన్నయ్య, పుష్పగిరి, సునిత, నాగేంద్రం, రాధ, రమాదేవి, ఆంజనేయులు, ప్రభావతి, శ్రీలత, జయంతి, వీరన్న తదితరులు పాల్గొన్నారు.

ఆర్భాటాలే తప్ప అభివృద్ధి శూన్యం

● అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ

బల్మూర్: తెలంగాణ ప్రజల ఆకాంక్షను తెలుసుకొని సోనియా గాంధీ తెలంగాణను ఇచ్చిందని, రాష్ట్రం ఏర్పడిన తరువాత ఆర్భాటం తప్ప అభివృద్ధి లేదని అచ్చంపేట మాజీ ఎమ్మెల్యే డాక్టర్ వంశీకృష్ణ అన్నారు. ఆయన బుధవారం మండలంలోని కొత్తపల్లి గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ ఆధ్వర్యంలో కేఎల్ఐ కాలువలు తీయడం జరిగిందని గుర్తు చేశారు. కాలువలు కాంగ్రెస్ హయాంలో తవ్వితే ఇప్పుడు ఎమ్మెల్యే గొప్పలు చెప్పుకుంటున్నారని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఏమాత్రం పట్టించుకోవడం లేదన్నా రు. ప్రజా వ్యతిరేక పాలన సాగిస్తున్న ముఖ్యమంత్రికి ప్రజలు బుద్దిచెబుతారని తెలిపారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ విజయం సాధిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి జంగయ్య, మాజీ సింగిల్‌విండో ఛైర్మన్ విష్ణుమూర్తి, సుధాకర్‌గౌడ్, నిరంజన్‌గౌడ్, లక్ష్మయ్య, మురళి ఉన్నారు.

ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలి

● బీసీ స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నాగర్ కర్నూల్ జిల్లా అధ్యక్షుడు


మాట్లాడుతున్న అరవిందాచారి

నాగర్‌కర్నూల్ అర్బన్: తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం త్వరలో డీఎస్సీ వేసి ఉపాధ్యాయ నియామకాలు చేపట్టాలని నాగర్‌కర్నూల్ జిల్లా బీసీ స్టూడెంట్స్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డి. అరవిందాచారి డిమాండ్ చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథిగృహంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పించేందుకు త్వరలోనే టీచర్ పోస్టుల భర్తీపై స్పష్టత ఇవ్వాలన్నారు. నియామకాలకు సంబంధించిన నోటిఫికేషన్‌ను విడుదల చేస్తూ పూర్తి స్థాయిలో ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చేసి ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలుపుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కార్తీక్, సురేందర్, సురేష్, తిరుపతి, సంజయ్, శివశంకర్ తదితరులున్నారు.

కారు ఢీకొన్న ఘటనలో యువతి మృతి

వడ్డేపల్లి: మండల కేంద్రమైన శాంతినగర్‌లో మంగళవారం కారు ఢీకొని యువతి తీవ్రంగా గాయపడడంతో బాధితురాలిని కర్నూలు ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందినట్లు ఎస్ఐ మహేందర్ తెలిపారు. ఏ.బూడిదపాడు గ్రామానికి చెందిన నిర్మ ల (22) ఈ ఘటనలో మృతి చెందిందనన్నారు. ఈ సంఘటనకు కారణమైన కారు యజమాని ప్రభాకర్‌రెడ్డి, గుమా స్తా వీరేషపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

పట్టుబడ్డ బియ్యం కేసులో ఆరుగురు అరెస్టు

వడ్డేపల్లి: మండల కేంద్రమైన శాంతినగర్‌కు చెందిన బియ్యం వ్యాపారస్తుల గత వారం రోజుల క్రితం అలంపూర్ చౌరస్తాలో ఉన్న రైస్‌మిల్లుకు అక్రమంగా బియ్యంను తరలిస్తుండగా పట్టుబడిన విషయం పాఠకులకు తెలిసిందే. ఈ ఘటనకు పాల్పడ్డ చక్రి, అరవింద్‌కుమార్, నాగేశ్వరయ్య, పల్లన్నగౌడ్, హుసేన్, అస్లాంలను అరెస్టు చేసి బుధవారం రిమాండుకు పంపినట్లు ఎస్ఐ తెలిపారు. అక్రమంగా బియ్యం రవాణాకు పాల్పడితే చర్యలు తప్పవని ఎస్ఐ మహేందర్ తెలిపారు.

సినిమా గ్రేడ్

వెంకటరమణ: లై
దేవి : జయ జానకి నాయక
రాఘవేంద్ర : నేనేరాజు నేనేమంత్రి
శ్రీనివాస : ఫిదా

● ఇంటర్వ్యూ

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు

● ఈవో పీఆర్‌డీ రమేష్‌కుమార్



మిడ్జిల్ : మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలను అభివృద్ధి పర్చేందుకు చర్యలు చేపడుతున్నామని ఈవోపీఆర్‌డీ రమేష్‌కుమార్ తెలిపారు. 14వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా గ్రామాల్లోని ప్రజలకు అవసరమయ్యే పనులను చేపట్టడం జరుగుతుందని వివరించారు. గ్రామాల్లోని ప్రతిఒక్కరు ఇంకుడుగుంతలు, మరుగుదొడ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసుకోవాలని బుధవారం 'ఆంధ్రజ్యోతి'కిచ్చిన ఇంటర్వ్యూలో ఆయన వివరించారు.

గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఎలాంటి చర్యలు చేపడుతున్నారు.?

14వ ఆర్థిక సంఘం ద్వారా వచ్చిన నిధులతో ప్రజలకు ఉపయోగపడే పనులను చేపడుతున్నాం. వచ్చిన నిధులలో 30 శాతం పంచాయతీల విద్యుత్ బకాయిలకు చెల్లించడం జరిగింది. గ్రామజ్యోతి యాక్షన్ ప్లాన్‌లో చేపట్టిన తీర్మానం ప్రకారం ఆయా గ్రామాల్లోని నిధులను ఖర్చుపెట్టి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతుంది.

మండలానికి 14వ ఆర్థిక సంఘం నిధులు ఎన్ని వచ్చాయి.?

మొత్తం 18 గ్రామ పంచాయతీలకు గాను రూ.54లక్షల 9వేల 340ల నిధులు విడుదలైనాయి.

ఇంటిపన్నుల వసూళ్లు పూర్తి మొత్తంలో చెల్లించిన గ్రామాలు ఏవి.?

మండలంలోని కంచనపల్లి, సింగందొడ్డి, మల్లాపూర్, వస్పుల గ్రామాలకు చెందిన ప్రజలు ఇంటి పన్నులను పూర్తి స్థాయిలో చెల్లించారు. మిగతా గ్రామాల్లో 75 శాతం మేర ఇంటి పన్నులను వసూళ్లు చేపట్టడం జరిగింది.

గ్రామ పంచాయతీలకు ఇచ్చిన ట్రైసైకిళ్లు వృథాగా ఉన్నాయి.?

డంపింగ్ యార్డులు పూర్తిచేసిన గ్రామాల్లో ట్రైసైకిళ్ల ద్వారా చెత్త సేకరణ చేపట్టడం జరుగుతోంది. సింగందొడ్డి, బైరంపల్లి, మల్లాపూర్ గ్రామాల్లో ట్రైసైకిళ్ల ద్వారా చెత్త సేకరణ చేపడుతున్నాం. మిగతా గ్రామాల్లో డంపింగ్ యార్డులు పూర్తిచేసి ట్రైసైకిళ్లను వినియోగిస్తాం.

అన్నను చంపిన తమ్ముడు..?

● మిడ్జిల్ పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు
● నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలంలో మృతదేహం లభ్యం
● ఘటనా స్థలాన్ని పరిశీలించిన పోలీసులు

మిడ్జిల్: వ్యవసాయ పొలం వద్ద జరిగిన చిన్నపాటి ఘర్షణ ఓ వ్యక్తి మృతికి కారణమైనట్లు గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. మిడ్జిల్ మండలంలోని కొత్తూర్ గ్రామానికి చెందిన మోక్తాల ఆంజనేయులు(40) ఈనెల 14 ఇంటి నుంచి రాత్రి 10గంటల సమయంలో వ్యవసాయ పొలం వద్దకు వెళ్లి వస్తానని చెప్పి ఇంటికి రాకపోవడంతో ఆంజనేయులు భార్య పద్మ మంగళవారం మిడ్జిల్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఎస్సై ఆవుల సైదులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టారు. నాగర్‌కర్నూల్ జిల్లా తాడూర్ మండలంలోని పాపగల్ గ్రామ శివారులోని దుందుబివాగులో ఆంజనేయులు శవం ఉన్నట్లు మిడ్జిల్ పోలీసులు కనుక్కున్నారు. వెంటనే ఘటనా స్థలానికి ఎస్సై సైదులు సిబ్బందితో చేరుకొని జిల్లా అధికారులతో పాటు, తాడూర్ పోలీసులకు సమాచారం అందించారు. గ్రామస్థుల సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.. ఆంజనేయులుకు, అతని తమ్ముడు శ్రీశైలంకు గత సంవత్సర కాలంగా ఘర్షణలు ఉండేవని తెలిపారు. ఆంజనేయులును శ్రీశైలం హతమార్చి ఉంటాడని గ్రామస్థులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. శ్రీశైలం పోలీసులకు లొంగిపోయినట్లు వారు తెలిపారు.



నాగర్‌కర్నూల్ జిల్లా పాపగల్ శివారులో ఆంజనేయులు మృతదేహం (అంతర చిత్రంలో) ఆంజనేయులు(పాతచిత్రం)

ఘటనా స్థలాన్ని జడ్చర్ల సీఐ రవీందర్‌రెడ్డి పరిశీలించారు. మృతుడి వివరాలను సేకరించి గ్రామంలో అతని తీరును ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఘటనా స్థలానికి భార్య పద్మతో పాటు, అతని తల్లి భీమమ్మ, గ్రామస్థులు పెద్ద ఎత్తున చేరుకున్నారు. ప్రస్తుతం అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేసుకున్నామని, పోస్టుమార్టం రిపోర్టు ఆధారంగా తదుపరి చర్యలు చేపడుతామని ఎస్సై విలేకరులకు తెలిపారు. ఘటనా స్థలాన్ని కొత్తూర్ సర్పంచ్ కృష్ణయ్య, ఏఎస్సై నరేందర్, హెడ్‌కానిస్టేబుల్ లక్ష్మారెడ్డి, తాడూర్ హెడ్‌కానిస్టేబుల్ రేనయ్య, సిబ్బంది శంకర్, విష్ణువర్ధన్ గౌడ్, అంజి తదితరులు పరిశీలించారు.

అన్నివర్గాలకు అండగా టీమాస్ ఫోరం

● సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్
● జడ్చర్లలో అంగన్X వాడీ కార్యకర్తల సర్వసభ్య సమావేశం

జడ్చర్ల : సబ్బండవర్గాల సమస్యల పరిష్కారం కోసం టీమాస్ ఫోరం ఏర్పడిందని సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్ అన్నారు. జడ్చర్ల ఐసీడీఎస్ కార్యాలయ ఆవరణలో బుధవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో ఆయన పాల్గొని, మాట్లాడారు. దళిత, గిరిజన, కార్మిక, బలహీన వర్గాల సమస్యలు పరిష్కారం చేసే దిశగా ఫోరం పోరాటం చేస్తుందన్నారు. అంగన్‌వాడీలకు ఉద్యోగభద్రత, జీఓ నెంబరు 14 రద్దు, కేంద్రాల విలీనం, వేధింపులు తదితర అంశాలపై ఫోరంలో చర్చిస్తామని తెలిపారు. ఈనెల 20న టీమాస్ ఆవిర్భావ ఫోరం సదస్సును నిర్వహించనున్నామని, కార్యక్రమానికి రాష్ట్ర కన్వీనర్లు గద్దర్, విమలక్క, తమ్మినేని వీరభద్రం, కంచెఐలయ్యతో పాటు, ప్రొఫెసర్లు, మేధావులు, సామాజిక సంఘాల రాష్ట్ర నాయకులు హాజరవుతారని వివరించారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తల యూనియన్ అధ్యక్షులు అంజనమ్మ, సరోజ, గౌరి, సునీత, అనిత, అలివేలు, మల్లీశ్వరి, నాగమణి, సత్యమ్మ, గౌసియాబేగం తదితరులు పాల్గొన్నారు.



జడ్చర్లలో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు దీప్లానాయక్

'గ్యాస్ ఏజెన్సీలో పనిచేసే కార్మికులకు ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలి'

జడ్చర్ల: గ్యాస్ ఏజెన్సీలలో పనిచేసే కార్మికులకు ఈఎస్‌ఐ, పీఎఫ్ సౌకర్యం కల్పించాలని తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్‌గౌడ్ డిమాండ్ చేశారు. జడ్చర్లలోని వేంకటేశ్వరగ్యాస్ ఏజెన్సీ నిర్వాహకుడు డెలివరీ బాయ్స్‌పై చేపడుతున్న దౌర్జన్యంపై లేబర్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశామని ఆయన వివరించారు. బుధవారం జడ్చర్లలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వెంకటేశ్వర గ్యాస్ ఏజెన్సీలో పనిచేస్తున్న కార్మికులు తమకు నెలసరి వేతనాలు ఇవ్వాలని అడిగితే ఓచర్స్‌పై సంతకాలు పెట్టాలంటూ నిర్వాహకుడు దౌర్జన్యం చేస్తున్నాడని ఆరోపించారు. తమ విన్నపానికి స్పందించిన లేబర్ కమిషనర్ త్వరలోనే డిస్ట్రిబ్యూటర్‌లు, డెలివరీ బాయ్స్‌తో సమావేశం ఏర్పాటుచేసి, సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటానని హామీనిచ్చారని తెలిపారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు భీమయ్య, నర్సిములు, రవీందర్, ఫహీం, మక్బూల్, బాలకృష్ణ, సులేమాన్, మహేశ్, అంబీశ్వర్, రమేశ్, శ్రీనివాస్ తదితరులు న్నారు.



లేబర్ కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తున్న కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు, జడ్చర్లకు చెందిన డెలివరీ బాయ్స్

పాఠశాలల తనిఖీ

జడ్చర్ల: మండలంలోని పలు పాఠశాలలను బుధవారం ఏఎంఓ హేమచంద్రుడు తనిఖీ చేశారు. జడ్చర్లలోని జడ్పీహెచ్‌ఎస్, గొల్లపల్లి జడ్పీహెచ్‌ఎస్, జడ్చర్లలోని ప్రాథమిక పాఠశాలతో పాటు, పలు పాఠశాలలను ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయుల బోధనా తీరుతో పాటు, విద్యార్థుల సామర్థ్యాన్ని పరీక్షించారు. అదేవిధంగా, రిజిష్టర్లు, రికార్డులు, ఉపాధ్యాయుల హాజరుపట్టికను పరిశీలించారు.

నేడు మంత్రి రాక

బాలానగర్: మండలంలోని వీరన్నపల్లి, మాచారం గ్రామాల్లో నిర్వహించనున్న ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో పాల్గొనేందుకు మంత్రి లక్ష్మారెడ్డి రానున్నారని టీఆర్‌ఎస్ జిల్లా యువత ఉపాధ్యక్షుడు వెంకటాచారి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.

మీజిల్స్ రుబెల్లాపై అవగాహన ర్యాలీ

రాజాపూర్: మీజిల్స్ రుబెల్లా వ్యాధిని టీకాలు వేయడం ద్వారానే నిర్మూలించవచ్చని జడ్పీటీసీల సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి తెలిపారు. బుధవారం ఆయన మీజిల్స్ రుబెల్లా అవగాహన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో రాజాపూర్ పీహెచ్X సీ డాక్టర్ జావిద్‌హుస్సేX , ఏఎX ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు. అదేవిధంగా బాలికలు, బాలురు ఉన్నత పాఠశాలలతో పాటు, పీఎస్ పాఠశాలల్లో మీజిల్స్ రుబెల్లాపై విద్యార్థులకు, తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ నర్సింములు, బచ్చిరెడ్డి, శ్రీనివాసులు, రాంగోపాల్, సత్తయ్య, హెచ్X ఎం మాణిక్యప్రభు తదితరులు పాల్గొన్నారు.

'టీకాలు వేయించుకోవాలి'

మిడ్జిల్: గ్రామాల్లోని చిన్నారులందరికి మీజిల్స్, రుబెల్లా టీకాలు తప్పనిసరిగా వేయించాలని మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు శశికాంత్ తెలిపారు. బుధవారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులతో కలిసి వైద్య సిబ్బంది మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి, ప్రజలకు టీకాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు, హెల్త్ సూపర్‌వైజర్ వెంకటేష్, నాయకులు అల్వాల్‌రెడ్డి, వైద్య సిబ్బంది గీత, జంగయ్యతో పాటు, కళాశాల అధ్యాపక బృందం ఉన్నారు.

'తపాలా ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలి'

నవాబ్‌పేట: తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ తపాలా ఉద్యోగులు బుధవారం మండల కేంద్రంలో ధర్నా నిర్వహించారు. ధర్నానుద్దేశించి సంఘం నాయకుడు ఆంజనేయులు మాట్లాడారు. ఏఐజీడీఎస్‌యూ సూచించిన సవరణలతో సహా జీడీఎస్ కమిటీ రిపోర్టు అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో ఉద్యోగులు సతీష్‌కుమార్, కురుమూర్తి, రాంమోహX తదితరులున్నారు.

దళితపోషణ్ ముక్తిమంచ్ జాతీయ సమావేశాల పోస్టర్ విడుదల

జడ్చర్ల: దళిత పోషణ్ ముక్తిమంచ్ జాతీయ సమావేశాల పోస్టర్‌ను బుధవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కేవీపీఎస్ నాయకులు విడుదల చేశారు. ఈనెల 27, 28 తేదీల్లో హైదరాబాద్‌లో జరిగే జాతీయ సమావేశాలలో 'రాజ్యాంగం-సామాజిక న్యాయం' అనే అంశంపై జాతీయ సదస్సు జరుగుతుందని కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి జగన్ తెలిపారు. జాతీయ సమావేశాలకు దళిత, సామాజికవర్గ ప్రజలు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. కార్యక్రమంలో నాగరాజు, సిరిగిరి వెంకటేశ్, రామాంజీ, గద్ద శ్రీను, బాలయ్య, నరసింహ, వెంకటయ్య, సాయిలు పాల్గొన్నారు.

ఇసుక డంపుల పరిశీలన

మిడ్జిల్: మండల కేంద్రంలోని కొత్తూర్‌కు వెళ్లే దారిలో పలు చోట్ల నిల్వ చేసిన ఇసుక డంపులను తహసీల్దార్ పాండునాయక్ బుధవారం పరిశీలించారు. ఎంజీకేఎల్ఐ పనులకు ఇసుకను వాడుకునేందుకు మండల కేంద్రంలో డంపు చేసినట్లు కేఎల్ఐ గుత్తేదారులు తహసీల్దార్‌కు వివరించారు. తహసీల్దార్ వెంట ఆర్ఐ రాధాకృష్ణ, హెడ్‌కానిస్టేబుల్ ముజీబ్‌రహేమాన్‌తో పాటు, కేఎల్ఐ గుత్తేదారులు ఉన్నారు.

పాలమూరు ఇసుక ఆన్X లైన్X ప్రారంభం

రాజాపూర్: జిల్లాలో అధికార యంత్రాంగం కొత్తగా తీసుకు వచ్చిన పాలమూరు ఇసుక గురించి బుధవారం తహసీల్దార్ నర్సింగ్‌రావు స్థానిక ప్రజాప్రతినిధులకు, గృహ నిర్మాణస్తులకు వాణిజ్య అవసరాలకు ఇసుకను సరఫరా చేస్తున్న వారికి వివరించారు. (డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.పీఏఎల్ఏఎంఓఓఆర్ఎస్ఏఎX డీ.సీఓఎం)అనే ప్రత్యేక వెబ్‌సైట్‌లో డబ్బులు చెల్లించి ఇంటి వద్దకే ఇసుక వచ్చే విధంగా విధానం రూపకల్పన చేసినట్లు ఆయన తెలిపారు.

ఘనంగా బోనాల పండుగ

నవాబ్‌పేట: మండల కేంద్రంతో పాటు, యన్మనగండ్ల, రుక్కంపల్లి గ్రామాలకు చెందిన మహిళలు యన్మనగండ్లలోని చౌడమ్మకు బోనాల పండుగ నిర్వహించారు. బోనమెత్తిన మహిళలు అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. పోచమ్మ, చౌడమ్మ దేవతలకు బోనాలు చేయడంతో పండుగ వాతావరణం నెలకొంది. ఉత్సవాలను సర్పంచ్X జరీనారవూఫ్‌షరీఫ్, ఎంపీటీసీ శేఖరయ్య, ఉప సర్పంచ్X రఘువీర్, ఆశన్న, జంగయ్య, హన్మంతు తదితరులు పర్యవేక్షించారు.

జడ్చర్లలో : మండలంలోని గంగాపురం గ్రామంలో వల్లబ్‌దాస్ గౌడ సంఘం ఆధ్వర్యంలో బుధవారం మైసమ్మ దేవత బోనాలను ఘనంగా నిర్వహించారు. గ్రామంలోని మైసమ్మ దేవాలయంలో గౌడ సంఘం సభ్యులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. బోనమెత్తిన మహిళలు ఊరేగింపుగా వెళ్లి, అమ్మవారికి బోనాలను సమర్పించారు. కార్యక్రమంలో సంఘం సభ్యులు కేశవ్‌గౌడ్, జీవన్ గౌడ్, రంగయ్యగౌడ్, రాజుగౌడ్, సుభాష్‌గౌడ్, శేఖర్‌గౌడ్, నరేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రుబెల్లా పంపిణీని విజయవంతం చేద్దాం

అడ్డాకుల: రుబెల్లా వాక్సినేషన్ పంపిణీ కార్యక్రమాన్ని విజయవంతం చేద్దామని తహసీల్దార్ కళ్యాణి అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ప్రజలను చైతన్యం చేస్తూ భారీ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో నర్సింగరావు, డాక్టర్ ఝాన్సీ రాణితో పాటు కళాశాల, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

'డాక్టర్ డిప్యుటేషన్ రద్దు చేయాలి'

చిన్నచింతకుంట: మండల కేంద్రంలోని స్థానిక ఆసుపత్రిలో విధులను నిర్వహిస్తున్న డాక్టర్ సంధ్యారాణిని డిప్యూటేషన్ పై మహబూబ్‌నగర్ పంపించడం సరైంది కాదని బీజేపీ జిల్లా నాయకులు కుర్వరమేష్, మండల నాయకులు అంజన్న, వెంకటేష్ బుధవారం సంయుక్త ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రంలో విధులను నిర్వహిస్తున్న డాక్టర్‌ను తక్షణం జిల్లా ఉన్నతాధికారులు డిప్యూటేషన్ పై పంపించడంలో అంతర్యం ఏంటని ప్రశ్నించారు. గతంలో నెలకొన్న అనేక సమస్యల కారణంగా ఎంతో మంది గర్భిణులు ఇబ్బందులు ఎదుర్కొన్నారని డాక్టర్ సంధ్యారాణి వచ్చినప్పటి నుంచి మెరుగైన వైద్యం అందుతుందని వారు తెలిపారు. లేని పక్షంలో బీజేపీ ఆధ్వర్యంలో ఆందోళన చేస్తామన్నారు.

పంపిణీకి నోచుకోని జింక్



వ్యవసాయ శాఖ కార్యాలయంలో నిల్వ ఉన్న జింక్ బస్తాలు

భూత్పూర్: ఖరీఫ్‌సాగులో రైతులకు సబ్సిడీపై అందించేందుకు ప్రభుత్వం వ్యవసాయశాఖ కార్యాలయాలకు జింక్ పంపిణీ చేసింది. భూత్పూర్ మండలానికి దాదాపు 3 టన్నుల జింక్ వచ్చింది. అధికారులు పై నుంచి ధరలు రాలేవని దాదాపు 20 రోజుల నుంచి జింక్ పంపిణీ చేయకుండా కార్యాలయానికే పరిమితం చేశారు. బుధవారం జింక్‌కు సంబంధించిన వివరాలు వెల్లడిస్తారని సంబంధిత శాఖ ఏఓను వివరణ కోరగా 10, 5 కేజీల బస్తాల్లో ఉన్న జింక్ పంపిణీకి సిద్ధంగా ఉందని, 1 కేజీ జింక్ 25 రూపాయల చొప్పున అమ్ముతున్నట్లు వ్యవసాయశాఖ అధికారి ఫనీషా తెలిపారు. గత 20 రోజుల నుంచి జింక్‌కు సంబంధించిన ధరలు రాకపోవడంతో రైతులకు పంపిణీ చేయలేకపోయామని ఆమె వివరించారు. సౌడు నేలల్లో ఈ జింక్ బాగా పనిచేస్తుందని, ముఖ్యంగా వరి సాగు చేసుకునే భూముల్లో జింక్ వాడుకోవాల్సి ఉంటుందని ఏఓ తెలిపారు. జింక్ అవసరం ఉన్న రైతులు భూత్పూర్ వ్యవసాయశాఖ కార్యాలయాన్ని సందర్శించాలని సూచించారు.

ముచ్చింతల గ్రామంలో వైద్య శిబిరం

చిన్నచింతకుంట: మండలంలోని ముచ్చింతల గ్రామంలో బుధవారం పుష్పగిరి కంటి ఆసుపత్రి హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఇందులో 100 మందికి కంటి పరీక్షలు నిర్వహించారు. అవసరమున్న వారికి ఆపరేషన్లు నిర్వహించనున్నట్లు వైద్యుడు చంద్రం, కర్ణాకర్ తెలిపారు.

వినాయక ఉత్సవ కమిటీ ఏర్పాటు

భూత్పూర్: మండల కేంద్రంలో వినాయక ఉత్సవ కమిటీని బుధవారం ఏర్పాటు చేశారు. అధ్యక్షుడిగా అనుప రఘు, ఉపాధ్యక్షులుగా సాయిరాంగౌడ్, శరత్ గౌడ్, కోశాధికారిగా రఘు, ప్రధాన కార్యదర్శి సాగర్‌రావు, శ్రీకాంత్ , కార్యదర్శులుగా గొడుగు వేణు, గోవర్ధన్ యాదవ్, మదుసుదన్ రావు, భీంరాజ్, ప్రచార కార్యదర్శులుగా కులగొండ్ల శివ, సురేష్‌యాదవ్‌లు ఎంపికయ్యారు. ఎంపికైన కమి టీ అధ్యక్షుడు రఘు మాట్లాడుతూ శాంతియుతంగా, భక్తి శ్రద్ధలతో, అందరి సహకారంతో చవితి వేడుకలను నిర్వహిస్తామన్నారు.

'వడ్డెరలను ఎస్‌టీ జాబితాలో చేర్చాలి'

అడ్డాకుల: వడ్డెర కులస్థులను ఎస్‌టీ జాబితాలో చేర్చాలని ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి అలకుంట సత్యనారాయణ డిమాండ్ చేశారు. బుధవారం అడ్డాకుల మండల కేంద్రంలో సంఘం ముఖ్య నాయకులు సమావేశమై ప్రభుత్వంపై ఒత్తిడి చేయడానికి కార్యాచరణ రూపొందించారు. కులవృత్తికి రోజు రోజు ప్రాధాన్యత తగ్గుతుందని ఇది గ్రహించి ప్రభుత్వం వడ్డెర కులానికి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాజు, రఘుపతి, పెద్ద కొండన్న, రాములు, రవీందర్, శ్రీనివాసులు, కృష్ణయ్య, నాగరాజు, కురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

సేవలకు వందనం..!

- అడ్డాకుల మండలానికి అవార్డు పంట
- ఉత్తమ సేవలకు ఎస్సై, ఎంపీడీఓ, ఏపీఎంలకు దక్కిన గౌరవం



అవార్డు అందుకుంటున్న ఎస్సై శ్రీనివాస్

అడ్డాకుల: 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రభుత్వం అందజేసిన అవార్డుల్లో అడ్డాకుల మండలానికి ఐదు పురస్కారాలు లభించాయి. విధి నిర్వాహణలో అంకిత భావంతో పని చేసిన అధికారులకు, హరితహారంలో భాగస్వామ్యమై పచ్చదనం పెంపొందించడానికి కృషి చేసిన గ్రామ పంచాయతీలకు, సంస్థలకు ప్రభుత్వం పురస్కారాలు అందజేసింది. ఇందులో 5 పురస్కారాలు మండలానికి రావడం విశేషం. వ్యక్తిగత విభాగంలో అంకిత భావంతో పని చేసిన అడ్డాకుల ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ (ప్రస్తుతం భూత్పూర్ ఎస్సై) ఎంపీడీఓ నర్సింగారావు, ఏపీఎం సుధీర్‌కుమార్‌లు అవార్డులు పొందారు. 2016 సంవత్సరంలో హరితహారంలో మొక్కలు నాటే కార్యక్రమం విజయవంతంగా పూర్తి చేసినందుకు గాను పొన్నకల్ గ్రామ పంచాయతీకి అవార్డుతో పాటు రూ. 2 లక్షల నగదు పురస్కారం లభించింది. వేముల శివారులో గల కోజెంట్ గ్లాస్ కంపెనీ వారు చెట్లను పెంచి, సంరక్షిస్తుండడంతో అవార్డు దక్కింది. వీరంతా మంగళవారం జిల్లాకేంద్రంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవం వేడుకల్లో మంత్రి లక్ష్మారెడ్డి చేతుల మీదుగా ప్రశంసా పత్రాలు అందుకున్నారు. కాగా అవార్డులు పొందిన వారిని పలువురు అభినందించారు.

బాధ్యత పెరిగింది

పోలీసు శాఖలో సేవలను గుర్తించి అవార్డుకు ఎంపిక చేయడం ఆనందంగా ఉంది. ఈ అవార్డు విధి నిర్వాహణలో మరింత బాధ్యత పెంచింది. అడ్డాకుల ప్రజాసహకారంతోనే చక్కటి సేవలు అందించగలిగాం.

– శ్రీనివాస్‌గౌడ్ ఎస్సై

మండల ప్రజలకు దక్కిన గౌరవం

ప్రజల సహకారం ఉంటేనే మంచి సేవలు అందించగలుగుతాం. అవార్డు రావడమనేది ఉమ్మడి అడ్డాకుల మండలానికి దక్కిన గౌరవంగా భావిస్తున్నా.

–ఎంపీడీవో నర్సింగారావు

రెట్టించిన ఉత్సాహంతో పని చేస్తా

ప్రభుత్వం ద్వారా అవార్డు అందుకోవడం సంతోషాన్ని కలిగించింది. ఇంకా రెట్టించిన ఉత్సాహంతో పని చేసి మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి కృషి చేస్తా.

– సుధీర్‌కుమార్, ఏపీఎం

గ్రామానికి అవార్డు రావడం సంతోషం

గత ఏడాది ఊరిలో సర్కారు చెప్పినని మొక్కలు నాటాం. దీంతో అవార్డు, నగదు బహుమతి ఇచ్చారు. చాలా సంతోషంగా ఉంది. ఈ ఏడాది సైతం మొక్కలు నాటుతున్నాం.

– గోవిందమ్మ, సర్పంచ్, పొన్నకల్

ఘనంగా శ్రీకృష్ణాష్టమి వేడుకలు

భూత్పూర్: మండలంలోని అమిస్తాపూర్ గ్రామంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో బుధవారం శ్రీకృష్ణజన్మాష్టమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఉత్సవ విగ్రహాలను గ్రామం మొత్తం ఊరేగింపు నిర్వహించారు. అనంతరం ఉట్లు కొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. అంతకుముందు మధ్యాహ్నం స్థానిక ఆంజనేయస్వామి దేవాలయం ఆవరణలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో శ్రీ కృష్ణ యాదవ సంఘం నాయకులు, గ్రామస్థులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న భక్తులు

'నీటి బిల్లులను వెంటనే చెల్లించాలి'

భూత్పూర్: మండలంలోని గ్రామీణ ప్రాంతాల్లో నీటి సరఫరా చేసిన బిల్లులు వెంటనే అందించాలని మండల ఉపసర్పంచుల సంఘం అధ్యక్షుడు నర్సింహరెడ్డి కోరారు. గత రెండేళ్ల నుంచి తీవ్ర తాగునీటి ఎద్దడి నివారణకు గాను నీటి సౌకర్యార్థం ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా చేశామని, రెండేళ్లు అవుతున్నా అధికారులు సరఫరా చేసిన నీటి బిల్లులు, నీటి బోర్ల బిల్లులు కూడా రావడం లేదని ఆరోపించారు. బుధవారం స్థానిక విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. గత 2016 జూన్ మాసం నుంచి సెప్టెంబర్ 30 వరకు గ్రామాల్లో తాగునీటి ఎద్దడి నివారణకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశామని, అదే విధంగా మార్చి 2017 నుంచి నేటి వరకు నీటి సరఫరాను చేస్తున్నామని రెండేళ్లు గడుస్తున్నా.. మండల, జిల్లాస్థాయి అధికారులు ఎవరూ స్పందించడం లేదన్నారు. రావల్సిన బిల్లు లక్షల్లో ఉందని, ఇటు లీజు బోర్ల బిల్లులు, అటు ట్రాక్టర్ల ద్వారా గ్రామీణ ప్రాంతాల ప్రజలకు నీటి సరఫరా చేశామని అధికారులు గతంలో బిల్లులు ఇస్తామని చెప్పి ముఖం చాటేశారని నర్సింహరెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. అయితే ఈ విషయంలో మూడు సార్లు జిల్లా కేంద్రంలో ప్రజావాణిలో ఫిర్యాదు చేస్తే స్పందించిన కలెక్టర్ సంబంధిత ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ అధికారులకు బిల్లులకు సంబంధించిన పనిని పూర్తి చేయాలని ఆదేశించినా అధికారులు ఎవరూ స్పందించడం లేదన్నారు. దాదాపు మండలంలోని పోతులమడుగు, వెల్కిచర్ల, భూత్పూర్, మద్దిగట్ల, కొత్తమొల్గర, కప్పెట, కర్వెన గ్రామాలలో నీటి ఎద్దడి నివారణ కోసం ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేశామని బిల్లులను వెంటనే అందివ్వాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఆందోళన కార్యక్రమాలు చేస్తామన్నారు. సమావేశంలో సంఘం కార్యదర్శి వెంకటయ్యగౌడ్, కిష్టయ్య పాల్గొన్నారు.




మాట్లాడుతున్న సంఘం నాయకులు

మినీ ఇంటర్వ్యూ

రూబెల్లా వ్యాక్సిన్ వందశాతం పంపిణీ చేస్తాం

- వైద్యాధికారిణి ఝాన్సీరాణి



అడ్డాకుల: మిజిల్స్ రూబెల్లా వాక్సిన్ పంపిణీని వందశాతం విజయవంతం చేయడానికి ఏర్పాట్లు చేశామని మండల వైద్యాధికారిణి డాక్టర్ ఝాన్సీరాణి అన్నారు. నేటి నుంచి ప్రారంభం కానున్న సందర్భాన్ని పురస్కరించుకొని ఆమె బుధవారం ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.

ఆంధ్రజ్యోతి: వాక్సినేషన్ కేంద్రాలు ఎక్కడెక్కడ ఏర్పాటు చేశారు ?

వైద్యాధికారిణి: వాక్సినేషన్ మొదట గ్రామాల్లోని పాఠశాలల్లో ఏర్పాటు చేశాం. ఆ తర్వాత అంగన్ వాడీ కేంద్రాలలో ఇస్తాం. మిగిలి పోయిన పిల్లలను గుర్తించి ప్రాథమిక ఆరోగ్య ఉపకేంద్రాలకు తీసుకొచ్చి వాక్సినేషన్ చేస్తాం.

పిల్లలు తప్పిపోకుండా ఎలా గుర్తిస్తారు ?

గ్రామాలలో ఉన్న 0 - 15 సంవత్సరాల పిల్లల వివరాలు మా వద్ద ఉన్నాయి. వాక్సినేషన్ ఇచ్చిన పిల్లలను నమోదు చేసుకొని వేయించుకొని వారిని గుర్తించి వాక్సినేషన్ అందే విధంగా చూస్తాం.

కార్యక్రమంలో ఎవరెవరిని భాగస్వామ్యం చేశారు ?

ప్రతి గ్రామంలో ఏఎన్ఎం, అంగన్ వాడి కార్యకర్త, ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉంటారు. మిజిల్స్ రూబెల్లాపై ఉపాధ్యాయులకు సైతం అవగాహన కల్పించడం జరిగింది. దీంతో పాటు గ్రామాలలో ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సహాయం తీసుకుంటాం.

పర్యవేక్షణ ఎలా ?

పోలియో కార్యక్రమం మాదిరిగానే మండల స్థాయిలో పర్యవేక్షణ బృందం పర్యటించి పర్యవేక్షిస్తుంది. దీంతో పాటు జిల్లాస్థాయి పర్యవేక్షణ బృందం మండలంలో వాక్సినేషన్ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తుంది.

డ్రస్‌కోడ్ తప్పనిసరి

గద్వాలక్రైం: ఆటోడ్రైవర్లు తప్పనిసరిగా డ్రస్‌కోడ్ పాటించాలని ట్రాఫిక్ ఎస్సై వెంకటేష్ అన్నారు. జిల్లా ప్రతి ఆటోడ్రైవర్ పరిమితికి మించి ప్రయాణికులను ఆటోలో ఎక్కిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. డ్రైవర్ ప్రక్కన ఎవరిని కూర్చోనీయవద్దని సూచించారు. ధ్రువపత్రాలన్నింటిని వెంట ఉంచుకోవాలని సూచించారు.

సినిమా గైడ్



రాఘవేంద్ర : నక్షత్రం

కూరగాయల ధరలు

రూపాయల్లో..



పచ్చిమిర్చి	80	కాకరకాయ	40
టమాట	60	చౌవులకాయ	30
వంకాయ	60	ఆలుగడ్డ	30
చిక్కుడు	60	ఉల్లిగడ్డ	20
బెండకాయ	40	క్యాప్సికమ్	40
బీరకాయ	40	దొండకాయ	40

దినఫలాలు

అదృష్టసంఖ్యలు : 3, 8

మేషరాశి: (మార్చి21-ఏప్రిల్20): విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధిస్తారు. విద్యా సంస్థలతో పనులు పూర్తవుతాయి. ప్రియతముల నుంచి ఆహ్లాదకరమైన సమాచారం అందుకుంటారు. కాంట్రాక్టులు, అగ్రిమెంట్లకు అనుకూలం.

వృషభరాశి: (ఏప్రిల్21-మే20): ఆర్థిక విషయాల్లో మీ వైఖరిని సమీక్షించుకుంటారు. కుటుంబ సభ్యుల సహకారంతో ఆర్థిక పరమైన లక్ష్యాలు సాధిస్తారు. రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి శుభప్రదం.

మిథునరాశి: (మే21-జూన్21): ఉన్నత విద్య, విదేశీ వ్యవహారాలు ఫలిస్తాయి. ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. రాజకీయ, సినీరంగాల వారికి ప్రోత్సాహకరం. శుభవార్త అందుకుంటారు. రవాణా, బోధన రంగాల వారికి అనుకూలం.

కర్కాటకరాశి: (జూన్22-జూలై23): ఉన్నత విద్యకు అవసరమైన నిధులు సమకూర్చుకుంటారు. రాజకీయ, సినీరంగాల వారికి ఆర్థికంగా ప్రోత్సాహకరం. దూరప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. దీర్ఘకాలిక పెట్టుబడులు లాభిస్తాయి.

సింహరాశి: (జూలై24-ఆగస్ట్23): బంధుమిత్రులతో ఉల్లాసంగా గడుపుతారు. ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. పెట్టుబడుల విషయాల్లో కీలక నిర్ణయాలు తీసుకుంటారు.

కన్యారాశి: (ఆగస్ట్24-సెప్టెంబర్23): వృత్తి, వ్యాపారాలకు సంబంధించి కీలక సమాచారం అందుకుంటారు. ఉన్నత పదవులు అందుకుంటారు. పైఅధికారుల సహకారంతో లక్ష్యాలు సాధిస్తారు. వాయిదా పడుతున్న పనులు పూర్తిచేస్తారు.

తులారాశి: (సెప్టెంబర్24-అక్టోబర్23): మిత్రులు, బంధువులతో ప్రయాణాలు ఉల్లాసం కలిగిస్తాయి. వేడుకలు, శుభకార్యాల్లో పాల్గొంటారు. సమావేశాల్లో కీలక పాత్ర పోషిస్తారు. వ్యూహాత్మకంగా వ్యవహరించి లక్ష్యాలు సాధిస్తారు. సంకల్పం నెరవేరుతుంది.

వృశ్చికరాశి: (అక్టోబర్24-నవంబర్22): వృత్తి, వ్యాపారాల్లో ఆర్థికంగా ప్రోత్సాహకరంగా ఉంటుంది. బీమా, గ్రాట్యుటీ, పించన్ వ్యవహారాలు పూర్తవుతాయి. ప్రమోషన్లు, ఇంక్రిమెంట్లకు అవకాశం ఉంది. మెడికల్ క్లెయిములు పరిష్కారం అవుతాయి.

ధనూరాశి: (నవంబర్23-డిసెంబర్21): శ్రీవారు, శ్రీమతి విషయాల్లో శుభపరిణామాలు సంభవం. బంధుమిత్రులతో వేడుకల్లో పాల్గొంటారు. నూతన భాగస్వామ్యాలు లాభిస్తాయి. జనసంబంధాలు విస్తరిస్తాయి. సంకల్పం నెరవేరుతుంది.

మకరరాశి(డిసెంబర్22-జనవరి21): వైద్య, పరిశ్రమలు, హోటల్, రిటైల్ రంగాల వారికి అనుకూల సమయం. విందు వినోదాల్లో పాల్గొంటారు. ఆరోగ్యం మెరుగుపడుతుంది. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

కుంభరాశి: (జనవరి22-ఫిబ్రవరి18): డిపాజిట్లపై మంచి ప్రతిఫలాలు అందకుంటారు. ప్రియతముల కోసం విలువైన వస్తువులు కొనుగోలు చేస్తారు. ప్రేమలు ఫలిస్తాయి. బ్యాంకుల, ఆర్థిక సంస్థలతో పనులు పూర్తవుతాయి.

మీనరాశి:(ఫిబ్రవరి19మార్చి20): బదిలీలు, మార్పులకు అనుకూలం. హోటల్, రియల్ ఎస్టేట్, నిర్మాణ రంగాల వారికి పోత్సాహకరం. సేవల రంగాల వారు సత్ఫలితాలు సాధిస్తారు. ఉద్యోగ ప్రయత్నాలు ఫలిస్తాయి.

-బిజుమళ్ళ బిందుమాధవ శర్మ

భక్తి, శ్రద్ధలతో పెద్దకిస్తీ

- సర్కార్ అండాలతో ప్రారంభమైన ఉత్సవం
- కులమతాలకు అతీతంగా పాల్గొన్న ప్రజలు
- అలంపూర్‌లో ఉర్సుసంబురాలు
- కిస్తీలో పాల్గొన్న పహిల్వాన్లు
- సీఐ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు



పెద్దకిస్తీలో పాల్గొన్న భక్త జనసందోహం



దర్గాలోని దోని వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేస్తున్న ముస్లిం మతపెద్దలు



భక్తులకు అన్నదానం చేస్తున్న మైనార్టీలు

అలంపూర్: జోగుళాంబ గద్వాల జిల్లా అలంపూర్‌లోని 767 షాలీ పహిల్వాన్ ఉర్సు ఉత్సవాల్లో భాగంగా బుధవారం పెద్దకిస్తీలో భక్తులు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ప్రధానఘట్టమైన పెద్దకిస్తీలో కులమతాలకతీతంగా హిందూ, ముస్లింలు పిల్లాపాపలతో పెద్దకిస్తీలో పాల్గొని తరించారు. ముందుగా షాలీ పహిల్వాన్ దర్గా సమీపంలో ఉన్న దోనిలో దర్గా ఉర్సు నిర్వాహకుడు షార హిమత్ ఓవై ఆధ్వర్యంలో పెద్ద పెద్ద అండాలలో పలావు అన్నంను తీసుకువచ్చి దోనిలో వేసిన అనంతరం కమిటీ ముస్లిం మతపెద్దలు ప్రత్యేక నమాజు చేశారు. అక్కడే వేచి ఉన్నపెద్ద పహిల్వాన్లు దైవప్రసాదంగా భావించే పలావు అన్నంను చుట్టూ వున్న వేలాదిమంది భక్తులకు విసిరేశారు. పలావు అన్నం దొరికిన వారు అదృష్టంగా భావిస్తారు. సర్కారు అండాలే కాకుండా పట్టణంలోని పలు పురవీధుల గుండా ముస్లింలు తీసుకువచ్చిన పలావు అండాలను యువకులు నృత్యాలు చేస్తూ దర్గా వద్దకు తీసుకువచ్చి దోనిలో వేస్తారు.

● అట్టహాసంగా ఉర్సు

ఈ నెల 14న గంధంతో ప్రారంభమైన షాలీపహిల్వాన్ ఉర్సు ఉత్సవాలు మూడవ రోజైన బుధవారం పెద్దకిస్తీ సంబురాలు అట్టహాసంగా జరిగాయి. హిందూ ముస్లిం అనే తేడా లేకుండా అన్ని కులాల ప్రజలు ఈ కిస్తీలో పాల్గొన్నారు. తమ బంధుమిత్రులను ఉర్సు ఉత్సవాలకు పిలిపించుకుని అక్కడ ఏర్పాటు చేసిన మిఠాయిదుకాణాలు, గాజుల దుకాణాలు, ఆట వస్తువుల దుకాణాలను కొనుగోలు చేయించారు.

కిస్తీలో పహిల్వాన్ల కేరింతలు

షాలీపహిల్వాన్ పెద్దకిస్తీలో వేల సంఖ్యలో భక్తులు పాల్గొనగా ఆ ప్రాంగణం భక్తజన సంద్రంగా మారింది. దీంతో పెద్ద పహిల్వాన్లు కేరింతలు కొడుతూ పలావు అన్నం కోసంపోటీ పడ్డారు. వేడిగా ఉన్న పలావు అన్నంను భక్తులకు విసిరేయడం, కాలుతున్న అన్నంను చేతపట్టుకున్న పహిల్వాన్లకు ఎలాంటి గాయాలు కాకపోవడం షాలీపహిల్వాన్ మహిమగా మతపెద్దలు చెబుతున్నారు.

మైనార్టీల అన్నదానం

షాలీ పహిల్వాన్ ఉర్సుకు హాజరైన భక్తులకు మైనార్టీల ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. ప్రతిసంవత్సరం పెద్దకిస్తీ భక్తులకు అన్నదానం ఏర్పాటు చేస్తామని ముస్లిం మతపెద్దలు హమాలీఖాజా, జాఫర్‌లు తెలిపారు.

భారీ పోలీస్ బందోబస్తు

షాలీ పహిల్వాన్ ఉర్సు సందర్భంగా సీఐ సురేష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తును నిర్వహించారు. ఉర్సులో అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అలంపూర్, మానవపాడు, శాంతినగర్, ఇటిక్యాల ఎస్ఐలు, 60మంది పోలీస్ సిబ్బందితో బందోబస్తు చేపట్టారు.

నేడు మహిళల ఉర్సు

షాలీ పహిల్వాన్ ఉర్సులో భాగంగా గురువారం మహిళల ఉర్సు ఉంటుందన్నారు. ఈ ఉర్సులో మహిళలు మాత్రమే దర్గాను దర్శించుకుంటారు. దర్గా సమీపంలో ఏర్పాటు చేసిన వివిధ వస్తు దుకాణాల్లో మహిళలు వస్తువులను కొనుగోలు చేయడం ఈ ఉర్సు ప్రత్యేకత.



బోనాల పండుగకు పొట్టేళ్ల రథం సిద్ధం

వనపర్తి జిల్లా ఖిల్లాఘనపురం మండలంలో ఈ నెల 24 నిర్వహించే బోనాల పండుగ సందర్భంగా అమ్మవారి రథాన్ని జోడు పొట్టేళ్ల రథంపై ఊరేగించడానికి సిద్ధం చేస్తున్నారు. పొట్టేళ్లు భయపడకుండా ఉండేందుకు ముందుగా వాటిని ఊళ్లో తిప్పుతూ శిక్షణ ఇస్తున్నారు. ఈ దృశ్యాన్ని ఆంధ్రజ్యోతి బుధవారం తన కెమెరాలో బంధించింది.

- మహ్మద్ యూసుఫ్,
ఆంధ్రజ్యోతి స్టాఫ్ ఫొటో జర్నలిస్ట్

కిలి మంజారోపై పిరట్వాన్ పల్లి విద్యార్థి



జాతీయ జెండాను ప్రదర్శిస్తున్న చరణ్‌రాజ్

అచ్చంపేట(ఉప్పునుంతల): ఆఫ్రికా టాంజానియాలోని అత్యంత ఎతైన 5895 మీటర్ల కిలీ మంజార పర్వతాన్ని తెలంగాణ విద్యార్థులు అధిరోహించారు. ఈ నెల 14న తెలంగాణ రాష్ట్రానికి చెందిన బీసీ వెల్ఫేర్ సంఘం నుంచి ఏడుగురు విద్యార్థులు బయల్దేరి 15న పర్వతాన్ని అధిరోహించి శిఖరంపై 100 మీటర్ల జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పర్వతాన్ని అధిరోహించిన వారిలో నాగర్‌కర్నూల్‌జిల్లా ఉప్పునుంతల మండలం పిరట్వాన్‌పల్లికి చెందిన పెబ్బేటి చరణ్‌రాజు ఉండటంతో జిల్లా ప్రజలు బుధవారం హర్షం వ్యక్తం చేశారు. కోచ్ శేఖర్‌బాబు, బీసీ వెల్ఫేర్ సెక్రటరి అశోక్‌కుమార్, అలోక్‌కుమార్‌లకు చరణ్‌రాజు కృతజ్ఞతలు తెలిపారు.

రాఘవేంద్ర కాలనీలో చోరీ

- రూ. 28వేల నగదు, సెల్‌ఫోన్ అపహరణ

నాగర్‌కర్నూల్ క్రైం : నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో గుర్తు తెలియని వ్యక్తులు మంగళవారం రాత్రి ఓ ఇంట్లోకి చొరబడి రూ.28వేల నగదు, 1సెల్ ఫోన్‌ను అపహరించుకొని పోయినట్లు ఎస్సై పురుషోత్తం బుధవారం తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం జిల్లా కేంద్రంలోని రాఘవేంద్ర కాలనీలో నివాసం ఉంటున్న బి.బాలస్వామి తన ఇంటి ఆవరణలో నిద్రిస్తున్న సమయంలో గుర్తు తెలియని దుండగులు ఇంట్లోకి చొరబడి ప్యాంట్ జేబులో ఉన్న రూ.28వేల నగదును, ఒక సెల్‌ఫోన్‌ను అపహరించుకెళ్లారు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన వెల్లడించారు.

నేడు ఎంఆర్‌వీ వ్యాక్సిన్ల పంపిణీ

మాగనూర్: వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో చేపట్టే మిజిల్స్ రుబెల్లా వ్యాక్సిన్లను 5 నుంచి 15ఏళ్లలోపు విద్యార్థులు విధిగా వేసుకోవాలని స్థానిక పీహెచ్ సీ డాక్టర్ సంజీవయ్య బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. మాగనూర్‌లో జరిగే కార్యక్రమ ప్రారంభోత్సవానికి గ్రామ సర్పంచ్ , జడ్పీటీసీతో పాటు, ప్రజా ప్రతినిధులు హాజరౌతారన్నారు.

మక్తల్
వెంకటరమణ: డీజే దువ్వాడ జగన్నాధమ్
రాఘవేంద్ర : దంగల్

మద్దూర్
సత్యనారాయణ : పిదా

కోస్గి
శ్రీలక్ష్మి : జయజానకి నాయక



శాంతి కమిటీ సమావేశంలో మాట్లాడుతున్న డీఎస్పీ

పండుగలను శాంతియుతంగా జరుపుకోవాలి

● డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి

ఊట్కూర్: వినాయకచవితి, బక్రీద్ పండుగలను శాంతియుతంగా కలిసిమెలిసి జరుపుకోవాలని డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. బుధవారం స్థానిక పోలీస్‌స్టేషన్ ఆవరణలో శాంతి కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎస్పీ మాట్లాడుతూ వినాయక ఉత్సవాలు ఇతరులకు ఇబ్బందులు కల్గించకుండా సోదర భావ వాతావరణంలో జరుపుకోవాలని సూచించారు. ఒకరికి ఒకరు సహకరించుకోవడం ద్వారా ప్రేమ భావన పెరుగుతుందన్నారు. అంతకు ముందు సీఐ వెంకటేశ్వర్లు, జడ్పీటీసీ సూర్యప్రకాశ్‌రెడ్డి, సర్పంచ్ భాస్కర్, మాజీ జడ్పీటీసీ అరవింద్‌కుమార్, ఎస్సై విజయ్‌కుమార్‌లు మాట్లాడారు. సమావేశంలో ఎంపీటీసీ గోవిందప్ప, నాయకులు మోహన్‌రెడ్డి, ఆశప్ప, నాసిర్‌ఖాన్ , గడ్డమన్సూర్, మగ్బుల్, జమీర్‌అలీ, ఖాలిక్, ఉత్సవ కమిటీ అధ్యక్షులు, యువకులు పాల్గొన్నారు.

పెద్దజట్రంలో హరితహారంపై గ్రామసభ

ఊట్కూర్: మండలంలోని పెద్దజట్రం గ్రామంలో బుధవారం సాయంత్రం అధికారులు హరితహారం కార్యక్రమంపై గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏపీవో జయమ్మ మాట్లాడుతూ ప్రతి ఒక్కరు మొక్కలు పెంచాలని సూచించారు. అడవులు తరిగిపోతుండటంతో వాతావరణ సమతుల్యత లేక సరిగ్గా వర్షాలు కుర వడం లేదని అన్నారు. మొక్కలు కాపాడుకుంటే మొక్కకు ప్రభుత్వం రూ.5 చెల్లిస్తుందని అన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ రవికుమార్, ఏపీవో జయమ్మ, ఏపీఎం నర్సిములు, సర్పంచ్ సవితరెడ్డి, ఎంపీ టీసీ విజయసింహారెడ్డి ఫీల్డ్ అసిస్టెంట్ శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి నాగరాజు, అంగన్ వాడీ టీచర్, మహిళా సంఘాల నాయకులు, రైతులు పాల్గొన్నారు.

వ్యవసాయ గోదాం కార్యాలయ భవనానికి

ఎమ్మెల్యే భూమిపూజ

మక్తల్: మండలంలోని రుద్రసముద్రం గ్రామంలో నూతనంగా వ్యవసాయ గోదాం కార్యాలయ భవనానికి బుధవారం ఎమ్మెల్యే చిట్టెం రాంమోహన్ రెడ్డి భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల అవసరాల నిమిత్తం కార్యాలయ భవన నిర్మాణ విషయాన్ని మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లగా ఆయన స్పందించి రూ.27.80 లక్షలు మంజూరు చేశారన్నారు. ఈ నిధుల ద్వారా గోదాం కార్యాలయ భవనంతో పాటు, గోదాంకు ప్రహరీ నిర్మించడం జరుగుతుందన్నారు. పనులను త్వరలోనే పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు. కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ నర్సింహాగౌడ్, సర్పంచ్ రామేశ్వర్‌రెడ్డి, ఎంపీటీసీ చిన్నరాములు, టీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మహిపాల్ రెడ్డి, నాయకులు హుస్సెన్ పాషా, వెంకటయ్య, రాంలింగం తదితరులు పాల్గొన్నారు.



రుద్రసముద్రంలో గోదాం కార్యాలయ భవనానికి భూమిపూజ చేస్తున్న ఎమ్మెల్యే చిట్టెం

స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలి

● ఎస్ఐఓ ఆధ్వర్యంలో విద్యార్థుల ర్యాలీ
● తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా

ఊట్కూర్: గత మూడు సంవత్సరాల నుంచి పెండింగ్‌లో ఉన్న స్కాలర్‌షిప్‌లను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తు బుధవారం స్టూడెంట్ ఇస్లామిక్ ఆర్గనైజేషన్ (ఎస్ఐఓ) ఆధ్వర్యంలో విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, అనంతరం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఉర్దూ మీడియంలో ఒకటి నుంచి పది వరకు చదివే విద్యార్థులకు మూడు సంవత్సరాల నుంచి స్కాలర్‌షిప్స్ రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఐఓ అధ్యక్షుడు అబ్దుల్‌రషీద్ అన్నారు. అనంతరం తహసీల్దార్ తిరుపతయ్యకు వినతిపత్రం అందించారు. అంతకుముందు గ్రామ పురవీధుల గుండా నినాదాలు చేస్తు భారీ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో జమాతే ఇస్లామిక్ హింద్ అధ్యక్షుడు గడ్డ మన్సూర్, విద్యా కమిటీ చైర్మన్లు అబ్దుల్ ఖాలిక్, పాన్గల్‌మునీర్, విద్యార్థి సంఘం నాయకులు ఇంతెయాజ్, ముజాహిద్, ఇస్తెఖార్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.



ఊట్కూర్‌లో తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న నాయకులు

● ఇంటర్వ్యూ

ఉండెకోడ్
గ్రామ అభివృద్ధే లక్ష్యం

● సర్పంచ్ జగన్నాథం



నర్వ : గ్రామ అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తున్నానని ఉండెకోడ్ సర్పంచ్ జగన్నాథం అన్నారు. బుధవారం ఆయన 'ఆంధ్రజ్యోతి'తో మాట్లాడారు.

గ్రామంలో ఓటర్లు ఎంతమంది?, జనాభా ఎంత.?

2,400 మంది ఓటర్లు ఉన్నారు. 5వేల జనాభా ఉంది.

మీ పాలనలో ఎన్ని లక్షలతో గ్రామ అభివృద్ధి పనులు చేపట్టారు.?

దాదాపు రూ.15లక్షల వరకు సీసీ రోడ్లు, డ్రైనేజీ, ఇతర అభివృద్ధి పనులు చేపట్టాను.

గ్రామంలో తాగునీటి సమస్య ఎలా ఉంది?

అప్పట్లో నీటి సమస్య ఉండేది. ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నాం. బకాయిలు రూ.7లక్షల వరకు బిల్లులు రావాలి.

ఆసరా పింఛన్లు ఎన్ని ఉన్నాయి.?

అప్పట్లో 230 ఉండగా, ప్రస్తుతం 400 వరకు పింఛన్లు ఉన్నాయి.

ఇంకా ఎలాంటి అభివృద్ధి చేయాలని అనుకుంటున్నారు.?

గ్రామంలో తాగు, సాగునీరు సమస్యతో పాటు, విద్యుత్ లైట్లు, డ్రైనేజీ, సీసీ రోడ్లను నిర్మించేందుకు చర్యలు తీసుకుంటా.

గ్రామజ్యోతిలో అభివృద్ధి పనులకు ఎన్ని నిధులు ప్రతిపాదనలు చేశారు.?

గ్రామంలో అభివృద్ధి కోసం గ్రామజ్యోతిలో రూ.70లక్షల వరకు నిధుల ప్రతిపాదనలు పంపాం. ఇంకా ఎలాంటి నిధులు మంజూరు కాలేదు.



రోడ్డు మరమ్మతు పనులు చేస్తున్న నిజాంపాష

డీసీఎంఎస్ చైర్మన్ ఉదారత్వం

● సొంత డబ్బులతో రోడ్డు పనులు

మక్తల్: స్థానిక వెంకటేశ్వర, పద్మావతి కాలనీలో అధ్వాన్నంగా ఉన్న రోడ్డును బుధవారం డీసీఎంఎస్ చైర్మన్ నిజాంపాష తన సొంత నిధులతో రోడ్డు పనులు చేయించారు. ఈ సందర్భంగా ఆయా కాలనీలోని రోడ్డు గుంతలను పూడ్చివేసి చదును చేశారు. కాలనీవాసులు నిజాంపాషకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

మినీ ట్యాంకుబండ్ పనుల పరిశీలన

మక్తల్: మక్తల్ పెద్దచెరువు కట్టపై రూ.4.25 కోట్ల వ్యయంతో నిర్మించే మినీ ట్యాంక్‌బండ్ పనులను బుధవారం చిన్ననీటి పారుదల శాఖ ఐబీ ఈఈ మోహన్ గౌడ్ పరిశీలించి, మాట్లాడారు. పనులను త్వరగా పూర్తి చేసేందుకు ఇంజనీరింగ్ సిబ్బంది కృషి చేస్తున్నారని ఆయన వివరించారు. ఈఈ వెంట ఐబీ డిప్యూటీ ఈఈ విజయానంద్, జేఈలు ఇర్ఫాన్ , ఖురేషీ తదితరులున్నారు.

పోస్టల్ ఉద్యోగుల నిరసన

మక్తల్: దేశవ్యాప్త నిరవధిక సమ్మెలో భాగంగా బుధవారం స్థానిక పోస్టల్ కార్యాలయం వద్ద ఉద్యోగులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మక్తల్ అధ్యక్షుడు నర్సింహా మాట్లాడుతూ 2016 జనవరి 1నుంచి కమలేష్ చంద్ర కమిటీ నివేదికలను అమలు చేయాలని కోరారు. కార్యక్రమంలో పోస్టల్ ఉద్యోగులు ప్రభాకర్, కొండయ్య, వీరేష్‌లింగం, విష్ణు, రవి, దామోదర్, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కృష్ణలో: స్థానిక తపాలా కార్యాలయం ముందు బుధవారం తపాలా ఉద్యోగులు నిరవధిక సమ్మెను ప్రారంభించారు. కార్యక్రమంలో ఏఐజీడీఎస్‌యూ మండల గౌరవ అధ్యక్షుడు తమ్మన్న, ఉద్యోగులు హన్మంతరాయ్, అశోక్, లక్ష్మీదేవి, రత్నాకర్, సురేష్, ఆంజనేయులు తదితరులున్నారు.

ప్రారంభమైన బాలేపీర్ దర్గా ఉర్సు

ఊట్కూర్: మండలంలోని పెద్దపొర్ల గ్రామంలో వెలసిన బాలేపీర్‌దర్గా ఉర్సు బుధవారం సాయంత్రం ప్రారంభమైంది. రెండురోజుల పాటు జరిగే ఉర్సులో మొదటి రోజు చుట్టుపక్కల గ్రామాలకు చెందిన భక్తులు హాజరై తమ మొక్కులను చెల్లించుకున్నారు. ఉత్సవాలకు హాజరైన నారాయణపేట ఎస్ఎల్‌డీసీ కళాశాల ప్రిన్సిపాల్ రజితసింహారెడ్డి, కొల్లంపల్లి దర్గా ముజావర్, చిన్నపొర్ల సర్పంచ్ భాస్కర్, పెద్దపొర్ల సర్పంచ్ రాజు, సాయిలు, ఖాసీం, ఇతర పెద్దలను దర్గా ముజావర్ మగ్దుంఅలీ సన్మానం చేశారు.

మండలంలో ఇంటింట భూసర్వే

ఊట్కూర్: మండలంలోని పలు గ్రామాల్లో రెవెన్యూ అధికారులు బుధవారం భూసర్వే నిర్వహించారు. ఓబ్లాపురంలో ఆర్ఐ సతీష్‌కుమార్‌రెడ్డి, వీఆర్వో సాయిబన్న, చిన్నపొర్ల వీఆర్ఏలు కౌసర్‌పాషా, వెంకట్రాములు, ఎడవెల్లిలో శివరాజు, నారాయణ, నర్సిములు, కొల్లూర్‌లో రేణుక, శివరాజులతో పాటు, ఇతర గ్రామాల్లో అధికారులు ఇల్లిల్లు తిరిగి రైతుల వద్ద పూర్తి వివరాలు సేకరిస్తున్నారు.

విద్యార్థులకు వైద్య పరీక్షలు

ఊట్కూర్: మండల కేంద్రంలోని బాలుర ఉన్నత పాఠశాలలో బుధవారం రాష్ట్రీయ బాల స్వస్థీయ కేంద్రం ఆధ్వర్యంలో విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. ఆర్‌బీఎస్‌కే డాక్టర్ మొనేష్ విద్యార్థులకు పరీక్షలు చేసి, పలు సూచనలు చేశారు. కార్యక్రమంలో ఇన్ చార్జి హెచ్ ఎం రేణుక, ఉపాధ్యాయులు గోపాల్‌గౌడ్, శ్రీనివాస్‌రెడ్డి, సక్సేనా, చంద్రమౌళి, విశ్వనాథ్, ఏఎన్ ఎంలు, విద్యార్థులు పాల్గొన్నారు.

'ఒకే టీకాతో రెండు వ్యాధులను నివారిద్దాం'

కోస్గి: చిన్నారుల్లో వచ్చే తట్టు, రుబెల్లా వ్యాధులను ఒకే టీకాతో నివారించవచ్చునని గుండుమాల్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యుడు శ్రీశైలం అన్నారు. బుధవారం మండలంలోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులతో రుబెల్లా టీకా ఉపయోగంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈనెల 17 నుంచి సెప్టెంబర్ 23 వరకు మీజిల్స్ రుబెల్లా టీకాలను వేయనున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది అబ్దుల్‌రవూఫ్, శ్రీనివాసులు, శోభారాణి, శ్రీనివాస్, రాంచందర్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ

మక్తల్: మండలంలోని కర్ని సీపీఎస్ పాఠశాలలో వైసీపీ రాష్ట్ర యువజన సంఘం నాయకుడు కర్నె గంగాధర్ తన కుమారుడు అభిజయంత్ పుట్టినరోజు సందర్భంగా విద్యార్థులకు ప్లేట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో హెచ్ ఎం సంధ్య, నాయకులు రాంలింగం, అశోక్, కిష్టారెడ్డి, సంతోష్, నర్సిములు, వెంకటేష్, ఖలీల్, రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా పాల ఉట్ల సంబురాలు

నర్వ: శ్రీకృష్ణ జన్మాష్టమి సందర్భంగా స్థానిక గోపాలస్వామి దేవాలయం వద్ద పాల ఉట్ల సంబురాలు బుధవారం ఘనంగా జరిగాయి. ఉట్లను పగులగొట్టేందుకు యువకులు పోటీ పడ్డారు. జారుడు భారీ స్తూపంపై అమర్చిన పాల ఉట్టిని పగులగొట్టేందుకు యువత ఒకరిపై మరొకరు పాకుతూ పాల ఉట్టిని పగులగొట్టి ఆనందోత్సవాల మధ్య వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పల్లకీసేవ, రథోత్సవం నిర్వహించారు. ఉత్సవాలను తిలకించేందుకు మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు నర్వకు భారీ సంఖ్యలో తరలివచ్చారు. కార్యక్రమంలో నిర్వాహకులు గోవర్ధన్‌సింగ్, సర్పంచ్ స్వాతి, ఉపసర్పంచ్ సుమిత్రమానసన్నగౌడ్, ఎంపీటీసీ సంధ్యఅయ్యన్న, గ్రామస్థులు, భక్తులు పాల్గొన్నారు.

మొక్కలను నాటిన సర్పంచ్

కృష్ణ: మండలంలోని కున్సి గ్రామంలో సర్పంచ్ గజ్జలి లక్ష్మప్ప, ఉపసర్పంచ్ నర్సప్పలు బుధవారం గ్రామం నుంచి రాయిచూర్ యాద్గీర్ వరకు దాదాపు 400 మొక్కలను నాటారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ సోమశేఖర్ గౌడ్, హన్మంతు, ఎంపీటీసీ జనార్దనమ్మ, సుదర్శన్ , గ్రామస్థులు పాల్గొన్నారు.

బస్సును ఏర్పాటు చేయాలని వినతి

దామరగిద్ద : మండలంలోని మల్‌రెడ్డిపల్లికి బస్సును ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఆ గ్రామస్థులు నారాయణపేట ఆర్టీసీ అసిస్టెంట్ మేనేజర్‌కు వినతి పత్రం అందించారు. గ్రామానికి రోడ్డు సౌకర్యమున్నా బస్సులు రావడం లేదని, దీంతో విద్యార్థులు, గ్రామస్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. ఈ విషయాన్ని అధికారులు, ప్రజాప్రతినిధులకు పలుమార్లు విన్నవించినా స్పందించలేదన్నారు. అనంతరం ఆర్టీసీ అధికారి రెండ్రోజుల్లో సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీనిచ్చినట్లు గ్రామస్థులు ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో ఔటి శ్రీనివాస్, శివకుమార్, హన్మంతు, అశోక్, మౌనోద్దీన్ , మహిపాల్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

'అన్నిరంగాల్లో బుడగజంగాలు వెనుకబాటే'

ధన్వాడ : బుడగ జంగాలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని ఆ సంఘం రాష్ట్ర ప్రచార కార్యదర్శి రామకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. స్థానిక బీసీ కాలనీలో బుధవారం నిర్వహించిన ఆ సంఘం సమావేశంలో రామకృష్ణ మాట్లాడారు. అనంతరం మండల కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎ.మాసప్ప, ఉపాధ్యక్షులుగా డి.ఆలాప్ప, బాయకాటి కాశీం, అంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా సురేష్, సహాయ కార్యదర్శులుగా కమలయ్య, సాయి, మహేష్, ప్రచార కార్యదర్శులుగా ఎల్లస్వామి, రఘు, రాజు, ప్రకాష్, మహేష్‌తో దేవేంద్ర, రాము, చిన్నన్న, గంగాబాయిలను సభ్యులుగా ఎన్నుకున్నారు. కార్యక్రమంలో సిరిగిరి శ్యాంగోపాల్, గడ్డం కృష్ణయ్య, ఎల్లప్ప, తదితరులు పాల్గొన్నారు.

హాస్టల్ విద్యార్థుల సమస్యలపై ఎస్ఎఫ్ఐ సర్వే

ధన్వాడ : స్థానిక కేజీబీవీ హాస్టల్ విద్యార్థినుల సమస్యలపై బుధవారం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు నరహరిలు సర్వే నిర్వహించారు. ప్రభుత్వం విద్యార్థులకు ఇచ్చిన కాస్మోటిక్స్ ధరలు పెంచాలని, మూత్రశాలలు, మరుగుదొడ్ల నిర్మించాలని, సిబ్బంది కొరత తీర్చాలని ఈ సందర్భంగా వారు కోరారు.

గూండాలతో అలజడి సృష్టించేందుకు కుట్ర

- గద్వాల ఎమ్మెల్యే అరుణపై చిట్టెం సుచరిత ఆరోపణ

ధన్వాడ : ధన్వాడలో మంగళవారం నిర్వహించిన చిట్టెం నర్సిరెడ్డి 12వ వర్ధంతి సభలో పాల్గొన్న గద్వాల ఎమ్మెల్యే డీకే అరుణ నడిగడ్డ నుంచి గూండాలను తెచ్చి అలజడి సృష్టించడానికి ప్రయత్నించిందని మక్తల్ ఎమ్మెల్యే రాంమోహన్ రెడ్డి సతీమణి చిట్టెం సుచరిత బుధవారం ఓ ప్రకటనలో ఆరోపించారు. మా ఇంటి ఆడబిడ్డగా అరుణమ్మ గ్రామానికి వస్తే తాము సంతోషిస్తామన్నారు. మంగళవారం మంది మార్బలంతో వచ్చిన అరుణ గతేడాది నర్సిరెడ్డి వర్ధంతి సభకు ఎందుకు హాజరు కాలేదని ప్రశ్నించారు. వర్ధంతి రోజు తన భర్త చిట్టెం రాంమోహన్ రెడ్డి ధన్వాడలో వెయ్యి మందికి అన్నదానం చేస్తే అరుణ మాత్రం గద్వాల నుంచి టిఫిన్ తెచ్చుకొని భోజనం చేయడం తమను బద్నాం చేయడానికే అని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.

నేటితో ముగియనున్న టెండర్ల గడువు

నారాయణపేట : స్థానిక మున్సిపాలిటీ పరిధిలో 107 మంది కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికులకు సంబంధించిన నిర్వహణ జీతభత్యాల చెల్లింపు టెండర్ల గడువు గురువారంతో ముగియనుంది. ఈమేరకు మున్సిపల్ కమిషనర్ ఈనెల 2న టెండర్లను ఆన్ లైన్ ద్వారా ఆహ్వానిస్తూ షెడ్యూల్ ప్రకటన చేశారు. యూనిట్-1లో 20 మంది, యూనిట్-2లో 21 మంది, యూనిట్-3లో 27మంది, యూనిట్-4లో 31 మంది, యూనిట్-5లో 9 మంది ఉన్నారు. ఇలా మొత్తం 107 మందిలో 67 మంది పారిశుధ్య కార్మికులు, 31 మంది వాటర్ సప్లై, 9మంది కార్యాలయ సిబ్బంది ఉన్నారు. గత ఏడాది నల్గొండకు చెందిన మల్లప్ప కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ కార్మికుల టెండర్లను దక్కించుకోగా గత మార్చితో గడువు ముగిసింది. అయితే ఇదే కాంట్రాక్టర్‌కు అదనంగా మూడు నెలల పాటు అంటే జూన్ వరకు గడువును పెంచుతూ మున్సిపల్ పాలక అధికార యంత్రాంగం నిర్ణయం తీసుకుంది. ఈ గడువు ముగియడంతో ప్రస్తుత ఆగస్టులో టెండర్లను కమిషనర్ ఆహ్వానించగా ఆన్ లైన్ లో కాంట్రాక్టర్ల నుంచి టెండర్ల స్వీకరణ గడువు గురువారంతో ముగియనుంది. శుక్రవారం ఈ టెండర్లను తెరవనున్నారు. ప్రతినెల 107 మంది కార్మికులకు దాదాపు రూ.9లక్షల వరకు వేతనాలు చెల్లింపులు చేస్తున్నారు. ఈసారి ఆన్ లైన్ ద్వారా కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ కార్మికుల టెండర్లను ఏ మేరకు లెస్‌తో దక్కించుకుంటారనేది కాంట్రాక్టర్లలో చర్చనీయాంశంగా మారింది.



ప్రభుత్వ వైఫల్యాన్ని ఎండగట్టాలి

- కార్యవర్గ సమావేశంలో బీజేపీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి



కార్యవర్గ సమావేశంలో మాట్లాడుతున్న పద్మజారెడ్డి

నారాయణపేట రూరల్ : ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టి గ్రామగ్రామాన బీజేపీ బలోపేతానికి కార్యకర్తలు కృషి చేయాలని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు పద్మజారెడ్డి, రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ, రతంగ్‌పాండురెడ్డిలు పిలుపునిచ్చారు. మండలంలోని సింగారం గ్రామంలో బుధవారం బీజేపీ మండల అధ్యక్షుడు భైరంకొండ సాయిబన్న అధ్యక్షతన కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో పాలకులు పూర్తిగా విఫలమయ్యారన్నారు. బీజేపీ వారసత్వ రాజకీయాలకు తావివ్వకుండా రానున్న ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో విజయ ఢంకా మోగిస్తుందన్నారు. కార్యకర్తలు స్థానిక సమస్యల విషయంలో ప్రజలపక్షాన ఉంటూ వాటి పరిష్కారం కోసం పనిచేయాలన్నారు. ప్రధాని మోదీ వివిధ వర్గాల ప్రజల కోసం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి రానున్న ఎన్నికల్లో తెలంగాణలో మన పార్టీ ప్రభుత్వం ఏర్పాటయ్యేలా కృషి చేయాలన్నారు. అనంతరం గ్రామ ఉపసర్పంచ్ సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ నుంచి బీజేపీలోకి చేరారు. కార్యక్రమంలో విండో అధ్యక్షుడు సత్యయాదవ్, ఎంపీపీ దానపోళ్ల మణెమ్మ, వైస్‌ఎంపీపీ రామకృష్ణగౌడ్, సర్పంచులు, ఎంపీటీసీల సంఘాల మండల అధ్యక్షులు కె.నాగిరెడ్డి, గుండప్ప, నాయకులు కతలప్ప, కె.శ్రీనివాస్, పి.శ్రీనివాస్, లప్ప అశోక్, సిద్రామప్ప, చెన్నప్ప పాల్గొన్నారు.

'పేద విద్యార్థులకు సహకారం అభినందనీయం'

మరికల్ : పేద విద్యార్థుల చదువుకు ముందుకొచ్చి ఆర్థిక సహాయం చేయడం ఎంతో అభినందనీయమని ఎంఈఓ మధుసూదన్ రెడ్డి అన్నారు. మండలంలోని తీలేర్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు బుధవారం మాజీ జడ్పీటీసీ లక్ష్మీదేవమ్మ కుమారుడు వెంకట్రాములు పెన్నులు, నోటు బుక్కులు పంపిణీ చేశారు. అనంతరం ఎంఈఓ మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి నిర్వాహకులు మెనూతో భోజనమందించాలని, అవినీతి చేస్తే కాంట్రాక్టు రద్దు చేస్తామన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం సుజాత, సర్పంచ్ సవరన్న, రాజు, వెంకటేష్, ప్రభాకర్, నర్సిములుగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

పంట పొలాలను పరిశీలించిన ఏడీఏ

మరికల్ : మండల కేంద్రంతో పాటు జిన్నారంలోని పంట పొలాలను బుధవారం ఏడీఏ సక్రానాయక్ పరిశీలించి మాట్లాడారు. భూసారానికి అనుగుణంగా పంటను సాగుచేస్తే అధిక శాతం తెగుళ్లను నివారించవచ్చునన్నారు. ఆయన వెంట మండల వ్యవసాయాధికారి ప్రదీప్‌కుమార్, ఏఈఓ నరేష్‌కుమార్, రైతులు తదితరులున్నారు.

అక్రమ లేఔట్‌లను తొలగించాలని వినతి

మరికల్ : మండల కేంద్రంలో వెలిసిన అక్రమ లేఔట్‌లను తొలగించాలని గ్రామస్థులు తహసీల్దార్ చంద్రశేఖర్‌కు వినతిపత్రం అందించారు. తహసీల్దార్‌ను కలిసిన వారిలో రాజేష్, భాస్కర్‌రెడ్డి, మోహన్ , కొండయ్య, రమేష్, వెంకటేష్ తదితరులున్నారు.

'అంగన్ వాడీ పోస్టులకు దరఖాస్తు చేసుకోండి'

కోయిలకొండ రూరల్ : మండలంలోని అంగన్ వాడీ కేంద్రాల్లో ఖాళీగా ఉన్న కార్యకర్తల పోస్టుల కోసం దరఖాస్తు చేసుకోవాలని సూపర్‌వైజర్ భాగ్యలక్ష్మి బుధవారం ఓ ప్రకటనలో సూచించారు. అభంగపట్నం, వింజమూర్‌లలో రెండు చొప్పున, గార్లపాడు, చందాపూర్ తండా, ఉబ్బలిథండాలలో ఒక్కో పోస్టు చొప్పున ఖాళీలు ఉన్నాయన్నారు. మినీ అంగన్ వాడీ కేంద్రాలైన అయ్యవారిపల్లి, బాల్యానాయక్, వరదమాన, ఆచార్యపూర్, ముక్రోనితండాల్లోనూ పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు.

నేటి నుంచి శ్రావణి మహాయజ్ఞం

నారాయణపేట : శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని స్థానిక దయానంద విద్యామందిర్ ఆర్యసమాజంలో గురువారం నుంచి 21వ తేదీ వరకు ఐదురోజుల పాటు శ్రావణి మహ యజ్ఞం నిర్వహించనున్నట్లు ఆర్యసమాజం కోశాధికారి కృష్ణ భగవాన్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యసమాజం సభ్యులు, పట్టణ ప్రజలు, విద్యార్థులు, యువత పాల్గొని జయప్రదం చేయాలని ఆ ప్రకటనలో ఆయన పిలుపునిచ్చారు.

'డిగ్రీలో పెంచిన ఫీజులను ప్రభుత్వమే ఇవ్వాలి'

నారాయణపేట టౌన్ : డిగ్రీ విద్యార్థులకు పెంచిన ఫీజులను ప్రభుత్వమే భరించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకట్ డిమాండ్ చేశారు. బుధవారం స్థానికంగా నిర్వహించిన జిల్లా కమిటీ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం సైన్స్ విద్యార్థులకు రూ.13,500, ఆర్ట్సుకు రూ.11,500 ఇచ్చేదని, 2018-19 నుంచి ఉన్న వాటిపై అదనంగా వరసగా రూ.7,500, రూ.5,500లు పెంచుతూ విద్యార్థుల నుంచి వసూలు చేయాలని జీఓ విడుదల చేసిందన్నారు. రెండేళ్ల నుంచి రాష్ట్ర వ్యాప్తంగా స్కాలర్‌షిప్‌లు, ఫీజురీయింబర్స్‌మెంట్ విడుదల చేయలేదన్నారు. కేసీఆర్ ప్రభుత్వానికి బడుగు, బలహీన వర్గాలపై నిజమైన ప్రేమ ఉంటే కేజీ టూ పీజీ ఉచిత విద్యతో డిగ్రీలో పెంచిన ఫీజును భరించాలన్నారు. కార్యక్రమంలో బోయిన్ పల్లి రాము, రామకృష్ణ, భాస్కర్, సాయికుమార్, అంజి తదితరులు పాల్గొన్నారు.

సినిమా గైడ్

నారాయణపేట

మనోహర్	గౌతమ్‌నంద
మహేశ్వరి	నక్షత్రం
బాబా 70 ఎంఎం	గ్రీన్ కార్డ్
బాబా 35 ఎంఎం	ఇదేం దెయ్యం

'తపాలా ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి'

నారాయణపేట రూరల్ : తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ బుధవారం గ్రామీణ తపాలా ఉద్యోగులు సమ్మెకు దిగారు. ఇందులో భాగంగా పేట తపాలా కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఉమాకాంత్, శాంతంగౌడ, బసిరెడ్డి, ఫక్రుద్దీన్, మహిపాల్, రుకుమోద్దీన్, నందనకుమారి, గౌరయ్య, ఆడంపాషా ఉన్నారు.

కోయిలకొండ : స్థానిక తపాలా కార్యాలయం ముందు ఉద్యోగులు నిరసన చేపట్టారు. కార్యక్రమంలో రఘు, గోవర్ధన్ గౌడ్, వెంకట్రాములు, గోవిందు, రాములు, రామేశ్వరి, శశికళ, భీమయ్య, సురేష్, జనార్దన్ రెడ్డి పాల్గొన్నారు.

దామరగిద్ద : స్థానిక తపాలా ఉప కార్యాలయం ముందు ఉద్యోగులు సమ్మెను ప్రారంభించారు. కార్యక్రమంలో రాములునాయక్, సేవ్యానాయక్, నర్సిములు, భీంసేన్ రావు, నరేష్, స్వాతి, మల్లికార్జున్ , అంజి, షఫీచంద్ పాల్గొన్నారు.



దామరగిద్దలో నిరసన తెలుపుతున్న తపాలా ఉద్యోగులు

కూరగాయల ధరలు రూపాయల్లో..

టమాట	40	బెండకాయ	40
క్యాప్సికమ్	40	ఆలుగడ్డ	20
పచ్చిమిర్చి	60	చిక్కుడు	50
పాలకూర	40	బీన్స్	60
క్యాబేజీ	40	క్యారెట్	80
వంకాయ	40	చౌళకాయ	40

'పేట'లో పసిడి ధరలు..

పది గ్రాముల బంగారం	రూ.30,100
కిలో వెండి	రూ.40,500

రుబెల్లాపై అవగాహన ర్యాలీ

మరికల్ : రుబెల్లా వ్యాక్సిన్ పై అవగాహన కోసం స్థానిక పీహెచ్ సీ డాక్టర్ హరినాథ్ ఆధ్వర్యంలో బుధవారం మరికల్‌లో విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య సిబ్బంది ఆయాబ్‌ఖాన్, బస్వరాజ్, ఆశమ్మ, ఏఎన్ ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ధన్వాడ : మండల కేంద్రంలో వైద్య, ఆరోగ్య శాఖ ఉద్యోగులు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో వైద్య అధికారి గౌతమి, సీఈలు లక్ష్మీకాంత్ , కతలప్ప, బాలమ్మ, ఆశా, అంగన్ వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



మరికల్‌లో..



ధన్వాడలో..

హలో.. ఆంధ్రజ్యోతి

Hello Andhrajyothy

మీ గ్రామాల్లో సమస్యలు ఉన్నాయా..
పత్రికా ముఖంగా చెప్పాలనుకుంటున్నారా..
మాకు ఉప్పందించండి..

నారాయణపేట టౌన్	94408 35607
నారాయణపేట రూరల్	94408 73284
ధన్వాడ	77025 07787
మరికల్	90526 54483
దామరగిద్ద	90001 84665
కోయిలకొండ	94415 43689
కోయిలకొండ రూరల్	76739 77690

రైతుల భూములను బలవంతంగా లాక్కోవద్దు

కొల్లాపూర్ రూరల్: ప్రాజెక్టుల పేరుతో రైతుల నుంచి బలవంతంగా పంట పొలాలను లాక్కోవద్దని సీపీఎం మండల కార్యదర్శి డి.ఈశ్వర్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్‌చేశారు. కొల్లాపూర్ మండలంలోనే రైతులు ఎక్కువగా నష్ట పోతున్నారని, ప్రభుత్వం ఆలోచన చేసిరైతులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. రైతులకు న్యాయం చేయకపోతే ప్రభుత్వంపై ప్రత్యక్ష ఆందోళనలకు దిగుతాం అని ఆయన హెచ్చరించారు.

‘పెద్దకొత్తపల్లిలో కళాశాల ఏర్పాటు చేయాలి’

పెద్దకొత్తపల్లి: మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని సీపీఐ మండల కార్యదర్శి శ్రీనివాసులు బుధవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పెద్దకొత్తపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాల లేకపోవడంతో గ్రామీణ ప్రాంతాల్లోని పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదువుకునేందుకు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేట్ కళాశాలల్లో అధిక ఫీజులు చెల్లించలేక ఆర్థిక స్తోమత లేని కారణంగా కొంతమంది పేద విద్యార్థులు చదవులు మధ్యలోనే ఆపి వేస్తున్నారని పేర్కొన్నారు. పేదవిద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం తక్షణమే మండల కేంద్రమైన పెద్దకొత్తపల్లిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను ఏర్పాటు చేయాలని ఆయన ఆ ప్రకటనలో కోరారు.

చిన్నారులకు రుబెల్లా టీకాలు వేయించాలి


పెంట్లవెల్లిలో ర్యాలీ నిర్వహిస్తున్న ఆశ కార్యకర్తలు

పెంట్లవెల్లి: గురువారం నుంచి ఈ నెల 24వరకు చేపట్టనున్న కార్యక్రమంలో రుబెల్లా టీకాలు వేయించుకోవాలని వైద్యాధికారి మంగమ్మ ప్రజలకు సూచించారు. బుధవారం మండల కేంద్రంలో రుబెల్లా వ్యాధిపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వైద్యాధికారి మాట్లాడుతూ 9 నెలల నుంచి 15 సంవత్సరాలు వరకు ఉన్న పిల్లలకు ఎంఆర్ వ్యాక్సిX తప్పని సరిగా ఇవ్వాలన్నారు. ఈ వ్యాక్సిX ప్రతి అంగX వాడి కేంద్రంలో, ప్రభుత్వ పాఠశాలల్లో అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. తల్లిదండ్రులు తమ పిల్లలకు తప్పక వేయించాలని కోరారు. కార్యక్రమంలో ఏఎX ఎం సరళ, పార్వతమ్మ, ఆశ కార్యకర్తలు నిర్మల, సువర్ణ తదితరులు ఉన్నారు.

విద్యార్థులకు పేట్ల పంపిణీ


పేట్లను పంపిణీ చేస్తున్న సంఘనమౌని శివ

పెంట్లవెల్లి: మండల పరిధిలోని మంచాలకట్ట గ్రామంలో 90 మంది విద్యార్థులకు 7వేల రూపాయల విలువచేసే ప్లేట్లను అదే గ్రామానికి చెందిన సంఘనమౌని శివ బుధవారం ప్రభుత్వ పాఠశాలలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి ఉపాధ్యాయులు బోధించే విషయాలను శ్రద్ధగా విని నేర్చుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచX ఉశేX, ప్రధానోపాధ్యాయుడు రాజేష్, గ్రామస్థులు డబ్బా రాములు, పాఠశాల కమిటీ చైర్మX ధనుంజయ్, మల్లయ్య పాల్గొన్నారు.

చౌట చెరువు కట్ట విస్తరణకు చర్యలు


చెరువుకట్టను పరిశీలిస్తున్న ఏఈ, సర్పంచX

పెంట్లవెల్లి: మండల కేంద్రంలో చౌట చెరువు కట్టను బుధవారం ఆర్ అండ్ బీ ఏఈ యోహాX, సర్పంచX కోట్ల సురేందర్‌లు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెరువుకట్ట విస్తీర్ణం లేనందున ఎన్నో ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయన్నారు. వీటిపై మంత్రి జూపల్లి దృష్టికి తీసుకెళ్లగా స్పందించి చెరువుకట్ట మీద డబుల్ రోడ్డు నిర్మించేందుకు నిధులు కేటాయించారన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచX భాస్కర్, మల్లెలకృష్ణయ్య, వేణుగోపాల్, మహ్మద్‌పాష పాల్గొన్నారు.

నల్లబెల్లం పట్టివేత

పెంట్లవెల్లి : రాయలసీమ నుంచి అక్రమంగా తరలిస్తున్న 80కేజీల నల్లబెల్లాన్ని స్థానిక ఎస్సై సైదయ్య బుధవారం పట్టుకున్నారు. నర్సింగరావుపల్లికి చెందిన జల్లి కృష్ణయ్య రాయలసీమ ప్రాంతం నుంచి మంచాల కట్ట మీదుగా అతడి స్వగ్రామమైన నర్సింగరావుపల్లికి నల్లబెల్లాన్ని తీసుకెళ్తుండగా మార్గమధ్యంలో స్థానిక ఎస్సై సైదయ్య పక్కా సమాచారంతో పట్టుకొని ఎక్సైజ్ అధికారులకు అప్పగించారు.

గిరిజనుల గొంతెండుతోంది

- గేమ్యానాయక్‌తండాలో దాహం..దాహం
- మురుగు నీరందిస్తున్నారంటూ ఆవేదన
- రోగాలతో ఇబ్బందులు పడుతున్న గిరిపుత్రులు
- రక్షిత నీరందించాలని వేడుకోలు


నీటి కోసం నల్లావద్ద గిరిజనుల ఆరాటం

గేమ్యానాయక్ తండా(కొల్లాపూర్ రూరల్): వానా కాలంలో తాగునీటికి కటకట లాడుతున్నారు ముక్కిడి గుండం పంచాయతీ పరిధిలోని గేమ్యానాయక్ తండా వాసులు. తండా చుట్టూ కృష్ణానది ఉన్నా.. కూతవేటు దూరంలో వాటర్‌గ్రిడ్ పథకం ఏర్పాటు చేసినా గిరిపుత్రుల దప్పిక తీరడంలేదు. ఎండాకాలం కాకున్నా ఎన్నో రోజుల నుంచి తమకు మంచినీటి కష్టాలు తప్పడంలేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గుక్కెడునీటికోసం ఇబ్బందులు పడుతున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. విసిగివేసా రిన గిరిజనులు ఆందోళనలకు పూనుకోవడంతో ప్రజాప్రతినిధులు బావుల నుంచి ట్యాంకర్ల ద్వారా తాగునీరం దిస్తున్నారు. అయితే ట్యాంకర్ల నీళ్ల నుంచి దుర్వాసన వస్తోందని తండావాసులు ఆరోపిస్తున్నారు. వర్షాలు పడటంతో బావుల్లో ఉన్న నీరు పాచి పట్టిందని అలాంటి నీళ్లను తెచ్చి తాగమంటున్నారని గిరిజనులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ట్యాంకర్ల ద్వారా పోషిన నీళ్ళు తాగి కొందరు గిరిజనులు మంచం పట్టారన్నారు. తండాలో చాలా మందికి నీళ్ల విరేచనలతో పాటు టైఫాయిడ్, విష జ్వరాలు సోకుతున్నాయని గిరిజనులు వాపోతున్నారు. అధికారులు, ప్రజా ప్రతినిధులకు ఎన్నిసార్లు విన్నవించినా లాభం లేదన్నారు. ఇప్పటికైనా తమ మొర ఆలకించాలని గేమ్యానాయక్ తండా వాసులతోపాటు గిరిజన సంఘాల నాయకులు కోరుతున్నారు.

తండాకు మంచి నీరు సరఫరా చేయాలి

గేమ్యానాయక్ తాండ (కొల్లాపూర్ రూరల్): మండల పరిధిలోని గేమ్యానాయక్ తండాకు తాగు నీటిని సరఫరా చేయాల ని తండావాసులు, గిరిజన సంఘం ఆధ్వర్యంలో ఆర్ డబ్ల్యూఎస్ అధికారి మల్లేష్‌కు వినతిపత్రం ఇచ్చారు. గత కొన్ని రోజుల నుం చి తండాకు తాగునీరు రాకపోవడంతో గిరిజనులు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని పేర్కొన్నారు. ట్యాంకర్ల ద్వారా వస్తున్న నీళ్లు కూడా సరిగా లేవన్నారు. ఆ నీటిని తాగి గిరిజను లు రోగాల బారిన పడుతున్నారని వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే సమస్యను పరిష్కరించాలని లేకపోతే ఆందోళలకు దిగుతాం అని వారు హెచ్చరించారు. కార్యక్రమం లో గిరిజన సంఘ మండల కార్యదర్శి అశోక్, ఎస్ఎఫ్ఐ నాయకులు శివవర్మ, భాస్కర్, తారసింగ్, రైతు సంఘం మండల కార్యదర్శి బాలపీరు తదితరులు పాల్గొన్నారు.

వివక్ష వీడాలి



గేమ్యానాయక్ తండా గిరిజనులపై వివక్షను వీడాలి. తండావాసులకు రక్షిత మంచినీరందించకపోతే ఆందోళనలు చేస్తాం.

-అశోక్, గిరిజన సంఘం మండల కార్యదర్శి

రక్షిత మంచి నీరందించాలి



ట్యాంకర్ల ద్వారా నీళ్ళు పోస్తున్నారు కానీ ఆ నీళ్ళు తాగడంతో గిరిజనులకు రోగాలు వస్తున్నాయి. వెంటనే రక్షిత మంచి నీరు అందించాలి.

- తారసింగ్

చాలా రోజులుగా కష్టాలు



చాలారోజుల నుంచి తాగు నీరు రావడం లేదు. మంచి నీరందించేందుకు అధికారులు, ప్రజాప్రతినిధులు కృషి చేయాలి. లేకపోతే ఆందోళనలు చేస్తాం.

- భాస్కర్

‘ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలి’

కొల్లాపూర్ రూరల్: ఎస్సీ వర్గీకరణను పార్లమెంట్‌లో ప్రవేశ పెట్టాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు పుట్ట పాగ రాము బుధవారం ఒక ప్రకటనలో పేర్కోన్నారు. ఎస్సీ వర్గీకరణ ద్వారానే ఎస్సీలకు సమ న్యాయం జరుగుతోందన్నారు. ఎస్సీ వర్గీకరణ ములంగా అభివృద్ధి ఫలాలలు ఎస్సీలకు సమానంగా అందుతాయి అన్నారు. పార్టీలు ఇచ్చిన హమీలను అమలు చేయాలన్నారు. అందుకు అనుగుణంగా పార్లమెంట్‌లో ఎస్సీ బిల్లును ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు.

రోడ్డు నిర్మించాలి

కుడికిళ్ల(కొల్లాపూర్ రూరల్): కుడికిళ్ల, తీర్నాంపల్లి మధ్య రోడ్డు నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాలకు చెందిన కొండల్, శ్రీనివాసులు, కాశీంలు బుధవారం ఒక ప్రకటనలో కోరారు. రోడ్డు లేక పోవడంతో అనేక ఇబ్బందులను ఎదుర్కొంటున్నామన్నారు. తీర్నాంపల్లి నుండి కిడికిళ్లకు చదువుకునేందుకు విద్యార్థులు కాలినడకన రావాల్సి వస్తోందన్నారు. కొల్లాపూర్‌కు కల్వకోల్ మీదుగా రావాలని, దీంతో వ్యయ ప్రయాసలు తప్పడం లేదని పేర్కొన్నారు. వెంటనే కుడికిళ్ల, తీర్నాంపల్లి గ్రామాల మధ్య రోడ్డు నిర్మాణం చేపట్టాలని వారు అధికారులను, ప్రజా ప్రతినిధులను కోరారు.

వైభవంగా గోపాలకృష్ణ కల్యాణం

కొల్లాపూర్: శ్రీకృష్ణాష్టమిని పురస్కరించుకుని కొల్లాపూర్‌లో బుదవారం కృష్ణుని వీధిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో మురళీ గోపాలుడి కల్యాణం నిర్వహించారు. ఈ ఉత్సవానికి మహిళలు, చిన్నారులు పెద్దఎత్తున హాజరయ్యారు. అనంతరం భక్తులకు అన్నదానం నిర్వహించారు. ఏటా ఈ వీధిలో గోపాలకృష్ణ కళ్యాణోత్సవంను ఘనంగా నిర్వహిస్తామని బరిగెల వేణుగోపాల్ యాదవ్ తెలిపారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు గాలి యాదవ్, జడ్పీటీసీ మాజీ మెంబర్ రాణి గాలియాదవ్, యాదవ సంఘం నాయకులు బరిగెల సత్యనారాయణ యాదవ్, బిచ్చయ్య యాదవ్, గోపన్న, బత్తుల మల్లయ్య, లింగస్వామి, బస్వలింగం, గనమౌని పరుశరాములు, కొండల్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.


కొల్లాపూర్‌లో కృష్ణుని వీధిలో గోపాల కృష్ణుని కల్యాణోత్సవం నిర్వహిస్తున్న భక్తులు

సినిమా సమాచారం

వెంకటేశ్వర: జయ జానకి నాయక
సత్యసాయి : లై

కొల్లాపూర్ సమాచారం

తహసీల్దార్	9000101488
వ్యవసాయాధికారి:	7288894354
ఎంపీడీఓ:	8008377455
ట్రాX స్కో ఏఈ:	9440813494
పంచాయతీ కమిషనర్	9951524815
సీఐ:	9440795725
ఎస్ఐ:	9440795711

గ్యాస్ సమాచారం

భారత్ గ్యాస్: 08501- 275384

మార్కెట్ ధరలు

వేరుశెనగ	5000
కందులు	5050
వరి(1010రకం)	1450
మొక్కజొన్న	1410

ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూ

హరితహారంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలి

- జడ్పీటీసీ సభ్యుడు వెంకటయ్య



పెద్దకొత్తపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న హరితహారం పథకంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని జడ్పీటీసీ సింగారం వెంకటయ్య బుధవారం ఆంధ్రజ్యోతి ఇంటర్వ్యూలో పేర్కొన్నారు.

మండలంలో 3వ విడత హరితహారంలో ఎన్ని మొక్కలు నాటనున్నారు?

మండలంలో 6లక్షల 80వేల మొక్కలు నాటేందుకు ప్రణాళిక సిద్ధం చేశాం. ఇప్పటి వరకు 2లక్షల 80వేల మొక్కలు నాటాం. ప్రతి పంచాయతీలో 40వేల మొక్కలు నాటాలి. వర్షాలు అనుకూలించక పోవడం, మొక్కల్లేనందున నాటడంలో కొంత జాప్యం జరుగుతోంది. మొక్కలు వచ్చిన వెంటనే నాటి లక్ష్యాన్ని పూర్తి చేస్తాం.

సంక్షేమ పథకాలు అర్హులందరికీ అందుతున్నాయా..?

ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు అన్ని వర్గాల వారికి అందేవిధంగా కృషి చేస్తున్నాం. గ్రామాల్లో ఎవరైనా అర్హులుంటే మా దృష్టికి తీసుకొని వస్తే వారికి న్యాయం జరిగేలా చూస్తాం.

ప్రభుత్వ కార్యాలయాల సొంత భవనాలకు నిధులు మంజూరయ్యాయా..?

మండల కేంద్రంలో సొంత భవనాల్లేని ప్రభుత్వ కార్యాలయాలకు సొంత భవనాల నిర్మాణం కోసం ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాం. నిధులు మంజూరైన వెంటనే ప్రభుత్వ కార్యాలయాలు ఏర్పాటు చేస్తాం.

మినీస్టేడియం కోసం కృషి చేశారా?

మండల కేంద్రనంలో మినీ స్టేడియం ఏర్పాటు చేయాలని గతంలో రాష్ట్ర పంచాయతీ రాజ్‌శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లాం. అప్పట్లో మంత్రి స్టేడియం నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు. మంత్రి సహకారంతో మినీ స్టేడియం ఏర్పాటుకు కృషి చేస్తున్నాను.



ఎక్కిన 'గట్టు'

- ఎత్తిపోతలకు త్వరలో మోక్షం
- ఎదురుచూపులకు ఫుల్‌స్టాప్
- డిజైన్ లో మార్పులు
- ప్రభుత్వానికి ప్రతిపాదనలు
- హర్షం వ్యక్తం చేస్తున్న రైతులు

ఆంధ్రజ్యోతి, గద్వాల : నడిగడ్డ ప్రాంత రైతాంగానికి తీపి కబురు అందనుంది. గట్టు ఎత్తిపోతల పథకానికి మోక్షం లభించనుంది. దశాబ్దకాలంగా ఎదురు చూస్తున్న రైతాంగానికి రెండేళ్లలో సాగునీరు అందే అవకాశం లభించనుంది. గట్టు, కేటీదొడ్డి, ధరూర్ మండలాల్లోని భూములకు సాగునీటి లభ్యత, అదనపు భూములు సాగులోకి రానున్నాయి. సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ (సీడీవో) ఇంజనీర్ల బృందం గట్టు ఎత్తిపోతల పథకానికి తుదిరూపం ఇచ్చారు. ఈమేరకు గట్టు ఎత్తిపోతలపై పదిరోజుల్లో ప్రభుత్వానికి నివేదికలు ఇవ్వనున్నారు. డిజైన్ మార్పుతో ఎత్తిపోతల పథక వ్యయం తగ్గడంతో పాటు సాగు పెరగడానికి అవకాశాలు అధికంగా ఉన్నాయి.

తగ్గనున్న అంచనా వ్యయం..

గట్టు ఎత్తిపోతల పథకం ఇప్పటికే మూడు సార్లు డిజైన్ల మార్పు పేరుతో కాలయాపన చేశారు. నాలుగో సారి చివరగా సెంట్రల్ డిజైన్ రిటైర్డ్ ప్రత్యేక ఇంజనీరు వారం రో జులు క్రితం గట్టు ఎత్తిపోతల పథకం నిర్మాణం జరిపే స్థలా న్ని పరిశీలించారు. ఆయన సూచనల మేరకు డిజైన్‌లో మ రిన్ని సవరణలు చేయాల్సిన పరిస్థితి ఏర్పడింది. గతంలో ఉ న్న నీటినిల్వల సామర్థ్యాన్ని 1.60నుంచి 1.75 టీఎంసీలకు రిజర్వాయర్ కేపాసిటీని పెంచాలని సూచించారు. గట్టు మం డలం పెంచికల్‌పాడు వద్ద నిర్మాణం తలపెట్టిన రిజర్వాయర్ వంకర్లు(కర్వ్) తగించాలని సూచించారు. గతంలో మోటార్లు, పంపులు, పైపులు వినియోగించకుండా రాజీవ్, ఇందిరా సాగర్ వద్ద మిగిలిన ఉన్న మోటార్లు, పైపులకు అనుగుణం గా డిజన్లు చేయాలనుకున్నారు. నీటిని ఎత్తిపోసే ప్రెజర్(ఒత్తిడి సామర్థ్యాన్ని) కూడ పంపులకు, మోటార్లకు అనుగుణంగా మార్చాలని సూచించారు. గతంలో కేటీదొడ్డి, గట్టు మండలాల పరిధిలో ఉన్న ఆరువేల ఎకరాల భూమిని సో లార్ ఉత్పత్తికి వినియోగించాలని భావించారు. ప్రస్తుతం వారు తీసుకోవడం లేదని తెలియడంతో ఆభూములు కూడా సాగులోకి తెచ్చేలా డిజైన్ మార్చాలని ఆదేశించారు. ఈ మా ర్పుతో గతంలో నిర్ధారించిన సాగు 28వేల నుంచి 33వేల ఎకరాల పెరిగే అవకాశం ఉంటుంది. ఈమేరకు డిజైన్‌లో మా ర్పులు చేసి ప్రభుత్వానికి పది రోజుల్లో నివేదికలు ఇవ్వనున్నారని ఇరిగేషన్ అధికారులు చెపుతున్నారు.

అదనపు జలాల తరలింపు

నెట్టెంపాడు నుంచి ప్రస్తుతం 20టీఎంసీల నీరు తీసుకునే అవకాశం ఉంది. గట్టు, కేటీదొడ్డి, ధరూర్ మండలాల నుంచి వర్షాల ద్వారా జూరాలకు చేరే నాలుగు టీఎంసీల నీటిని కూడా వాడే అవకాశం ఉంది. నాలుగు టీఎంసీలు కాకున్నా ప్రస్తుతం గట్టు ఎత్తిపోతల ద్వారా 2.80టీఎంసీల నీటిని తీసుకుంటే గట్టు ఎత్తి పోతలకి సాగునీరు సరిపోయే అవకాశం ఉంది. ఈమేరకు పెంచికల్‌పాడు వద్ద నిర్మాణం జరిపే 1.75 టీఎంసీల సామర్థ్యం కలిగిన రిజర్వాయర్ నుంచి గట్టు, కేటీ దొడ్డి మండలాల్లో ఉన్న 41చెరువులను నీటితో నింపడంతోపాటు రిజర్వాయర్‌లో 1.75టీఎంసీల నీరు నిల్వ ఉంచుకోవడానికి ప్రస్తుతం డిజైన్‌లో పొందుపరిచారు. నాలుగు టీఎంసీల సామర్థ్యం కలిగిన ర్యాలంపాడు రిజర్వాయర్ నుంచి గట్టు ఎత్తిపోతల పథకానికి నీటిని మళ్లిస్తారు. ర్యాలంపాడులో 1.50టీఎంసీల నీరు ఉన్న కూడ గట్టుకు నీటిని కాల్వల ద్వారా తీసుకెళ్లడానికి వీలు ఉండేలా ఎత్తిపోతలకి డిజైన్ మార్పులు చేస్తున్నారు.

దశాబ్దకాలంగా ఎదురు చూపులు

సముద్రమట్టానికి 400మీటర్ల ఎత్తుగా ఉండే ప్రాంతంగా గట్టు మండలం. ఈమండలానికి సాగునీరు అందించడం ఇరిగేషన్ శాఖ సవాల్‌గా పరిణమిస్తూ వస్తుంది. 2005లో అప్పటి సీఎం వైఎస్ రాజశేఖర్‌రెడ్డి గట్టు ఎత్తిపోతలకు అనుమతి ఇచ్చారు. హైలెవల్ కెనాల్ ద్వారా గట్టు మండలంలోని మూడు వేల ఎకరాలకు సాగునీరివ్వాలని నిర్ణయం తీసుకున్నారు. ఈక్రమంలో జరిగిన సర్వేల్లో భాగంగా హైలెవల్ కెనాల్ కంటే ఎత్తి పోతల పథకం నిర్మాణం చేపడితే 20 వేల ఎకరాలకు సాగునీరు అందుతుందని ప్రభుత్వానికి నివేదికలు ఇచ్చారు. ఈపథకం చేపట్టాలని అప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వంలో మంత్రిగా ఉన్న ఎమ్మెల్యే డీకే అరుణ ఒత్తిడి తీసుకు వచ్చా,రు. ఈమేరకు ప్రభుత్వం గట్టు ఎత్తిపోతల పథకానికి మంజూరు ఇచ్చింది. అనంతరం ఎన్నికల్లో టీఆర్ఎస్ అధికారంలోకి వచ్చింది. గట్టు ఎత్తి పోతల పథకాన్ని నిర్మాణం జరుపుతామని అసెంబ్లీలో సీఎం కేసీఆర్ ప్రకటించారు. నాటి నుంచి నేటి వరకు సర్వేలు, డిజైన్ల మార్పులతో కాలయాపన జరుగుతూ వస్తోంది. చివరకు 28 వేల ఎకరాలకు సాగు నీరు అందించడానికి గట్టు ఎత్తిపోతలకి రూపకల్పన చేశారు. రూ. 406కోట్ల నిధులు ఖర్చుఅవుతాయని అంచనా వేశారు. కానీ ఈ నివేదికను సెంట్రల్ డిజైన్ ఆర్గనైజేషన్ మరో మారు పరిశీలించాలని భావించడంతో వారం రోజుల కింద పరిశీలించి పలు మార్పులు చేశారు.

పెరగనున్న సాగు

గట్టు ఎత్తిపోతల పథకంలో కొత్త డిజైన్ల మార్పుతో నిర్మా ణం జరిగితే వ్యయం తగ్గడంతోపాటు, సాగు విస్తీర్ణం పెరుగునుంది. గతంలో రూ.406కోట్ల ఖర్చు అవుతుందని అంచనాలు వేశారు. కాని కట్టమలుపు(కర్వు) తగ్గించడం, రాజీవ్, ఇందిరా సాగర్‌కు సంబంధించిన పంపులను, మోటార్లను, పైపులను వినియోగించుకోవడంతో సాగు వ్యయం రూ.100కోట్ల మేర తగ్గే అవకాశంఉందని అధికారులు భావిస్తున్నారు. గతంలో ఉన్న 28వేల ఎకరాలకు సోలార్ విద్యుత్తుకు కేటాయింపులు చేస్తారనుకున్న ఐదు వేల నుంచి ఆరు వేల ఎకరాల భూములను కూడ సాగులోకి తీసుక రావడానికి ఎత్తి పోతల నీరు అందించాలని నిర్ణయం తీసుకోవడంతో 33 వేల ఎకరాల నుంచి 35 వేల ఎకరాల సాగు పెరిగే అవకాశం ఉంది. తుంగభద్ర నదిలో తుమ్మిళ్ల ఎత్తిపోతల పథకం, గట్టు ఎత్తిపోతల పథకం పూర్తివుతే.. కృష్ణా, తుంగభద్ర నదుల మధ్య ఉన్న నడిగడ్డ సస్యశ్యామలం కానుంది.

ప్రసవాల్లో వనపర్తి టాప్..!



(ఆంధ్రజ్యోతి, వనపర్తి): జిల్లాల పునర్విభజన తర్వాత రాష్ట్ర ప్రభుత్వం వైద్యారోగ్యశాఖ ప్రక్షాళనకు శ్రీకారం చుట్టింది. రోగులకు మెరుగైన సేవలు అందించడంతోపాటు మాతాశిశు మరణాలను తగ్గించి, పేదవాడికి వైద్యసేవలు అందుబాటులోకి వచ్చేలా చేయాలని సంకల్పించింది. ఇందులో భాగంగా ఆస్పత్రుల్లో అన్ని వసతులు కల్పించడంతో పాటు కేసీఆర్ కిట్‌ను అందుబాటులోకి తేవడంతో జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రుల్లో ప్రసవాల సంఖ్య పెరిగింది. జిల్లా కలెక్టర్ శ్వేతామహంతి ప్రత్యేకదృష్టి సారించడంతో ఈ ఫలితాలు మరింత మెరుగయ్యాయి. అందులో భాగంగానే ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు జానాభా నిష్పత్తిని బట్టి అత్యధికశాతం ప్రసవాలు రాష్ట్రంలోని వనపర్తి జిల్లాలోనే జరగడం హర్షణీయం. ఏప్రిల్ నుంచి ఇప్పటివరకు జిల్లా పరిధిలో 1568 ప్రసవాలు ప్రభుత్వాస్పత్రుల్లోనే జరిగాయి. అందులో అత్యధిక వాటా 976 సాధారణ ప్రసవాలు.. 592 శస్త్రచికిత్సల ద్వారా ప్రసవాలు నిర్వహించారు. వైద్యారోగ్యశాఖ సిబ్బంది కృతనిశ్చయంతో శ్రమిస్తుండటంతో రాష్ట్రంలోనే జిల్లా అగ్రస్థానంలో ఉన్నట్లు తెలుస్తోంది.

ఏ ఆస్పత్రిలో ఎన్ని ప్రసవాలు..

వనపర్తి జిల్లాలో మొత్తం 14 మండలాల్లో 15 ఆస్పత్రులు ఉన్నాయి. జిల్లాకేంద్రంలోని వంద పడకల ఆస్పత్రిలో అత్యధికంగా 372 సాధారణ ప్రసవాలు, 546 ఆపరేషన్లు చేశారు. తర్వాతి స్థానంలో ఆత్మకూరు ప్రభుత్వాస్పత్రిలో 75 సాధారణ ప్రవసాలు.. 39 సిజేరియన్లు జరిగాయి. జిల్లాలో ఆత్మకూరు, వనపర్తి, రేవల్లి ఆస్పత్రిల్లో మాత్రమే ఆపరేషన్లు నిర్వహిస్తున్నారు. మిగతా ఆస్పత్రుల్లో కేవలం సాధారణ ప్రసవాలు మాత్రమే నిర్వహిస్తున్నారు. జిల్లా ఏర్పాటుకు ముందు ఈ ఆస్పత్రుల్లో సాధారణ ప్రసవాల సంఖ్య చాలా తక్కువగా ఉండేది. ఫలితంగా పేద ప్రజలు ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి ఇబ్బందులు పడేవారు. అయితే ప్రస్తుతం జిల్లా అధికారగణంతో నిరంతర పర్యవేక్షణ పెరిగి, ప్రభుత్వాస్పత్రుల్లో సేవలు బాగా అందుతుండటంతో పేద, మధ్య, ధనిక వర్గానికి చెందిన ప్రజలు కూడా ప్రభుత్వ వైద్యశాలలకే వెళుతున్నారు.

కేసీఆర్ కిట్ తర్వాత మరింత ఎక్కువగా..

రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా కేసీఆర్ కిట్, అమ్మ ఒడి పథకాలను ప్రారంభించింది. దీనివల్ల ప్రభుత్వాస్పత్రుల్లో ప్రసవాలు చేయించుకునే వారికి రూ.12వేల పారితోషకం ఇస్తారు. అలాగే 16 వస్తువులతో కూడిన కేసీఆర్ కిట్‌ను బహూకరిస్తున్నారు. ఒకవేళ సాధారణ ప్రసవంలో ఆడపిల్ల పుట్టినట్లయితే అదనంగా మరో వెయ్యి కలిపి రూ. 13వేలు అందజేస్తున్నారు. ప్రైవేటు ఆస్పత్రులకు వెళ్లి వేలాది రూపాయాలు ఖర్చు ఎందుకు చేసుకోవాలని ప్రభుత్వాస్పత్రులకు ఎక్కువమంది క్యూ కడుతున్నారు. కొంతమంది ప్రభుత్వ ఉద్యోగుల సతీమణులకు ప్రభుత్వాస్పత్రుల్లోనే ప్రసూతి చేయిస్తున్నారంటే పరిస్థితో ఎంత మార్పు వచ్చిందో అర్థం చేసుకోవచ్చు.


ఈ కేసీఆర్ కిట్ పథకం లబ్ధిదారులు వివరాలు..

జూన్ 2 నుంచి ఇప్పటివరకు జిల్లాలో 811 మంది ఈ పథకం ద్వారా లబ్ధి పొందారు. ఇందులో ప్రభుత్వ పారితోషం 730 మందికి మాత్రమే ఇచ్చారు. ప్రసవాల కంటే పారితోషక లబ్ధిదారులు తక్కువ ఉండటానికి కారణం ప్రభుత్వం ఒకటి, రెండో కాన్పుల వరకే ఈ పథకాన్ని వర్తింపజేయడమే..

సౌకర్యాలు, సిబ్బంది కల్పిస్తే మేలు..

జిల్లాల విభజన తర్వాత వనపర్తి జిల్లాకేంద్రంలోని వంద పడకల ఏరియా ఆస్పత్రిని 250 పడకలకు అప్‌గ్రేడ్ చేస్తూ జిల్లా ఆస్పత్రిగా మార్చారు. అయితే అందుకు తగ్గట్లుగా సిబ్బంది స్థాయిని, సౌకర్యాలను పెంచలేదు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకునే విధానపరమైన నిర్ణయం కావడంతో జిల్లా వైద్యారోగ్యశాఖ అధికారులు ఉన్నంత సర్దుకుని మంచి ఫలితాలను సాధిస్తున్నాయి. అయితే ప్రక్షాళనపై దృష్టిపెట్టిన ప్రభుత్వం సౌకర్యాలు, సిబ్బంది కల్పనపై కూడా దృష్టి సారించాలని వారు కోరుతున్నారు.

ప్రసవాల్లో మనమే టాప్



రాష్ట్రంలో జనాభా నిష్పత్తి ప్రకారం తీసుకుంటే వనపర్తి జిల్లాలో ప్రసవాల సంఖ్య ఎక్కువగా ఉంది. జిల్లా ఆస్పత్రిగా అప్‌గ్రేడ్ చేయడం వల్ల సిబ్బంది సరిపోని మాట వాస్తవమే. రాష్ట్ర ప్రభుత్వమే విధానపరమైన నిర్ణయం తీసుకోవాలి. అలాగే బాలింత తరపు బంధువులు పోస్ట్ ఆపరేటివ్ వార్డులోకి చెప్పులు వేసుకోని రాకూడదు. అలా రావడం వల్ల ఇన్‌ఫెక్షన్ సోకుతోంది. సెక్యూరిటీలను నియమించాలని భావిస్తున్నప్పటికీ కోర్టులో కేసు ఉన్నందున ఎలాంటి నిర్ణయం తీసుకోవడం లేదు.

- డీఎంహెచ్ఓ శ్రీనివాసులు

చిరకాల ప్రతిక్షణం

- సుధీర్ఘ నిరీక్షణకు తెర
- రేపు విడుదల కానున్న 'ప్రతిక్షణం' సినిమా
- అన్ని పాటలు రాసిన నల్లమల ప్రాంతానికి చెందిన అలరాజు
- ఇప్పటివరకు వంద రకాల పాటలు రచన



ప్రతిక్షణం సినిమా ఆడియో వేడుకలో ప్రముఖులు

పదర: కలులుకనండి వాటిని సాకారం చేసుకోండి అన్నాడు దివంగత మాజీ రాష్ట్రపతి అబ్దుల్ కలాం. వాటిని బాగా వంటపట్టించుకున్నాడు నాగర్‌కర్నూల్ జిల్లా అచ్చంపేట డివిజన్‌లోని పదర మండల కేంద్రానికి చెందిన అలరాజు. ఇంటర్ చదువుతున్నపుడు గేయ సాహిత్యంపై ఆసక్తి పెంచుకున్నాడు. ఆ ఆసక్తితోనే డిగ్రీలో స్వయంగా పాటలను రాసి కళాశాలలోని వివిధ కార్యక్రమాల్లో పాడి వినిపించేవాడు. అప్పుడు అందరూ మెచ్చుకోక విమర్శించినా డీలా పడలేదు. విమర్శనే కసిగా తీసుకున్నాడు. ఆరేళ్ల పాటు దీక్షతో శ్రమించి పాటలు రాసేవాడు. అందులో భాగమే నల్లమల నేపథ్యంలో సాగిన "ప్రతిక్షణం" సినిమాకు పాటలు రాసి తన కలను సాకారం చేసుకున్నాడు. ఇటీవలే ఈ సినిమా ఆడియో త్రిపుల్ ప్లాటినం డిస్క్ వేడుకను కూడా జరుపుకుని అందరిని మన్ననలు పొందింది. ఈ నెల 18న ఈ చిత్రం విడుదల కానుంది.

లక్ష్యం..

సినిమాలకు పాటల సహిత్యాన్ని అందిస్తూ ప్రతి శ్రోత మన్ననలు పొంది వారి మనుసులో సుస్థిర స్థానం సంపాదించుకోవడం ఈయన లక్ష్యం. ఇంకా మరిన్ని మంచి సినిమాలకు పాటలు రాస్తూ నల్లమల కీర్తిని ఇనుమడింప జేసేందుకు ఆయన ముందుకు వెళుతున్నాడు.

కుటుంబ నేపథ్యం..

ఈయన తల్లిదండ్రులు పోకల కారి గోరోజి, సుగుణమ్మలు నిరుపేద కుటుంబం. వారికి ఈయన రెండో సంతానం. ప్రాథమిక విద్యను గ్రామంలోనే పది వరకు విద్యను కొనసాగించాడు. ఇంటర్ అమ్రాబాద్, డిగ్రీ కొండనాగులలోని ఉమామహేశ్వర డిగ్రీ కళాశాలలో చదివాడు. అనంతరం హైదరాబాద్‌లో డిగ్రీ చదివాడు. అంతటితో ఆగకుండా ఎం.కాం పూర్తి చేశాడు.

రచనకు శ్రీకారం..

గత ఎన్నికల ముందు
"మీ తలరాతలను మార్చు..
నేతల రాతను మార్చు..
నీ ఓటే చీకటిని వెలుగుగా మార్చు...." అంటూ రాసిన గీతం రాశాడు.

స్వచ్ఛభారత్ ప్రచారం కోసం

"పదరా ముందుకు నిజంగా....
మనకే మేలిదికదా....
చెడును చెత్తను క్రమంగా......తొలగించే సదా...." వంటి గీతాలు రాశాడు. ఈ గేయాలను ప్రభుత్వం గుర్తించి ప్రశంసించింది.

ఎదుగుదలకు అండగా ఉంటా..

- ఎమ్మెల్యే గువ్వల బాలరాజు : నల్లమలకు చెందిన యువకుడు అలరాజు సినీగేయ రచయితగా మారడం హర్షణీయం. అన్ని వేళలా ఆయన ఎదుగుదలకు అండగా ఉంటా. ఆయన అనుకున్న లక్ష్యాలను చేరుకుని అందరి హృదయాల్లో మంచి స్థానం సంపాదించి నల్లమలకు మంచి పేరుతేవాలని ఆకాంక్షిస్తున్నా.

నావేదన ప్రతిక్షణం తీర్చింది..

- అలరాజు : పురిటినొప్పుల బాధ అనుభవించిన తల్లిలా నా అనుభవం ఇప్పుడే జన్మనిచ్చిన బిడ్డలా "ప్రతిక్షణం" తీర్చింది. నా చిరకాల స్వప్నం గేయ రచన. దానికోసం నేను పడిన వేదన బాధ, కష్టాలు అన్నీఇన్నీ కావు. ఆరేళ్ల నా మౌన పోరాటం నా కలం ద్వారా ఈ సమాజంతో మాట్లాడాను. అందులో కొన్ని "ప్రతిక్షణం" సినిమా పాటలతో చూపాను. సినీగేయ రచయితగా మీ ముందుకు రావడం ఆనందంగా ఉంది. నా తల్లిదండ్రులు, మా ఊరు, ఈ ప్రాంతం, నా స్నేహితులు నాకందించిన తోడ్పాటుకు ఆజన్మాంతం రుణ పడి ఉంటా.

ఓడీఎఫ్‌లో పాలమూరు ఓకే..

- వెనుకంజలో బాదేపల్లి, పేట మున్సిపాలిటీలు
- పాలమూరులో 8221 మరుగుదొడ్ల నిర్మాణాలు
- నారాయణపేటలో 1394, జడ్చర్లలో 1027
- ముగిసిన 100 శాతం నిర్మాణాల లక్ష్యం
- పేట, బాదేపల్లి వెనుకబడటంతో అకౌంట్లు ఫ్రీజ్

మహబూబ్‌నగర్ : మున్సిపాలిటీలలో 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణాలే లక్ష్యంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న స్వచ్ఛభారత్ కార్యక్రమం ఒక అడుగు ముందుకు, రెండడుగులు వెనక్కి అన్ని విధంగా మారింది. జిల్లాలోని మూడు మున్సిపాలిటీలలో స్పెషల్‌గ్రేడ్ మున్సిపాలిటీ అయిన పాలమూరులో 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణం పూర్తవగా, నారాయణపేట, బాదేపల్లి మున్సిపాలిటీలో లక్ష్యాన్ని చేరుకోవడంలో వెనుకబడ్డాయి. అనుకున్న సమయానికి 100 శాతం మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టకపోవడంతో ఆ మున్సిపాలిటీల అకౌంట్లను ఫ్రీజ్ చేశారు. ఆగస్టు 15నాటికి రాష్ట్రంలోని అన్ని మున్సిపాలిటీలలో 100 శాతం ఓడీఎఫ్ (బహిరంగ మల విసర్జన రహితం) చేయాలని నిర్ణయించారు. ఇందులో భాగంగా మున్సిపాలిటీలలో అధికారులు రెండు నెలల పాటు ఇంటింటికి తిరిగి సర్వే నిర్వహించారు. ప్రతి ఇంటికి వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్మాణం ఉండేలా ఎంపిక చేశారు. మరుగుదొడ్లలేని వాటితో పాటు, సెప్టిక్ ట్యాంక్‌లు లేకుండా నేరుగా మురుగుకాలువల్లోకి వదలడం వంటి వాటిని గుర్తించి, లబ్ధిదారుల జాబితాను తయారు చేశారు.

నెలరోజులుగ వేగవంతం

అయితే మొదట్లో మందకొడిగా సాగినా నెలరోజుల క్రితం పురపాలిక శాఖ మంత్రి కేటీఆర్ ఆగష్టు 15 నాటికి అన్ని మున్సిపాలిటీలను 100 శాతం ఓడీఎఫ్‌లుగా ప్రకటించాలని, లేని పక్షంలో సంబంధిత మున్సిపాలిటీల అధికారులపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరికలు జారీచేశారు. దీంతో నెలరోజుల నుంచి నిర్మాణాలు ఊపందుకున్నాయి. అధికారులు, సిబ్బంది ఇల్లిల్లు తిరిగి లబ్ధిదారులతో మాట్లాడుతూ నిర్మాణాలు చేపట్టేలా కృషిచేస్తున్నారు. పాలమూరు మున్సిపాలిటీలో రాష్ట్రంలోనే వరంగల్ తరువాత ఎక్కువ నిర్మాణాలు చేపట్టారు. మున్సిపాలిటీలో 8221 మరుగుదొడ్ల నిర్మాణాలు చేపట్టారు. వీటికోసం ఇప్పటికే రూ.8.7 కోట్లు ఖర్చుచేశారు. రెండ్రోజుల క్రితమే పాలమూరులో 100 శాతం నిర్మాణాలు పూర్తిచేసి ఓడీఎఫ్‌గా ప్రకటించుకున్నారు. నారాయణపేట మున్సిపాలిటీలో 1394 నిర్మాణాలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకుని ఇప్పటివరకు 1150 నిర్మాణాలు పూర్తిచేశారు. మరో 244 ప్రగతిలో ఉండగా, వీటికి మొదటి విడత బిల్లులు కూడా చెల్లించారు. బాదేపల్లిలో 1027 మరుగుదొడ్ల నిర్మాణాలకు గాను 706 నిర్మాణాలు పూర్తవగా, 321 మరుగుదొడ్ల నిర్మాణంలో ఉన్నాయి.

అకౌంట్లు ఫ్రీజ్

అయితే అనుకున్న సమయానికి లక్ష్యాలు పూర్తి చేయకపోవడంతో బాదేపల్లి, నారాయణపేట మున్సిపాలిటీల అకౌంట్లను ఫ్రీజ్ చేశారు. ఈనెల 2 నుంచే ఈ రెండు మున్సిపాలిటీలతో పాటు ఉమ్మడి జిల్లాలోని వనపర్తి, అయిజ, గద్వాల మున్సిపాలిటీలలోనూ అకౌంట్లను ఫ్రీజ్ చేశారు. ఈ మున్సిపాలిటీలలో కేవలం సిబ్బంది జీతాలకు సంబంధించిన 01,02,03 అకౌంట్లు మినహా కాంట్రాక్టర్లు, ఇతర లావాదేవీలకు సంబంధించిన అకౌంట్లన్నింటినీ సీజ్ చేశారు.



నారాయణపేటలో పూర్తి చేసిన మరుగుదొడ్డి నిర్మాణం

అద్దె భవనమైనా ఫలితాలు అదుర్స్

జిల్లా ఉత్తమ స్వచ్ఛ విద్యాలయ పురస్కారాన్ని అందుకున్న పేట ప్రభుత్వ అభ్యాసన ఉన్నత పాఠశాల



మంత్రి లక్ష్మారెడ్డిచేతులమీదుగా పురస్కారం అందుకుంటున్న హెచ్ ఎం భూపాల్‌రెడ్డి

నారాయణపేట: అద్దె భవనంతో అవస్థలను ఎదుర్కొంటూ ఉపాధ్యాయుల సమష్టి కృషితో విద్యార్థులు క్రమశిక్షణతో మెలుగుతూ పాఠశాల పనితీరు అదుర్స్ అని చెప్పవచ్చు. 2016- 17 విద్యా సంవత్సరానికి గాను జిల్లా వ్యాప్తంగా పది పాఠశాలలు స్వచ్ఛ విద్యాలయ పురస్కారంకు ఎంపిక కాగా అందులో రెండు ఉన్నత పాఠశాలల్లో ఒకటి నారాయణ పేట ప్రభుత్వ అభ్యాసన ఉన్నత పాఠ శాలకు ఈ పురస్కారం లభించడం విశే షం. స్వతంత్ర్య దినోత్సవం సందర్భంగా జిల్లా కేంద్రంలో మంత్రి లక్ష్మారెడ్డి, జిల్లా కలెక్టర్ రొనాల్డ్ రోస్, డీఈఓ సోమిరెడ్డిల చేతుల మీదుగా ఉత్తమ పురస్కారాన్ని హెచ్ ఎం భూపాల్‌రెడ్డి అందుకున్నారు. 1947లో ప్రాథ మిక పాఠశాలగా, 67లో ప్రాథమికోన్నత పాఠ శాలగా, 2002లో ఉన్నత పాఠశాలగా దశాబ్దాల చరిత్రగల ప్రభుత్వ అభ్యాసన ఉన్నత పాఠశాల ప్రస్తుతం అద్దె భవనంలో కొనసాగుతూ మూడు ముక్కలై సమస్యల సుడి గుండంలో సతమత మౌతున్నా, వీటన్నింటిని అదిగమించి ప్రధానోపాధ్యాయుడు భూపా ల్‌రెడ్డి, తోటి ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ తీసుకొని చక్కటి విద్యా బోధనతో పాటు పాఠశాలలో మరుగుదొడ్లు, మూత్రశాలలు సుచి శుభ్రతగా ఉంచేలా చూస్తున్నారు. 6నుంచి పదో తరగతి వరకు తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో 374 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తుండగా ప్రవేటు పాఠశాలలకు ధీటుగా విద్యాభ్యాసం కొనసాగడం అనునిత్యం తాగేందుకు మినరల్ వాటర్, విద్యార్థులకు వ్యక్తిగత పారిశుధ్యంపై ఎప్పటికప్పుడు ఉపాధ్యాయులు చైతన్య పరుస్తున్నారు. భోజనాలు చేసే ముందు విద్యార్థులు తమ చేతులను శుభ్రంగా కడుక్కోవడం, తరగతి గదులను శుభ్రంగా ఉంచుకోవడం వంటి స్వచ్ఛతకు కేర్ ఆఫ్ అడ్రస్‌గా ఈ పాఠశాల కొనసాగుతుంది.

పాఠశాల పనితీరు బేష్..

ఇక్కడి ప్రాథమిక పాఠశాల శిథిలావస్తకు చేరడంతో గత ఏడాది ఈ పాఠశాలను ఎమ్మెల్యే ఎస్ఆర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ రొనాల్డ్ రోస్‌లు సందర్శించి ప్రత్యామ్నాయంగా ఈ పాఠశాలను ఖాళీ చేయించి ప్రాథమిక పాఠశాల ఒకటి నుంచి ఐదు తరగతులను జంగిడి గడ్డ ప్రభుత్వ పాఠశాలకు తరలించారు. కాగా ఉన్నత పాఠశాల ఆరునుంచి పదో తరగతి వరకు అద్దె భవనంలో కొనసాగుతుంది. ఇంగ్లీష్ మీడియం తరగతులు లాల్ మస్జీద్ ఉర్దూ మీడియం పాఠశాలలో కొనసాగుతున్నాయి. 15 మంది ఉపాధ్యాయులు ఉండగా తెలుగు 1 సాంఘీక 2 పోస్టులు ఖాళీ ఉన్నాయి. గత ఏడాది పది పరీక్షల్లో ఈ పాఠశాలకు సంబందించి తెలుగు మీడియంలో 52 మందికి గాను 45మంది ఉత్తీర్ణులు కాగా వర్షా, చిన్న సాయమ్మలు 9.2 గ్రేడింగ్ సాధించారు. ఇంగ్లీష్ మీడియంలో 11 మంది పాసై వంద శాతం ఉత్తీర్ణతతో భువన చంద్ర 9.2 గ్రేడింగ్ సాధించడం విశేషం.



విద్యార్థులను పరిశీలిస్తున్న హెచ్ ఎం



అద్దె భవనంలో కొన సాగుతున్న అభ్యాసన ఉన్నత పాఠశాల

సొంత భవనం కేటాయించాలి..



ప్రభుత్వ అభ్యాసన ఉన్నత పాఠశాలతో పాటు ప్రాథమిక పాఠశాల ఒకే చోట కొనసాగేలా చూసిసొంత భవనం కెటాయించాలి. పరిశుభ్రతకు నిలయంగా ఉన్న పాఠశాలకు స్వచ్ఛ విద్యా లయ పురస్కారం రావడం ఆనందదాయకం.

- శివకుమార్, ఎస్ఎంసీ చైర్మన్ ప్రభుత్వ అభ్యాసన ఉన్నత పాఠశాల

సంతోషాన్ని నింపింది..



జిల్లా స్థాయిలో స్వచ్ఛ విద్యాలయ్ పురస్కారం అవార్డును అందుకోవడం చాలా సంతోషంగా ఉంది. సమస్యలు ఉన్నా ఉన్నదాంట్లోనే ఉపాధ్యాయుల సమిష్టికృషి, విద్యార్థుల చొరవ, అందరి సహకారంతో పాఠశాలను సుచి శుభ్రతతో చక్కటి బోధన అందిస్తు ముందుకు సాగుతున్నాం.

- భూపాల్ రెడ్డి, హెచ్ఎం, ప్రభుత్వ అభ్యాసన ఉన్నత పాఠశాల

సూక్తి

ఎంత గొప్ప స్థానానికి చేరినా సరే విద్యార్థిగానే ఉండు. అది నిన్ను మరింత ఉన్నత స్థానానికి తీసుకెళుతుంది.

- సర్వేపల్లి రాధాకృష్ణ

నవ్వుల్ నవ్వుల్

టీచర్ : మీ ఇంట్లో దొంగలు పడ్డారట కదా నిజమేనా!

వెంగళప్ప : అవును

టీచర్ : వాళ్లను చూసి నువ్వు భయంతో దాక్కున్నావట కదా.

వెంగళప్ప : నేను భయంతో దాక్కోలేదు.

టీచర్ : మరి!

వెంగళప్ప : మా ఇంట్లో విలువైన వస్తువులు ఏమీ లేకపోవడం మూలంగా దొంగలకు ముఖం చూపించడానికి సిగ్గేసింది.

జంతర్‌మంతర్

ఈ కింది పదాలను సరిచేయండి

1. వియలం ▸ ....
2. ప్రయళం ▸ ....
3. నయంన ▸ ....

- పత్తిపాక అంకిత, కోరుట్ల

కొంటె ప్రశ్న

సముద్రం మధ్యలో ఏముంటుంది?



10,000 ఆమ్లెట్ ఫెస్టివల్

ఇంట్లో ఆమ్లెట్ రుచి చూడటం అందరూ చేసేదే. హోటల్‌కెళ్తే డబల్ ఎగ్ ఆమ్లెట్‌ను ఆర్డర్ చేస్తాం. కానీ ఏకంగా పది వేల కోడిగుడ్లతో ఆమ్లెట్ వేయడం ఎక్కడైనా చూశారా? బెల్జియంలోని మాల్‌మెడి పట్టణంలో నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవంలో అలా ఆమ్లెట్ వేశారు. కోడిగుడ్లలో ఫిప్రోనిల్ అనే విషపదార్థం ఉందంటూ వార్తలు రావడంతో ఆ భయాన్ని పోగొట్టేందుకు ఈ ఆమ్లెట్ ఉత్సవాన్ని నిర్వహించారు.

రోజూ గుడ్డు తినండి. ఆరోగ్యంగా ఉండండి అని టీవీల్లో చూస్తుంటాం. డాక్టర్లు సైతం కోడిగుడ్డు ఆరోగ్యానికి మంచిదని చెబుతుంటారు. అయితే యూరప్ దేశాల్లో నిర్వహించిన తనిఖీల్లో కోడిగుడ్లలో ప్రమాదకరమైన ఫిప్రోనిల్ అనే ఇన్‌సెక్టిసైడ్(పురుగులను చంపే రసాయన పదార్థం) ఉన్నట్లు తేలిందని వార్తలు వెలువడ్డాయి. యూరోపియన్ యూనియన్ ఫుడ్ సేఫ్టీ అలర్ట్ సిస్టమ్ ఈ విషయాన్ని ధృవీకరించింది. బెల్జియంతో పాటు నెదర్లాండ్, జర్మనీ వంటి దాదాపు 18 దేశాల్లో ఈ రకమైన రసాయనం ఉన్న గుడ్లు ఉన్నట్లు వార్తలు గుప్పుమన్నాయి. ఇది ఆ నోట ఈ నోట జనాల్లోకి పాకిపోయింది. దాంతో ప్రజలు గుడ్లు తినడం మానేశారు. అయితే యూరప్



దేశాల్లో ఉత్పత్తి అయ్యే గుడ్లతో ఎలాంటి ప్రమాదం లేదని, హాంకాంగ్ నుంచి కల్తీ గుడ్లు వచ్చి చేరాయని వ్యాపార వర్గాలు అంటున్నాయి. అయితే అప్పటికే జరగరాని నష్టం జరిగిపోయింది. ప్రజలు కొన్ని లక్షల గుడ్లను నాశనం చేశారు. ఫిప్రోనిల్ ఉండే అవకాశం ఉన్న గుడ్లన్నింటినీ సూపర్‌మార్కెట్లలో నుంచి తొలగించారు. ఈ దెబ్బకు దాదాపు 180 పౌల్ట్రీ పరిశ్రమలు మూతపడ్డాయి.

ఆమ్లెట్ ఫెస్టివల్‌తో మళ్లీ కళకళ

ప్రజల్లో ఉన్న భయాన్ని తొలగించేందుకు ఆమ్లెట్ ఫెస్టివల్‌ను వేదికగా చేసుకోవాలని నిర్ణయించాయి వ్యాపార వర్గాలు. ఆమ్లెట్ ఫెస్టివల్ నిర్వహించడం ఇదే మొదటిసారి కాదు. రెండు దశాబ్దాలుగా ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. 'ఆమ్లెట్ ఫెస్టివల్‌ను 22 ఏళ్లుగా నిర్వహిస్తున్నారు. ఇది సంప్రదాయంగా వస్తోంది. ఇప్పుడు కోడిగుడ్లతో ప్రమాదం అని భయపడి ఫెస్టివల్ నిర్వహించకుండా ఉండలేం' అని బెల్జియంకు చెందిన ఒక కుటుంబం అభిప్రాయపడింది. నిర్వాహకులు సైతం వెనకంజ వేయకుండా ఆమ్లెట్ ఫెస్టివల్‌ను నిర్వహించారు.

ఆమ్లెట్ ఎలా వేశారంటే...!

ముందుగా నాణ్యమైన గుడ్లను వ్యాపారస్తుల నుంచి, సరఫరాదారుల దగ్గర నుంచి సేకరించారు. పట్టణంలోని సెంటర్‌లో కట్టెల పొయ్యి ఏర్పాటు చేశారు. 4 మీటర్ల వైశాల్యం ఉన్న ప్యాన్ పెట్టారు. అందులో కోడిగుడ్లను కొడుతూ బాగా కలియబెట్టారు. తరువాత ఆమ్లెట్‌లుగా వేస్తూ ఫెస్టివల్‌కు వచ్చిన వారందరికీ పంచారు. 'మా స్థానిక ఉత్పత్తులపై, మా సరఫరాదారులపై మాకు పూర్తి నమ్మకం ఉంది. మేం నిర్వహించిన ఆమ్లెట్ ఉత్సవానికి ఇంత మంది హాజరుకావడం కూడా ఆనందంగా ఉంది. ప్రజల్లో కొంత భయం మాట ఉన్న నిజం, అయితే ఇక్కడికి వచ్చిన వారి సంఖ్యను చూస్తే ముందున్నవి మంచి రోజులేనని అనిపిస్తోంది' అని కార్యక్రమానికి గ్రాండ్‌మాస్టర్‌గా పనిచేసిన గిల్లిస్ అన్నారు. గతంలోనూ బెల్జియంలో ఇలాంటి రూమర్ వ్యాపించింది. చికెన్, గుడ్లలో కార్సినోజన్‌గా పిలిచే డైఆక్సిన్ అనే విషపదార్థం ఉన్నట్లు వార్తలు వెలువడ్డాయి. అప్పటి నుంచి ఏటా ఫెస్టివల్‌ను నిర్వహిస్తూ వస్తున్నారు.

చుక్కలు కలపండి



టంగ్‌ట్విస్టర్స్

1. It's not the cough that carries you off,it's the coffin they carry you off in!
2. I wish you were a fish in my dish
3. Dust is a disk's worst enemy.
4. She said she should sit. , She said she should sit.

రంగులు వేయండి



దారి కనుక్కోండి



జంబ్లింగ్ వర్డ్స్

ఈ కింది పదాలను సరిచేయండి

1. UORF ▸ ....
2. RAGE ▸ ....
3. RWEA ▸ ....

- గుర్రాల సాయిసుధ, మెట్‌పల్లి

జవాబులు

జంతర్‌మంతర్ : 1. విలయం 2. ప్రళయం 3.నయనం

జంబ్లింగ్ వర్డ్స్ : 1.FOUR 2.GEAR 3.WEAR

కొంటె ప్రశ్న : నీళ్లే ఉంటాయి.

‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?

1. 2020, 2024, 2028 ఒలింపిక్స్‌లో భారత ప్రమాణాల మెరుగుదలకు కావాల్సిన సూచనల నివేదికను కేంద్ర క్రీడల శాఖకు సమర్పించిన ఎనిమిది మంది సభ్యుల కమిటీలో లేనివారు?
ఎ) పుల్లెల గోపిచంద్ బి) వీరేన్ రస్కిన్హ
సి) మిల్కాసింగ్ డి) అభినవ్ బింద్రా

2. భారత సుప్రీంకోర్టు తదుపరి, 45వ ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు ఎంపికయ్యారు?
ఎ) జస్టిస్ ఎన్.వి.రమణ బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ రంజన్ గగోయ్
డి) జస్టిస్ సంజన్ కిషన్ కాలే

3. కెన్యా అధ్యక్షుడిగా ఇటీవల తిరిగి ఎవరు ఎన్నికయ్యారు?
ఎ) ఊహురు కెన్యాట్ట బి) డేనియల్ అరప్ మాయి
సి) జోమ్ కెన్యాట్ట డి) మవాయి కిబాకి

4. 2017 ఆగస్టు 11న ముప్పవరపు వెంకయ్య నాయుడు భారతదేశానికి ఎన్నో ఉపరాష్ట్రపతిగా ప్రమాణస్వీకారం చేశారు?
ఎ) 15 బి) 14 సి) 16 డి) 13

5. కేంద్ర సెన్సార్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) ప్రసూన్ జోషి బి) విద్యాబాలన్
సి) పహలాజ్ నిహాలని డి) అదూర్ గోపాలకృష్ణన్

6. 2017లో లండన్ వేదికగా జరిగిన ‘ప్రపంచ అథ్లెటిక్ చాంపియన్‌షిప్’ జావెలిన్ త్రో విభాగంలో ఫైనల్‌కి చేరిన తొలి భారతీయుడు?
ఎ) నీరజ్ చోప్రా బి) దవింద్‌సింగ్ ఖాంగ్
సి) వికాస్‌గౌడ్ డి) అనిల్‌కుమార్

7. ప్రపంచ జీవ ఇంధన దినోత్సవం?
ఎ) ఆగస్టు 12 బి) ఆగస్టు 10
సి) ఆగస్టు 15 డి) ఆగస్టు 9

8. పర్యావరణ హానికరమైన 50 మైక్రాన్లలోపు ప్లాస్టిక్ బ్యాగ్‌లను ‘నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్’ ఇటీవల ఏ ప్రాంతంలో నిషేధించింది?
ఎ) చెన్నై బి) బెంగళూరు సి) కోల్‌కతా డి) ఢిల్లీ

9. పేదలకు అతి తక్కువ ధరకు మందులను విక్రయించే ‘ప్రధానమంత్రి భారతీయ జనౌషధి పరియోజన(పిఎంబిజెపై)’ కేంద్రాలను 1000కి పైగా ఏర్పాటు చేయడానికి కేంద్రంతో ఇటీవల ఒప్పందం కుదుర్చుకొన్న రాష్ట్రం?
ఎ) బీహార్ బి) ఉత్తరాఖండ్
సి) ఉత్తరప్రదేశ్ డి) హర్యాన

10. 2017 నవంబరు 28న జరిగే ‘ప్రపంచ భాగస్వామ్య సదస్సు’కు ఆతిథ్యమిస్తున్న నగరం?
ఎ) అహ్మదాబాద్ బి) కాన్పూర్
సి) మద్రాస్ డి) హైదరాబాద్

11. మసూమా ఎబ్టేకర్, మౌలావర్ధి అనే మహిళలు ఏ దేశానికి ఉపాధ్యక్షులుగా ఇటీవల నియమితులయ్యారు?
ఎ) ఇరాన్ బి) పాకిస్థాన్ సి) ఇరాక్ డి) జోర్డాన్

12. పాకిస్థాన్ క్రికెట్ బోర్డు నూతన చైర్మన్?
ఎ) షహర్యార్‌ఖాన్ బి) నజమ్ సేథి
సి) జహీర్ అబ్బాస్ డి) జావెద్ మియందాద్

13. కేంద్ర స్వయం సహాయక సంఘాల కార్యక్రమాల డిజిటలైజేషన్ కోసం ‘ఈ-శక్తి’ అనే కార్యక్రమం నిర్వహిస్తున్న సంస్థ?
ఎ) స్మాల్ ఇండస్ట్రీస్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
బి) ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
సి) రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా
డి) నేషనల్ బ్యాంక్ ఫర్ రూరల్ అండ్ అగ్రికల్చర్ డెవలప్‌మెంట్

14. 'BIMSTEC'కి సంబంధించి సరైనది?
ఎ) బే ఆఫ్ బెంగాల్ ఇనిషియేటివ్ ఫర్ మల్టీ సెక్టోరల్ టెక్నికల్ అండ్ ఎకనమిక్ కోఆపరేషన్
బి) 1997 జూన్ 6న ప్రారంభం
సి) సభ్యదేశాలు - బంగ్లాదేశ్, ఇండియా, మయన్మార్, థాయ్‌లాండ్, భూటాన్, నేపాల్, శ్రీలంక డి) పైవన్నీ

15. 2017 ఆగస్టు 8న 'BIMSTEC' దేశాలు తమ తొలి విపత్తు నిర్వహణ విన్యాసాలను ఏ నగరంలో ప్రారంభించాయి?
ఎ) థింపు(భూటాన్)
బి) జయవర్ధనపుర కొట్టె(శ్రీలంక)
సి) న్యేపిడా(మయన్మార్)
డి) న్యూఢిల్లీ(ఇండియా)



ఎస్.మహిపాల్‌రెడ్డి
సీనియర్ ఫ్యాకల్టీ

16. అయోధ్య వివాదానికి సంబంధించి అన్ని కేసుల పరిశీలనకు సుప్రీం కోర్టు ఇటీవల నియమించిన ముగ్గురు జడ్జీల కమిటీకి నేతృత్వం వహిస్తున్నది?
ఎ) జస్టిస్ జాస్తి చలమేశ్వర్
బి) జస్టిస్ దీపక్ మిశ్రా
సి) జస్టిస్ కురియన్ జోసఫ్
డి) జస్టిస్ రోహింటన్ ఫాలి నారిమన్

17. 2017కి గాను UEFA సూపర్ కప్ ఫుట్‌బాల్ టోర్నీ విజేత?
ఎ) రియల్ మాడ్రిడ్ క్లబ్
బి) యునైటెడ్ మాంచెస్టర్స్ క్లబ్
సి) బార్సిలోన క్లబ్ డి) మిలాన్ క్లబ్

18. 2017 ఆగస్టులో కేంద్ర పర్యావరణ మంత్రిత్వ శాఖ ‘ప్రపంచ ఏనుగుల దినోత్సవం’ సందర్భంగా ‘గజయాత్ర’ ప్రచార కార్యక్రమం ప్రారంభించింది. ‘ఏనుగుల దినోత్సవం’ ఎప్పుడు?
ఎ) ఆగస్టు 16 బి) ఆగస్టు 9
సి) ఆగస్టు 8 డి) ఆగస్టు 12

జి.కె. అండ్ కరెంట్ అఫైర్స్



19. అంగారక గ్రహంపై మేఘాల దృశ్యాలను చిత్రీకరించిన ‘క్యూరియాసిటీ’ రోవర్ ఏ దేశానికి చెందింది?
ఎ) జపాన్ బి) రష్యా సి) ఇండియా డి) అమెరికా

20. 2017 అక్టోబరు 19 నుంచి 29 వరకు రష్యా, భారత్ సంయుక్తంగా నిర్వహించనున్న సైనిక విన్యాసాలు?
ఎ) వరుణ బి) గరుడ సి) ఇంద్ర డి) మిత్రశక్తి

21. పదవికి రాజీనామా చేసిన గురుదీప్‌సింగ్ సప్పాల్ స్థానంలో నియమితులైన రాజ్యసభ టి.వి. నూతన సిఇఒ?
ఎ) సూర్యప్రకాశ్ బి) వెంపటి శశిశేఖర్
సి) శోభానేన్ డి) మృదులాసిన్హా

22. 2017 ఆగస్టు 9, 10 తేదీల్లో ‘ఇండియన్ టెక్నాలజీ కాంగ్రెస్’ను నిర్వహించిన నగరం?
ఎ) బెంగళూరు బి) హైదరాబాద్
సి) అలహాబాద్ డి) కోల్‌కతా

23. ‘భారత్-ఆసియాన్ దేశాల యువసదస్సు’కి ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) భోపాల్(మధ్యప్రదేశ్)
బి) మాండలే(మయన్మార్)
సి) కంపాంగ్ చామ్(కంబోడియ)
డి) సిసిలి(ఇండోనేషియా)

24. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ ఇటీవల రూపొందించిన మూకీ(సంజ్ఞలు) భాషలో ‘జనగణమన’కు దర్శకత్వం వహించింది?
ఎ) మధుర్ బండార్కర్ బి) అభిషేక్ చాబే
సి) గోవింద్ నిహలాని డి) అలంక్రిత్ శ్రీవాస్తవ్

25. 2017 ఆగస్టులో భారత కోస్ట్‌గార్డ్ దళం ప్రవేశపెట్టిన తీరగస్తీ నౌక?
ఎ) ఐఎన్ ఎస్ మిత్ర బి) ఐఎన్ ఎస్ మౌర్య
సి) ఐఎన్ ఎస్ శౌర్య డి) ఐఎన్ ఎస్ సుచిత్ర

26. 2017కి గాను ‘ద హ్యూగో అవార్డు’ పొందిన నవల ‘ద ఒబిలిస్క్ గేట్’ రచయిత?
ఎ) ఎన్.పి.ఉల్లేఖ్ బి) నోరా.కె.జెమిసిన్
సి) జేవియర్ మోరో డి) అనురాధ రాయ్

27. 2017 నవంబరులో జరగాల్సిన అండర్ 19 క్రికెట్ ఆసియా కప్ ఆతిథ్య వేదికను బెంగళూరు నుంచి ఎక్కడికి మార్చారు?
ఎ) శ్రీలంక బి) మలేషియా
సి) బంగ్లాదేశ్ డి) పాకిస్థాన్

28. కుష్ఠు వ్యాధి నివారణ కోసం పోరాడి ఇటీవల మరణించిన ‘రూత్‌పౌ’ని ఏ దేశంలో మరో ‘మదర్ థెరిసా’గా వ్యవహరిస్తున్నారు?
ఎ) పాకిస్థాన్ బి) కజకిస్థాన్
సి) శ్రీలంక డి) నేపాల్

29. కజకిస్థాన్ రాజధాని అస్తానా వేదికగా ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్‌లో కాంస్యం సాధించిన మహేశ్వరి చౌహాన్ ఏ క్రీడకు చెందిన వ్యక్తి?
ఎ) ఆర్చరీ బి) బాక్సింగ్ సి) టెన్నిస్ డి) షూటింగ్

30. ‘దీన్‌దయాళ్ అంత్యోదయ యోజన’లో భాగంగా కేంద్రం ప్రారంభించిన ‘ఆజీవక గ్రామీణ ఎక్స్‌ప్రెస్ యోజన’ ముఖ్య ఉద్దేశం?
ఎ) అసహాయ వర్గాలకు పెన్షన్ అందించడం
బి) వ్యవసాయ రంగంలో ఉచిత ట్రాక్టర్లు అందించడం
సి) గ్రామీణ ప్రాంతాల్లో రవాణా స్వయం సహాయక సంఘాలు నిర్వహించడం
డి) బ్యాంకింగ్ రంగంలో గ్రామీణ పరపతిని పెంచడం

31. ఎడిస్ ఈజిప్ట్ ద్వారా సంక్రమించే జికా వైరస్ క్యూలెక్స్ దోమల ద్వారా సంక్రమిస్తుందని ఏ దేశ శాస్త్రవేత్తల పరిశోధనలు వెల్లడించాయి?
ఎ) కెనడా బి) సెనెగల్ సి) పెరూ డి) బ్రెజిల్

32. SATH(సస్టెనయిబుల్ యాక్షన్ ఫర్ ట్రాన్స్‌ఫార్మింగ్ హ్యూమన్ క్యాపిటల్) కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ ఆరోగ్య కార్యక్రమాలు అమలుచేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) కర్ణాటక బి) అసోం సి) హర్యాన డి) ఉత్తరప్రదేశ్

33. SATH కార్యక్రమంలో భాగంగా ‘నీతి ఆయోగ్’ విద్య కార్యక్రమాలు అమలు చేస్తున్న మూడు రాష్ట్రాల్లో లేనిది?
ఎ) బీహార్ బి) ఒడిశా సి) జార్ఖండ్ డి) మధ్యప్రదేశ్

34. ఏ కార్యక్రమం 75 సంవత్సరాల ఉత్సవాల సందర్భంగా మోదీ నూతన భారత నిర్మాణం కోసం ‘సంకల్ప్ సె సిద్ధి’ అనే ప్రచారానికి పిలుపునిచ్చారు?
ఎ) చంపారన్ ఉద్యమం
బి) క్విట్ ఇండియా ఉద్యమం
సి) సహాయ నిరాకరణ ఉద్యమం
డి) శాసన ఉల్లంఘన ఉద్యమం

35. ఇటీవల గుజరాత్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన ముగ్గురిలో లేనివారు?
ఎ) స్మృతి ఇరాని బి) అహ్మద్ పటేల్
సి) శంకర్ సింఘ్ వాఘేలా డి) అమిత్ షా

36. ఇటీవల మరణించిన కేంద్ర మాజీ మంత్రి, ప్రస్తుత అజ్మీర్ ఎం.పి. సన్వర్‌లాల్ జాట్ ఏ పార్టీకి చెందినవారు?
ఎ) నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ(ఎన్ సిపి)
బి) భారతీయ జనతాపార్టీ(బిజెపి)
సి) ఇండియన్ నేషనల్ లోక్‌దళ్(ఐఎన్ ఎల్‌డి)
డి) ఇండియన్ నేషనల్ కాంగ్రెస్(ఐఎన్ సి)

37. ఆసియా సొసైటీ నుంచి 2017కి గాను ‘ఆసియా గేమ్ చేంజర్స్ అవార్డు’కి ఎంపికైనది?
ఎ) నరేంద్ర మోదీ బి) రవీంద్ర జడేజా
సి) జాక్ మా డి) దేవ్ పటేల్

38. 17 దేశాలు పాల్గొన్న ‘హార్ట్ ఆఫ్ ఆసియా’ 8వ సమావేశానికి 2017 ఆగస్టులో ఆతిథ్యం ఇచ్చిన నగరం?
ఎ) ఆస్తానా(కజకిస్థాన్) బి) ఇస్తాంబుల్(టర్కీ)
సి) బాకు(అజర్‌బైజాన్) డి) న్యూఢిల్లీ(ఇండియా)

39. ప్రపంచ యువజన దినోత్సవంగా ఆగస్టు 12ని ఐక్యరాజ్య సమితి ఎప్పటి నుంచి నిర్వహిస్తుంది?
ఎ) 2000 బి) 1975 సి) 2002 డి) 1989

40. భారత్‌లో తొలిసారి ‘విపత్తు నిర్వహణ సంస్థ’ను రైల్వే శాఖ ఏ గ్రామంలో ఏర్పాటు చేస్తుంది?
ఎ) హెజ్జాల(బెంగళూరు) బి) బికనూర్(తెలంగాణ)
సి) యలమంచలి(ఆంధ్రప్రదేశ్)
డి) గుర్‌గామ్(హర్యాన)

41. 2016 గణాంకాల ప్రకారం ఆక్స్‌ఫర్డ్ యూనివర్సిటీ వెలువరించిన నివేదిక ప్రకారం 2021 నాటికి ఆసియాలో అత్యంత వేగంగా అభివృద్ధి చెందనున్న నగరం?
ఎ) ఢిల్లీ(ఇండియా) బి) హనోయ్(వియత్నాం)
సి) టోక్యో(జపాన్) డి) ముంబై(ఇండియా)

42. యు ట్యూబ్‌కు పోటీగా 2017 ఆగస్టు 10న ఫేస్‌బుక్ ప్రారంభించిన చానల్?
ఎ) బీ మై ఐస్ బి) విర్గో సి) వాచ్ డి) లిటిల్ వండర్

43. ఒలింపిక్ పతకం సాధించే సత్తా కలిగిన క్రీడాకారుల సహాయం కోసం ప్రారంభించిన ‘టార్గెట్ ఆన్ ఒలింపిక్ పోడియం’లో చోటు పొందిన అతి పిన్న వయస్కుడు(15 ఏళ్లు) శపథ్ భరద్వాజ్ ఏ క్రీడాకారుడు?
ఎ) బ్యాడ్మింటన్ బి) స్విమ్మింగ్
సి) బాక్సింగ్ డి) షూటింగ్

44. భారత్‌తో సహా 80 దేశాలకు వీసా రహిత ప్రవేశానుమతి ఇస్తున్నట్లు ప్రకటించిన దేశం?
ఎ) సౌదీఅరేబియా బి) టర్కీ సి) ఫిజి డి) ఖతార్

సమాధానాలు

		13) డి	21) బి	29) డి	37) డి
1) సి	7) బి	14) డి	22) ఎ	30) సి	38) డి
2) బి	8) డి	15) డి	23) ఎ	31) డి	39) ఎ
3) ఎ	9) సి	16) బి	24) సి	32) సి	40) ఎ
4) డి	10) డి	17) ఎ	25) సి	33) ఎ	41) ఎ
5) ఎ	11) ఎ	18) డి	26) బి	34) బి	42) సి
6) బి	12) బి	19) డి	27) బి	35) సి	43) డి
		20) సి	28) ఎ	36) బి	44) డి

ఉద్యోగాలు

ఎన్‌హెచ్ఎఐ

నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా(ఎన్ హెచ్ ఎఐ)- కాంట్రాక్ట్ ప్రాతిపదికన సైట్ ఇంజనీర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 18
కాంట్రాక్ట్ వ్యవధి: రెండేళ్లు
అర్హత: బిఇ/ బిటెక్(సివిల్) ఉత్తీర్ణతతోపాటు రోడ్ & హైవే వర్క్స్‌లో ఏడాది అనుభవం ఉండాలి.
వయసు: దరఖాస్తు నాటికి 30 ఏళ్లు ఉండాలి.
వేతనం: నెలకు రూ.50,000
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 4
చిరునామా: Chief General Manager(Tech) & Regional Officer, Chennai
National Highways Authority of India
Regional Office - Chennai
SRI Tower, 3rd Floor, DP - 34(SP), Industrial Estate, Guindy, Chennai, Tamil Nadu - 600032 **వెబ్‌సైట్:** www.nhai.org

ఆర్మీ వార్ కాలేజ్

మధ్యప్రదేశ్, మహౌలోని ఆర్మీ వార్ కాలేజ్ - కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది. **ఖాళీలు:** 10
పోస్టులు: ఎల్‌డిసి 3, సివిలియన్ మోటార్ డ్రైవర్ 2, కుక్ 1, సూపర్‌వైజర్ 3, ఫాటిగ్‌మన్ 1
అర్హత: పోస్టును అనుసరించి మెట్రిక్యులేషన్ / ఇంటర్ ఉత్తీర్ణత + నిమిషానికి 30 పదాల టైపింగ్ వేగం+ ఏడాది అనుభవం ఉండాలి
వయసు: 18 నుంచి 27 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ఫిజికల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్, టైపింగ్ టెస్ట్ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.50
దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 27
చిరునామా: The Presiding Officer, Civilian Direct Recruitment(Scrutiny of Applications) Board, Junior Command Wing, Army War College, Mhow, Madhya Pradesh - 453441

పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?



సందీప్ కంభంపాటి
సీనియర్ ఫ్యాకల్టీ

భారతదేశ వ్యవసాయ రంగం

1. భారతదేశంలో సుమారు ఎంత శాతం జనాభా వ్యవసాయంపై ఆధారపడి ఉంది?
ఎ) 46 బి) 50 సి) 58 డి) 64
2. స్థూల జాతీయోత్పత్తిలో వ్యవసాయ రంగం వాటా ఎంత శాతం?
ఎ) 14 బి) 15 సి) 16.5 డి) 17.5
3. భారతదేశంలో ఎంత శాతం జనాభా పేదరికంలో ఉంది?
ఎ) 24 బి) 25 సి) 26 డి) 27
4. ఒక దేశ అభివృద్ధికి సరైన నిర్వచనం దేనితో తెలుస్తుంది?
ఎ) వ్యవసాయ రంగం బి) రవాణా రంగం
సి) స్థూల ఉత్పత్తి రంగం డి) తలసరి ఆదాయం
5. భారత ఆర్థిక వ్యవస్థ ఎక్కువగా దేనిపై ఆధారపడి ఉంది?
ఎ) తయారీ రంగం బి) కార్పొరేట్ రంగం
సి) ప్రభుత్వ రంగం డి) వ్యవసాయ రంగం
6. 'ఆపరేషన్ ఫ్లడ్'కు పితామహుడు?
ఎ) నార్మన్ బొర్లాగ్ బి) ఎం.ఎస్. స్వామినాథన్
సి) డా. వర్గీస్ కురియన్ డి) వినియం గాండీ
7. భారతదేశంలో నూనె గింజల ఉత్పత్తి పెరగడానికి కారణం
ఎ) వైట్ రెవల్యూషన్ బి) ఎల్లో రెవల్యూషన్
సి) గ్రీన్ రెవల్యూషన్ డి) బ్రౌన్ రెవల్యూషన్
8. భారతదేశంలో అత్యధికంగా తేయాకును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) సిక్కిం
సి) అస్సాం డి) పశ్చిమ బెంగాల్
9. జాతీయ వ్యవసాయ బీమా పథకం ఎప్పటినుంచి అమల్లోకి వచ్చింది?
ఎ) 1997 అక్టోబరు బి) 1998 అక్టోబరు
సి) 1999 అక్టోబరు డి) 2000 అక్టోబరు
10. కింది వాటిలో ఖరీఫ్ పంట కానిది?
ఎ) జొన్న బి) మొక్క జొన్న
సి) వేరుశనగ డి) గోధుమ
11. కిందివాటిలో భారత జాతీయ ఆదాయాన్ని మదించే సంస్థ?
ఎ) ప్రణాళికా సంఘం
బి) జాతీయ డేటా సెంటర్
సి) జాతీయ గణాంక సంస్థ
డి) ఏదీకాదు
12. నేషనల్ శాంపిల్ సర్వే సంస్థను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1947 బి) 1948
సి) 1949 డి) 1950
13. దేశంలో అత్యధికంగా రబ్బరును ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) పశ్చిమ బెంగాల్ బి) గుజరాత్
సి) ఉత్తరప్రదేశ్ డి) కేరళ
14. 'ద ఫ్యూచర్ ఆఫ్ ఇండియా' గ్రంథ రచయిత?
ఎ) అమర్త్యసేన్ బి) బిమల్ జలాన్
సి) అభిషేక్ నాయర్ డి) చేతన్ భగత్
15. కుద్రేముఖ్ ఇనుప ఖనిజ ఫీల్డ్ ఏ రాష్ట్రంలో ఉంది?
ఎ) కేరళ బి) తమిళనాడు
సి) గుజరాత్ డి) కర్ణాటక
16. కూరగాయల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు 3) మూడు 4) నాలుగు

జనరల్ స్టడీస్ - ఇండియన్ ఎకానమీ



17. పప్పు ధాన్యాల ఉత్పత్తిలో భారతదేశ స్థానం?
ఎ) మొదటి బి) రెండు
సి) మూడు డి) నాలుగు
18. నాబార్డ్‌ను ఎప్పుడు స్థాపించారు?
ఎ) 1980 బి) 1981 సి) 1982 డి) 1983
19. హరిత విప్లవం ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1964 - 65 బి) 1965 - 66
సి) 1966 -67 డి) 1967 - 68
20. ప్రధాన మంత్రి గ్రామోద్యమ యోజన ఎప్పుడు ప్రారంభమైంది?
ఎ) 1999 బి) 2000 సి) 2001 డి) 2002
21. కింది వారిలో నేషనల్ ఫుడ్ సెక్యూరిటీ చట్టాన్ని ఎవరు ప్రకటించారు?
ఎ) ప్రణబ్ ముఖర్జీ బి) మన్మోహన్ సింగ్
సి) చిదంబరం డి) అరుణ్ జైట్లీ
22. ప్రభుత్వ కిసాన్ క్రెడిట్ కార్డ్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 1953 ఏప్రిల్ బి) 1998 ఆగస్టు
సి) 1991 జూలై డి) 1995 నవంబరు
23. కిసాన్ కాల్ సెంటర్లను ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2000 జూలై బి) 2002 మార్చి
సి) 2004 మార్చి డి) 2004 జనవరి
24. మైక్రో ఇరిగేషన్ పథకాన్ని ఎప్పుడు ప్రారంభించారు?
ఎ) 2002 మార్చి బి) 2004 మార్చి
సి) 2004 జనవరి డి) 2006 జనవరి
25. 2013- 14 లెక్కల ప్రకారం అత్యధికంగా ఆహార ధాన్యాలను ఉత్పత్తి చేసిన రాష్ట్రం?
ఎ) మధ్యప్రదేశ్ బి) పంజాబ్
సి) ఉత్తరప్రదేశ్ డి) మహారాష్ట్ర
26. 2010 లెక్కల ప్రకారం భారతదేశంలో చెరువుల ద్వారా అత్యధిక భూమి సాగులో ఉన్న రాష్ట్రం?
ఎ) ఆంధ్రప్రదేశ్ బి) కర్ణాటక
సి) తమిళనాడు డి) ఉత్తరప్రదేశ్
27. జాతీయ ఆహార భద్రత పథకాన్ని ఏ కాలంలో ప్రారంభించారు?
ఎ) తొమ్మిదో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
బి) పదో పంచవర్ష ప్రణాళిక చివరలో
సి) పదకొండో పంచవర్ష ప్రణాళిక మధ్యలో
డి) పదకొండో పంచవర్ష ప్రణాళిక చివరలో
28. 'రాష్ట్రీయ కృషి వికాస్ యోజన'ను ప్రకటించినవారు?
ఎ) నరేంద్రమోది బి) మన్మోహన్ సింగ్
సి) ఎ.బి. వాజపేయి డి) ఐ.కె. గుజ్రాల్
29. భారత్‌లో జలపనార సాగు, ఏ నదీ పరీవాహక ప్రాంతంలో ఎక్కువగా కేంద్రీకృతమైంది?
ఎ) గంగ బి) మహానది
సి) బ్రహ్మపుత్ర డి) గోదావరి
30. భారత్‌లో అతి పొడవైన సేద్య కాలువ?
ఎ) బకింగ్ హం బి) సర్హాంద్
సి) ఇందిరాగాంధీ డి) సట్లెజ్ - యమున
31. అత్యధికంగా పత్తిని ఉత్పత్తి చేసే రాష్ట్రం?
ఎ) మహారాష్ట్ర బి) మధ్యప్రదేశ్
సి) ఆంధ్రప్రదేశ్ డి) గుజరాత్
32. రబీ, ఖరీఫ్‌లే కాక వ్యవసాయ రంగంలోని మరో కాలం?
ఎ) జమాద్ బి) బరేసాతి సి) షరద్ డి) రుం
33. నేలకు ఎక్కువ నత్రజనిని అందించాలంటే ఏ పంటను పండించాలి?
ఎ) గోధుమ బి) ఆవాలు
సి) పొద్దు తిరుగుడు డి) చిరుధాన్యాలు
34. కింది వాటిలో ఏ పంటకు నల్ల రేగడి భూమి ఎక్కువగా అనుకూలించదు?
ఎ) పత్తి బి) గోధుమ
సి) వేరుశనగ డి) బంగాళదుంప
35. కింది వాటిలో వాణిజ్య పంట ఏది?
ఎ) వరి బి) గోధుమ
సి) చెరకు డి) జొన్నలు
36. కేరళలో ఎక్కువగా వినియోగించే వరి వంగడాన్ని ఉప్పునేలలో కూడా సాగుచేయవచ్చు. అయితే దాని పేరు?
ఎ) నీవారా బి) పొక్కలి సి) పొన్ని డి) సాంబ
37. పర్వత ప్రాంతాల్లో దేనిని ఎక్కువగా పండిస్తారు?
ఎ) వరి బి) తేయాకు
సి) వేరుశనగ డి) బంగాళదుంప
38. భారత్‌లో ఎక్కువగా ఉత్పత్తయ్యే కాఫీ రకం?
ఎ) ఓల్డ్ చిక్స్ బి) కూర్గ్
సి) అరబిక్ డి) కెంట్స్
39. కేంద్రీయ వరి పరిశోధన సంస్థ ఎక్కడ ఉంది?
ఎ) బెంగళూరు బి) కాన్పూరు
సి) కోయంబత్తూరు డి) కటక్
40. ఏ పంచవర్ష ప్రణాళిక కాలంలో వ్యవసాయ రంగంలో రుణాత్మక వృద్ధి నమోదయింది?
ఎ) మూడో బి) రెండో
సి) ఏడో డి) తొమ్మిదో

సమాధానాలు

1) సి	7) బి	13) డి	19) సి	27) డి	35) సి
2) డి	8) సి	14) బి	20) బి	28) బి	36) బి
3) సి	9) సి	15) డి	21) ఎ	29) ఎ	37) బి
4) డి	10) డి	16) బి	22) బి	30) సి	38) సి
5) డి	11) సి	17) ఎ	23) డి	31) డి	39) డి
6) సి	12) డి	18) సి	24) డి	32) ఎ	40) ఎ
			25) సి	33) డి	
			26) సి	34) సి	

ఉద్యోగాలు

గెయిల్ ఇండియా

గెయిల్ ఇండియా లిమిటెడ్ - కింది విభాగాల్లో ఎస్ 3 & ఎస్ 5 పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
ఖాళీలు: 151
విభాగాలు: ఎలక్ట్రికల్, ఫైనాన్స్ & అకౌంట్స్, ఇన్ స్ట్రుమెంటేషన్, లేబొరేటరీ, మార్కెటింగ్, అఫిషియల్ లాంగ్వేజ్, స్టోర్స్ & పర్చేజ్
పూర్తి సమాచారం కోసం వెబ్‌సైట్ చూడవచ్చు.
దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 15
వెబ్‌సైట్: www.gailonline.com

ఇండియన్ ఎయిర్ ఫోర్స్

ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (ఐఏఎఫ్)- సూపరింటెండెంట్, స్టోర్ కీపర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 95
పోస్టులు - ఖాళీలు: స్టోర్ సూపరింటెండెంట్ 55, స్టోర్ కీపర్ 40
అర్హత: సూపరింటెండెంట్‌కు డిగ్రీ పూర్తిచేసి ఉండాలి. స్టోర్ కీపర్ పోస్టుకు ఇంటర్ ఉత్తీర్ణులై ఉండాలి. రెండు పోస్టులకు స్టోర్ అకౌంట్స్ మెయింటెన్ చేయడంలో అనుభవం ఉండాలి.
వయసు: 18 నుంచి 25 ఏళ్ల మధ్య ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, స్కిల్ టెస్ట్, ప్రాక్టికల్ టెస్ట్ ఆధారంగా
పరీక్ష కేంద్రం: ఢిల్లీ
ఆర్డినరీ పోస్టు ద్వారా దరఖాస్తు చేరేందుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 9
చిరునామా: Director PC(AHC), Air Head quarter, J Block, New Delhi - 110106
వెబ్‌సైట్: www.indianforce.nic.in

ఎఎహెచ్‌సి

అగ్రికల్చర్ & హార్టికల్చర్ కార్పొరేషన్ - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది.
మొత్తం ఖాళీలు: 1600
పోస్టులు: డిస్ట్రిక్ట్ ఆఫీసర్(డేటా కలెక్షన్) 1182, డిస్ట్రిక్ట్ మేనేజర్ 197, ఎంఐఎస్ ఆఫీసర్ 197, ఏరియా మేనేజర్ 20, స్టేట్ హెడ్ 4
అర్హత: డిగ్రీ/ పీజీ ఉత్తీర్ణులై ఉండాలి
ఎంపిక: పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తు ఫీజు: రూ.700
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 2
వెబ్‌సైట్: www.aahc.org.in

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్

వెస్ట్రన్ కోల్‌ఫీల్డ్ లిమిటెడ్- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
మొత్తం ఖాళీలు: 657
పోస్టులు - ఖాళీలు: మైనింగ్ సిర్దార్ 298, స్టాఫ్ నర్స్ 64, టెక్నీషియన్ (రేడియోగ్రాఫర్ 1, పాథలాజికల్ 9, రిఫ్రాక్షన్ / ఆప్టోమెట్రీ 1), ఆడియోమెట్రీ టెక్నీషియన్ 4, జూనియర్ టెక్నీషియన్ (ఇసిజి/ ఇఇజి) 4, ఫార్మసిస్ట్ ట్రైనీ 2, ఓవర్సీర్ (సివిల్) 4, జూనియర్ టెక్నీషియన్ సెక్యూర్/ జూనియర్ కెమిస్ట్ 48, జూనియర్ డేటా ఎంట్రీ ఆపరేటర్ 32, ట్రాన్స్‌లేటర్ ట్రైనీ 9, క్లర్క్ 139, స్టోర్ ఇష్యూ క్లర్క్ 31, అసిస్టెంట్ లోడింగ్ క్లర్క్ 11
అర్హత: పోస్టును అనుసరించి సంబంధిత విభాగంలో డిప్లొమా/ ఇంటర్/ మెట్రిక్యులేషన్ / డిగ్రీ పాసై ఉండాలి
ఎంపిక: రాత పరీక్ష, పర్సనల్ ఇంటర్వ్యూ ద్వారా
దరఖాస్తుకు ఆఖరు తేదీ: ఆగస్టు 30
వెబ్‌సైట్: www.westerncoal.nic.in

ఐఐఎం

విశాఖపట్నంలోని ఇండియన్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ మేనేజ్‌మెంట్ (ఐఐఎం)- కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అకౌంటెంట్, అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్(జనరల్ అడ్మినిస్ట్రేషన్), జూనియర్ ఇంజనీర్, సీనియర్ లైబ్రరీ& ఇన్ ఫో అసిస్టెంట్, స్టోర్ అండ్ పర్చేజ్ ఆఫీసర్
వెబ్‌సైట్: www.iimv.ac.in/careers

ఐజిఎన్‌టియు

ఇందిరాగాంధీ నేషనల్ ట్రైబల్ యూనివర్సిటీ (ఐజిఎన్‌టియు)- ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
క్యాంపస్‌లు: అమర్‌కంటక్ క్యాంపస్ (యోగా డిపార్ట్‌మెంట్, కృషి విజ్ఞాన్ కేంద్ర ఐసిఏఆర్ ప్రాజెక్ట్, మోడల్ ట్రైబల్ స్కూల్), రీజనల్ క్యాంపస్ (మణిపూర్)(డిపార్ట్‌మెంట్ ఆఫ్ సోషియాలజీ, సోషల్ ఆంత్రపాలజీ, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్)
ఆన్‌లైన్ దరఖాస్తుకు ఆఖరు తేదీ: సెప్టెంబరు 11
వెబ్‌సైట్: www.igntu.ac.in/recruitment.htm

ఇసిఐఎల్

ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా లిమిటెడ్ (ఇసిఐఎల్) - కింది పోస్టుల భర్తీకోసం దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్(న్యూక్లియర్), జనరల్ మేనేజర్(ఆర్&డి), డిప్యూటీ జనరల్ మేనేజర్(కంపెనీ సెక్రటరీ), పర్చేజ్ మేనేజర్, సీనియర్ అకౌంట్స్ ఆఫీసర్, అకౌంట్స్ ఆఫీసర్, పర్సనల్ ఆఫీసర్
వెబ్‌సైట్: http://careers.ecil.co.in

రైట్స్ లిమిటెడ్

రైట్స్ లిమిటెడ్ - కాంట్రాక్ట్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి దరఖాస్తులు కోరుతోంది
పోస్టులు: అడిషనల్ జనరల్ మేనేజర్ (సివిల్) 2, జాయింట్ జనరల్ మేనేజర్(సివిల్ 2, ఇ&ఎం ఎక్స్‌పర్ట్ 2), మేనేజర్(సోషియాలజీ, సోషల్ వర్క్) 1, అసిస్టెంట్ మేనేజర్(ఎన్విరాన్ మెంటల్ ఇంజనీరింగ్ 2, సోషియాలజీ / సోషల్ వర్క్ 2, ట్రాన్స్‌పోర్ట్ ప్లానింగ్ 4), సీనియర్ డిప్యూటీ జనరల్ మేనేజర్ (సివిల్) 1, డిప్యూటీ జనరల్ మేనేజర్(సివిల్) 1
పూర్తి వివరాలకు ఆగస్టు 26 నాటి ఎంప్లాయిమెంట్ న్యూస్ చూడవచ్చు
వెబ్‌సైట్: www.rites.com

HIT.. SUPERHIT.. నేడే చూడండి



ASIAN LAXMIKALA CINEPRIDE - మూసాపేట్ 11.00,2.15,6.00,9.15

ASIAN SPP MULTIPLEX KUKATPALLY - కూకట్‌పల్లి 10.40,1.40,7.15,10.40

ASIAN CINEMAS ATTAPUR అత్తాపూర్ 10.30,1.30,4.30,7.30,10.30

ASIAN RADHIKA MOVIEPLEX KAPRA కాప్రా 10.40,1.25,4.30,10.30

ASIAN SHIVA GANGA దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00

ASIAN CINE SQUARE UPPAL - ఉప్పల్ 10.45,1.25,4.30,7.40,10.25,10.40

PRASADS ఎన్.టి.ఆర్ గార్డెన్స్ - 9.00,11.00, 12.00,5.00,5.15,7.45,10.30,10.45

PVR CINEMAS INORBIT MALL 10.20,11.25,1.30,4.40,7.50,11.00

PVR CINEMAS RK COMPLEX ఎ/సి - 10.00,4.10,7.40,11.10

PVR CINEMAS CENTRAL MALL 10.10,1.20,4.20,7.50,11.00

PVR CINEMAS FROUM MALL 10.20,11.30,12.40,1.30,4.40,5.15,7.50,10.20,11.00

INOX GVK One Mall 10.00,11.00,1.10,4.20,7.30,10.00,10.40

INOX 10.00,1.00,4.05,7.10,10.15

BIG Cinemas AMEERPET 10.00,1.00,4.10,7.15,10.25

BIG Cinemas SHAMEERPET ఎ/సి - 10.00,1.00,7.10,10.20

Cinépolis KUKATPALLY 10.00,1.05,4.10,5.00,7.15,10.20

Cinépolis CCPL - MALKAJGIRI 10.00,1.05,4.10,7.15,8.00,10.20

Cinépolis ATTAPUR 10.00,11.00,1.05,4.10,7.15,10.20,11.00

TIVOLI SECUNDERABAD ఎ/సి - 10.40,1.50,4.40,10.50

Cine Planet కోంపల్లి 10.20,1.30,4.20,7.15,10.30

MIRAJ CINEMAS 10.50,1.50,8.00,11.00

ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ 2.00,6.15,9.00

BVK MULTIPLEX L.B.NAGAR 10.45,1.45,4.45,10.30

ASIAN CINEMAS - హన్మకొండ 10.30,4.25,10.15

GEETHA ASIAN - నిజామాబాద్ 10.40,1.30,7.40,10.30

- వరంగల్ 9.50,12.55,1.00,4.05,7.15,10.15,10.25

SVC ప్రతిమ - కరీంనగర్ 1.50,4.40

శాంతి 70 - నారాయణగూడ 11.15,2.15,6.00,9.00

అర్జున్ 70 ఎ/సి - కూకట్‌పల్లి 11.30,2.30,6.30,9.30

రాజధాని కాంప్లెక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.00,2.00,6.00,9.00

ప్రశాంత్ 70 - సికింద్రాబాద్ 11.00,2.00,6.00,9.00

SVC CINEMAS మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 11.00,2.00

రాఘవేంద్ర కాంప్లెక్స్ - మల్కాజ్‌గిరి 11.15,2.15,6.15,9.15

సంపూర్ణ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15

శ్రీదేవి - రామచంద్రాపురం 11.15,2.15,6.15,9.15

శ్రీరమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట 11.00,2.00,6.00,9.00

నాగేంద్ర ఎ/సి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00

రాజ్యలక్ష్మి ఎ/సి - ఉప్పల్ 11.00,2.00,6.00,9.00

రంగ ఎ/సి - జీడిమెట్ల 11.00,2.00,6.00,9.00

శారద - కాప్రా 11.00,2.00,6.00,9.00

శ్రీరామ - బహదూర్‌పుర 11.30,2.30,6.00,9.00

సంతోష్ - ఆబిడ్స్ 11.30,2.30,6.00,9.15

స్వప్న ఎ/సి - కాటేదాన్ 2.15,9.00

సత్యం ఎ/సి - అమీర్‌పేట 11.45,2.45,6.45,9.45

వైజయంతి - నాచారం 11.00,2.00,6.00,9.00

అలంకార్ - లంగర్‌హౌజ్ 11.00,2.00,6.00,9.00

సాయిరంగ - మియాపూర్ 11.00,2.00,6.00,9.00

విమల్ - బాలానగర్ 11.15,2.15,6.15,9.15

కళ్యాణి - బోయిన్‌పల్లి 11.00,2.00,6.00,9.00

శ్రీదేవి - చిలకలగూడ 11.15,2.15,6.15,9.15

సెన్సేషన్ ఇన్సోమ్నియ - ఖైరతాబాద్ 11.00,2.00

యాదగిరి - సంతోష్‌నగర్ 11.15,2.30,6.00,9.15

శివరంజని డీలక్స్ - ఇస్నాపూర్ 11.00,2.00,6.00,9.00

ముకుంద్ - మేడ్చల్ 11.00,2.00,6.00,9.00

PAID PREVIEWS TODAY IN ENGLISH AT

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్ 10.00,12.15,5.30,11.00	సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 11.00,3.00,10.30
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి 12.05,2.10,5.40,7.30,10.00	సినీపోలీస్ మంత్రమాల్ - అత్తాపూర్ 12.00,3.00,8.20,10.30
పివిఆర్ ఇన్‌ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 11.10,2.15,7.40,10.40	ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్ 10.40,4.30,11.00
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 4.30, 11.10	ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ 10.20,5.15,10.30
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 11.05,2.15,4.45,10.20	బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్ 11.00,10.40PM
సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి 12.00,5.20,11.00	మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్ 5.30,8.00,10.30



తెలుగు వెర్షన్

సప్తగిరి 70 ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్

ఏషియన్ షెహెన్‌షా - చింతల్ | శ్రీకృష్ణ - మహబూబ్‌నగర్ | తిరుమల - కరీంనగర్ | సుందర్ మ్యాక్స్ - ఖమ్మం

ఇంగ్లీష్ వెర్షన్

తారకరామ 70 ఎంఎం ఎ/సి - కాచిగూడ

ప్రసాద్ మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	ఐనాక్స్ ఎంపి మాల్ - కాచిగూడ	ఏషియన్ రాధికా ఎ/సి - కాప్రా
పివిఆర్ ఫోరంమాల్ - కూకట్‌పల్లి	బిగ్‌సినిమాస్ లియోనియో - శామీర్‌పేట్	ఏషియన్ శివగంగా - దిల్‌సుఖ్‌నగర్
పివిఆర్ ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్	మీరజ్ శాలినీశివాని - దిల్‌సుఖ్‌నగర్	ఏషియన్ జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
పివిఆర్ సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	సినీప్లానెట్ ఎ/సి - కొంపల్లి	ఏషియన్ ఎంక్యూబ్ - అత్తాపూర్
సినీపోలీస్ మంజీరామాల్ - కూకట్‌పల్లి	సినీటౌన్ ఎ/సి - మియాపూర్	ఏషియన్ శ్రీదేవి మాల్ - హన్మకొండ
సినీపోలీస్ సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి	టివోలీ సినిమాస్ - సికింద్రాబాద్	ఏషియన్ గీతా ఉషాప్రసాద్ - నిజామాబాద్
సినీపోలీస్ మంత్రమాల్ - అంత్తాపూర్	ఏషియన్ సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్	ఎస్2 సినిమాస్ మల్టీప్లెక్స్ - వరంగల్
ఐనాక్స్ జివికె మాల్ - బంజారాహిల్స్	ఏషియన్ లక్ష్మీకళ సినీప్రైడ్ - మూసాపేట	

హిందీ వెర్షన్: సంతోష్ 70 ఎంఎం ఎ/సి - అబిడ్స్ | శ్రీరామా - బహదూర్‌పుర

A WARNER BROS. PICTURES RELEASE

రేపే బ్రహ్మాండమైన విడుదల



పద్మావతి సినీకాంప్లెక్స్ ఎ/సి - కాచిగూడ

PRASADS మల్టీప్లెక్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్	మీరజ్ శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
PVR ఇన్ ఆర్బిట్‌మాల్ - మాదాపూర్	ASIAN సినీస్క్వేర్ ఎ/సి - ఉప్పల్
PVR ఆర్.కె. కాంప్లెక్స్ - బంజారాహిల్స్	CINEPRIDE లక్ష్మీకళ - మూసాపేట్
PVR సెంట్రల్ మాల్ ఎ/సి - పంజాగుట్ట	ASIAN జిపిఆర్ ఎ/సి - కూకట్‌పల్లి
PVR ఫోరం మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN ఎంక్యూబ్ ఎ/సి - అత్తాపూర్
INOX జి.వి.కె. మాల్ - బంజారాహిల్స్	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా
INOX ఎం.పి మాల్ ఎ/సి - కాచిగూడ	ASIAN శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
Big Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ ఎ/సి - అమీర్‌పేట్	Cinetown సినీటౌన్ ఎ/సి - మియాపూర్
Big Cinemas SHAMEERPET లియోనియో ఎ/సి - శామీర్‌పేట్	MULTIPLEX BVK విజయలక్ష్మి ఎ/సి - ఎల్.బి.నగర్
Cinépolis మంజీరా మాల్ ఎ/సి - కూకట్‌పల్లి	ASIAN షా షహెన్‌షా ఎ/సి - చింతల్
Cinépolis CCPL ఎ/సి - మల్కాజ్‌గిరి	ASIAN శ్రీదేవిమాల్ - హన్మకొండ
Cinépolis మంత్రామాల్ - అత్తాపూర్	GEETHA ASIAN ఉషాప్రసాద్ - నిజామాబాద్
TIVOLI కాంప్లెక్స్ ఎ/సి - సికింద్రాబాద్	INDRA ఇంద్ర సినీమాస్ - బీదర్
Cine Planet మల్టీప్లెక్స్ ఎ/సి - కొంపల్లి	



దేవి

ఆర్.టి.సి క్రాస్ రోడ్స్
11.00,2.15,5.45,9.15
Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

జెమిని ఎ/సి - వరంగల్
కిన్నెరసాని - ఖమ్మం
సాయికృష్ణ - కరీంనగర్
దేవి - నిజామాబాద్
మయూరి - మంచిర్యాల

అప్పుడు బొమ్మరిల్లు & హ్యాపీ డేస్ / ఇప్పుడు ఫిదా

విజయవంతమైన 4వ వారం



సుదర్శన్ 35 ఎంఎం ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్

11.15,2.15,6.15,9.15

Enjoy 4k Digital Projection & Dolby Atmos Sound System

SVC మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట 6.15,9.15 | SVC ఈశ్వర్ - అత్తాపూర్ 11.00,2.00,6.00,9.00

PRASADS 11.15,2.00,4.45,8.00,10.45	Cinépolis ATTAPUR మంత్రామాల్ - అత్తాపూర్ 6.50PM	ASIAN - అత్తాపూర్ 10.50,4.40,10.25
PVR ఇనా ఆర్బిట్‌మాల్ - మాదాపూర్ 10.20,7.25	TIVOLI టివోలి ఎ/సి -11.00,4.50,7.50	ASIAN RADHIKA రాధిక ఎ/సి - కాప్రా 1.45,7.40
PVR ఆర్.కె కాంప్లెక్స్ - బంజారాహిల్స్ 10.05,4.15	Cine Planet సినీప్లానెట్ - కొంపల్లి 10.40,4.40,7.40	ASIAN ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 2.00,6.00
PVR ఎ/సి - పంజాగుట్ట 10.30,1.15,7.35	మీరజ్ ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్ 1.40,4.10	MULTIPLEX BVK బివికె ఎ/సి - ఎల్‌బినగర్ 1.45,7.45
PVR - కూకట్‌పల్లి 10.00,4.10,7.15,10.20	ASIAN - ఉప్పల్ 10.40,1.45,4.45,7.40	Cinetown ఎ/సి - మియాపూర్ 2.45,9.30
Big Cinemas AMEERPET బిగ్‌సినిమాస్ - అమీర్‌పేట్ 1.20,4.30	ఇసిఐఎల్ క్రాస్ రోడ్స్ - 11.15,2.15,9.15	ASIAN ఎ/సి - హన్మకొండ - 1.45,4.30
Big Cinemas SHAMEERPET బిగ్‌సినిమాస్ - శామీర్‌పేట్ 10.30PM	INOX జివికె - బంజారాహిల్స్ 2.00,7.30	GEETHA ASIAN నిజామాబాద్ - 4.40,10.30
Cinépolis KUKATPALLY మంజీరామాల్ - కూకట్‌పల్లి1.00,8.00	INOX ఎంపి మాల్ - కాచిగూడ 1.00,7.00	ఎస్2 సినిమాస్ - 12.30,4.15,7.15
Cinépolis CCPL - MALKAJGIRI సిసిపిఎల్ - మల్కాజ్‌గిరి 4.30,11.00	ASIAN జిపిఆర్ - కూకట్‌పల్లి 1.30,10.30	

లక్ష్మీకళా సినీప్రైడ్ - మూసాపేట్ 11.15,2.15,6.15	జ్యోతి - ఆర్.సి.పురం 11.15,2.15,6.15,9.15
విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45	శ్రీసాయిరాం - మల్కాజ్‌గిరి 11.00,2.00,6.00,9.00
మెగా - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15	సుష్మ - వనస్థలిపురం 11.15,2.15,6.15,9.15
శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ 12.00,3.00,7.00,10.00	నర్తకి - అల్వాల్ 11.30,2.30,6.30,9.30

SVC ప్రతిమ ఎ/సి - కరీంనగర్ | SVC దేవి 70 ఎ/సి - జనగాం | SVC రామకృష్ణ ఎ/సి - షాద్‌నగర్

వరంగల్
రామ్ ఎ/సి - వరంగల్
అమృత - హన్మకొండ
లక్ష్మి - మహబూబాబాద్
జయశ్రీ ఎ/సి - నర్సంపేట్
రామకృష్ణ ఎ/సి - తొర్రూర్

ఖమ్మం
వినోద ఎ/సి - ఖమ్మం
దుర్గా ఎ/సి - కొత్తగూడెం
ఉదయ్‌భాస్కర్ - భద్రాచలం
బాలాజీ ఎ/సి - సత్తుపల్లి
వెంకటేశ్వర - పాల్వంచ

సీతారామా - మణుగూరు
కళాంజలి ఎ/సి- ఇల్లందు

కరీంనగర్
తిరందాజ్ - కరీంనగర్
న్యూఅశోక - గోదావరిఖని
బాలాజీ ఎ/సి - జగిత్యాల
విమల్ ఎ/సి - సిరిసిల్లా
సంగీత ఎ/సి - పెద్దపల్లి
లక్ష్మి 70 ఎ/సి - కోరుట్ల
మురళీ డీలక్స్ - జమ్మికుంట

నిజామాబాద్
విజయ ఎ/సి - నిజామాబాద్

ప్రియా ఎ/సి - కామారెడ్డి
మహేశ్వరి - బాన్సువాడ
వెంకటేశ్వర - ఆర్మూర్
వెంకటేశ్వర - బోధన్

మహబూబ్‌నగర్
తిరుమల కాంప్లెక్స్ - మహబూబ్‌నగర్
శ్రీనివాస ఎ/సి - వనపర్తి
వెంకటేశ్వర - గద్వాల్
బాబా - నారాయణ్‌పేట్
శ్రీనివాస ఎ/సి - జడ్చర్ల
సత్యలక్ష్మి - అచ్చంపేట్
రవి ఎ/సి - నాగర్‌కర్నూల్

పరమేశ్వరి - కొత్తకోట

నల్గొండ
తిరుమల ఎ/సి- నల్గొండ
శ్రీనివాస - మిర్యాలగూడ
తిరుమల - సూర్యాపేట్
వసుంధర - భువనగిరి
శ్రీనివాస - చౌటుప్పల్
రంగ ఎ/సి - కోదాడ

ఆదిలాబాద్
మహేశ్వరి - ఆదిలాబాద్
శ్రీనివాస - మంచిర్యాల

నారాయణ ఎ/సి - నిర్మల్
బాలాజీ ఎ/సి - బెల్లంపల్లి

మెదక్
సినీమ్యాక్స్ ఎ/సి - మెదక్
సీతారామ ఎ/సి- సిద్దిపేట
రుక్మిణి ఎ/సి - సంగారెడ్డి
మోహన్ -జహీరాబాద్

రంగారెడ్డి
సినీమ్యాక్స్ - వికారాబాద్
లక్ష్మి ఎ/సి - తాండూర్
భవాని ఎ/సి - పరిగి

బాధల తెలంగాణగా మార్చిండ్రు

● మేధావుల ఫోరం జిల్లా చైర్మన్ జలజం సత్యనారాయణ

పాలమూరు: కోటిఆశలు, ఆకాంక్షలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తామన్న పాలకులు నేడు అధికారంలోకి వచ్చిన తరువాత బాధల తెలంగాణగా మార్చారని తెలంగాణ మేధావుల ఫోరం జిల్లా చైర్మన్ జలజం సత్యనారాయణ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఆర్ అండ్‌బీ అతిథిగృహంలో ఈనెల 20న జిల్లా కేంద్రంలో జరగనున్న టీ-మాస్ ఫోరం జిల్లా సదస్సుకు సంబంధించిన వాల్‌పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ వచ్చినంక కులపీడన అనేకవిధాలుగా కొనసాగుతోందన్నారు. నేటి పరిస్థితుల్లో రాష్ట్రంలో సామాజిక న్యాయం, సమగ్రాభివృద్ధి జరగటం కోసం 240సంఘాలతో ఈనెల 20న అంబేద్కర్ కళాభవన్ లో నిర్వహించనున్న సదస్సును జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టీఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు రాయికంటి రాందాసు, న్యాయవాది వినోద్‌కుమార్, మాలమహానాడు అధ్యక్షుడు బి.వెంకటస్వామి, సీఐటీయూ కార్యదర్శి ఎన్ .కురుమూర్తి, కేవీపీఎస్ ఎం.కుర్మయ్య, 104 యూనియన్ అధ్యక్షుడు విజయవర్ధన్ రాజు, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడు జగపతిరావు, సింగిరెడ్డి పరమేశ్వర్, డీవైఎఫ్ఐ ఎం.రమేశ్ , చంద్రకాంత్ , తిర్మలయ్య, హన్మంతు, ఆదివిష్ణు, పీఆర్‌ఎస్ఎస్ వి.కురుమూర్తి, పాండు, సందీప్ తదితరులు పాల్గొన్నారు.



వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న టీ-మాస్ ఫోరం నాయకులు

ఐడబ్ల్యూఎంపీ నిధులున్నాయ్

● పశువైద్య, ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలి

● కలెక్టర్ రొనాల్డ్‌రోస్

మహబూబ్‌నగర్, కలెక్టరేట్: ఇంటిగ్రేటెడ్ వాటర్‌షెడ్ మేనేజ్‌మెంట్ ప్రాజెక్టు (ఐడబ్ల్యూఎంపీ) 2009-10 సంవత్సరానికి సంబంధించి నిధులున్నాయి.. వచ్చేనెల సెప్టెంబర్ ఆఖరులోపు పశువైద్య ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని కలెక్టర్ డి.రొనాల్డ్‌రోస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం రెవెన్యూ సమావేశపు మందిరంలో వెటర్నరీ డాక్టర్‌లు, నీటి యాజమాన్య సంస్థ అధికారులతో కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ మొదటి ఫేస్ కింద ప్రకటించిన ఐదు మండలాలు బాలానగర్, కోయిలకొండ, దామరగిద్ద, ధన్వాడ, నర్వ మండలాల్లో గుర్తించిన వాటర్‌షెడ్ గ్రామాల్లో ఓల్డ్ ప్రాజెక్టులను దృష్టిలో ఉంచుకొని జిల్లా నీటి యాజమాన్య సంస్థ, వెటర్నరీ అధికారులు సంయుక్తంగా పశువైద్య, ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలన్నారు. వీలైనంత త్వరగా శిబిరాలను ప్రారంభించాలని ఆదేశించారు. అలాగే, ఫేస్-2 కింద దేవరకద్ర, అడ్డాకల్, మద్దూర్, మాగనూర్, ఊట్కూర్, మక్తల్ తదితర మండలాలను కవర్ చేయాలని సూచించారు. సెప్టెంబర్ నెలాఖరులోపు ఈ శిబిరాలను పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే, పశువుల బోన్ లు లేని గ్రామాలను గుర్తించాలని, బోన్ ల ఏర్పాటుకు నిధులిస్తానని కలెక్టర్ సూచించారు. ఈ విషయంపై ఇక నుంచి హెడ్ ఆఫ్‌ది డిపార్ట్‌మెంట్ వారితోనే తరచుగా సమీక్షిస్తానని సంబంధిత అధికారులను హెచ్చరించారు.

గుడుంబ రహిత హ్యాబిటేషన్ గ్రామాల లబ్ధిదారులు ఉపాధి కింద ఏం కోరుకుంటున్నారని నవాబ్‌పేట, బాలానగర్, భూత్పూర్, మిడ్జిల్, వెటర్నరీ డాక్టర్‌లను అడిగి తెలుసుకున్నారు.

3,711 యూనిట్లు గ్రౌండింగ్

జిల్లాకు కేటాయించబడిన రాయిచూర్, కొప్పల్ జిల్లాల నుంచి గొర్రెల కొనుగోలు చేశామని, ఇప్పటివరకు 27,075 యూనిట్లకు 3,711 యూనిట్లను లబ్ధిదారులకు అందించామని వెటర్నరీ డాక్టర్లు కలెక్టర్‌కు వివరించారు. లబ్ధిదారులు ఇష్టపడితే ఇకనుంచి తమిళనాడు, రాజస్థాన్ రాష్ట్రాలలో గొర్రెల కొనుగోలు జరపాలని ఆదేశించారు. కార్యక్రమంలో పశుసంవర్ధక శాఖ ఏడీ డా.దుర్గయ్య, సహాయ సంచాలకులు అబ్దుల్‌రషీద్, డీఆర్‌డీఓ జగదీశ్వర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ రొనాల్డ్‌రోస్



బాద్మి ఇంట పెళ్లి సందడి

టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడి కుమారుడి వివాహానికి హాజరైన ఉపముఖ్యమంత్రి మహమూద్‌అలీ

జడ్చర్ల: టీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు బాద్మిశివకుమార్ సోదరుడు కుమారుడి వివాహానికి రాష్ట్ర ఉపముఖ్యమంత్రి మహమూద్‌అలీ హాజరయ్యారు. హైదరాబాద్‌లోని పీవీఆర్ కన్వెన్షన్ సెంటర్‌లో బుధవారం జరిగిన బాద్మిరవిశంకర్, డాక్టర్ విజయలక్ష్మీల కుమారుడు శశాంక్, హైదరాబాద్‌కు చెందిన శివచరణ్‌లద్ధి, కమలల కుమార్తె సంకీర్తనల వివాహ మహోత్సవానికి ఆయన హాజరై, వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమానికి హోంమంత్రి నాయిని నరసింహారెడ్డి, వైద్య, ఆరోగ్యశాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి, జూపల్లి కృష్ణారావు, రాజ్యసభ సభ్యులు డి.శ్రీనివాస్, బీబీ.పాటిల్, ఢిల్లీలో తెలంగాణ రాష్ట్ర ప్రత్యేక అధికార ప్రతినిధి వేణుగోపాలచారి, జడ్పీ చైర్మన్ భాస్కర్, ఎమ్మెల్సీలు కసిరెడ్డి నారాయణరెడ్డి, ఫారుఖ్‌హుస్సేన్, ఎమ్మెల్యేలు శ్రీనివాస్‌గౌడ్, అంజయ్యయాదవ్, మాజీ ఎంపీ మంద జగన్నాథంలు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.



నూతన వధూవరులను ఆశీర్వదిస్తున్న ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలీ

సిగ్గు శెరం లేకుండా మాట్లాడుతున్నారు

● ప్రతిపక్షాలపై వైద్య ఆరోగ్యశాఖ మంత్రి లక్ష్మారెడ్డి మండిపాటు

● 60 ఏళ్లలో జరగని అభివృద్ధి మూడేళ్లలో జరుగుతోంది..

● నవాబ్‌పేట మండలంలో మంత్రి సుడిగాలి పర్యటన

నవాబ్‌పేట: రాష్ట్రంలో 60 ఏళ్లలో జరగని అభివృద్ధి మూడేళ్లలో జరుగుతుంటే ఓర్వలేని ప్రతిపక్ష పార్టీలు గగ్గోలు పెడుతూ సిగ్గు శెరం లేకుండా మాట్లాడుతున్నాయని, ఈ పార్టీలకు ప్రజలే గుణపాఠం చెబుతారని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి డాక్టర్ సి.లక్ష్మారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని తిమ్మాయపల్లి, పోమాల్, నవాబ్‌పేట, యన్మనగండ్ల గ్రామాల్లో ఆయన సుడిగాలి పర్యటన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీలు ఒక్కొక్కటిగా నెరవేరుతున్నాయని, రాష్ట్రంలోని రైతాంగానికి ప్రతి ఎకరాకు నీరు ఇవ్వాలన్న ఉద్ధేశంతో ప్రాజెక్టులు కడుతుంటే ప్రతిపక్ష పార్టీలు అడ్డుకోవడం దేనికి సంకేతమన్నారు. వచ్చే ఖరీఫ్ నుంచి రాష్ట్ర రైతాంగానికి 24 గంటల కరెంట్ ఇవ్వనున్నట్లు మంత్రి తెలిపారు. గొల్ల కురుమలను ఆదుకునేందుకు గొర్రెలను ప్రభుత్వం ఉచితంగా అందజేస్తోందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాస్, జడ్పీటీసీ ఇందిరాదేవి, మాజీ ఎంపీపీ నర్సింహులు, రవీందర్‌రెడ్డి, ప్రతాప్, చెన్నయ్య, నాగిరెడ్డి, లక్ష్మయ్య, రవూఫ్‌షరీఫ్, కృష్ణాగౌడ్ తదితరులు పాల్గొన్నారు.



నవాబ్‌పేటలో గొర్రెలు పంపిణీ చేస్తున్న మంత్రి లక్ష్మారెడ్డి

